(శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :—ఇంతకుముందు పద్ధతి ప్రకారము ఇది వాస్తవమే. దీనిని గురించి మేము పరిశీలించి ఇప్పుడు direct గా డబ్బు ఇవ్వకుండా cheques ద్వారా ఇచ్చే పద్ధతి introduce చేశాము. ప్రెసిడెంటుకు cheques ద్వారా ఇస్తాము. గ్రామానికి సంబంధించిన మొత్తం అంతా ప్రెసిడెంటు గారికి ఇస్తే ఇటువంటివి ఏమైనా జరుగుతాయనే ఉద్దేశంతోనే cheques ద్వారా ఇస్తారు. Cash ఇవ్వడం లేదు. Pay offices అన్ని గ్రామాలలో పెట్టడలచుకొన్నాము. Loans తీసుకొనిన రైతులు ఈ pay offices లోనో లేక Bank లోనో వారే direct గా పోయి cash చేసుకొనేటటువంటి పద్ధతి introduce చేసినాము.

Pig Farm at Sathyavedu

114—

*719 (691-) Q.—Sri K. Muniswamy :—Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) whether there is any proposals to start pig farms at Sathyavedu taluk, Chittoor District and Sullurpet taluk, Nellore District; and

(b) if so, when ?

Sri P. Thimma Reddy : — (a) No, Sir.

(b) Does not arise.

(శ్రీ కె. మునుస్వామి :—అధ్యక్ష, ఈ పందుల centres కోసం చాలా propaganda, తరువాత ఎక్కువ ధనము కేటాయించడం, మరి మంత్రిగారు దీనిమీద statements ఇచ్చి ఎక్కువ interest చూపిస్తున్నట్లు పత్రికలలో చూచినాము. సత్యవీడు, సూలూరుపేట ప్రాంతాలలో అక్కడ పెంచడానికి అనువైన అవకాశాలు ఉన్నాయి. కనుక అక్కడ ఇటువంటి centres open చేయడానికి ఏమైనా ఆలోచన చేస్తారా ? లేకపోతే private గా పెట్టడానికి సహకరిస్తారా ?

(శ్రీ పి. తిమ్మారెడ్డి :—గవర్నమెంటు తరపున కొన్ని centres open చేశాము. 54 లక్షలు రూపాయలు పెట్టి గన్నవరంలో ఒక Bacon factory పెట్టాము. దీనికి పందుల ఉత్పత్తి ప్రత్యేకంగా చేయించవలసిన అవసరం ఉన్నది. తమకు విదితమే.

ఈ మధ్యన Ireland నుంచి కూడా ఇవి తెప్పించడం జరిగింది. మంచి గోకం జాతి. తరువాత Departmental centres కొన్ని పెట్టినాము. అవి కృష్ణా, గుంటూరు ఆ మధ్యలోనే ఉన్నట్లు ఉన్నది. తరువాత private breeders 199 మంది ఉన్నారు. అవి జిల్లాలవారీగా—కృష్ణా జిల్లాలో 111 మంది breeders

గుంటూరు	జిల్లాలో	12	,,
ఏలూరులో	,,	23	,,
పశ్చిమ గోదావరి	,,	23	,,
విశాఖపట్టణం	,,	10	,,
నల్గొండ	,,	2	,,
హైదరాబాదు	,,	2	,,
మహబూబ్‌నగర్	,,	5	,,
చిత్తూరు	,,	11	,,

మిగతా జిల్లాలలో లేవు. ఎక్కడైనా కావలసిఉంటె, చేయవలసిన సహాయం చేయడానికి ప్రభుత్వము సంసిద్ధంగా ఉంది.

AGRICULTURAL HIGH SCHOOLS

115—

*608 (4734) Q.—Sri Vavilala Gopalakrishnayya :—Will the hon. Minister for Agriculture be pleased to state :

whether the Government consider to start Agricultural High Schools at least one for each district as contemplated by Mysore Government ?

Sri P. Thimma Reddy ;—No, Sir.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఎందువల్లనంటె Denmark లోను, Scandinavian countries అన్నింటిలోను అక్కడ యూనివర్శిటీస్ లోనే కాకుండా High schools కూడా పెట్టారు agriculture కు. కనుక మనము ఎందుకు పెట్టకూడదు. అందులో agriculture బాగా అభివృద్ధి చేయాలనేటటువంటి, చాలా ఉత్సాహంగా ఉంచేటటువంటి మంత్రిగారు ఆ విధంగా చెప్పితే ఎట్లాగండి.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—చాలా సంకోషమైన సలహా ఘంటశాలలో ఒకటి, సూర్యాపేటలో ఒకటి, ఎమ్మిగనూరులో ఒకటి ఈ విధంగా మూడు Training Centres ఉన్నాయి. ఒక్కొక్క చోట 25 మంది విద్యార్థులకు కొంత stipend కూడా ఇచ్చి వ్యవసాయంలో ప్రత్యేకమైన training ఇస్తున్నారు. ఇప్పుడు Central Government వారి సహాయంతో మూడు Centres open చేస్తున్నాము. అవి కాళహస్తి బాపట్ల, రాజేంద్రనగర్‌లో open చేయాలని అన్నారు. ఇవి గాక ఇప్పుడు V.L.W Training Centres కొన్ని withdraw చేస్తున్నారు. ఆ Centres లో కూడా రైతులకు, యువకులకు Training ఇవ్వాలని ఆలోచన ఉన్నది. Schools లో పెట్టాలనేది పరిశీలనలో ఉన్నది. ఇంకా

ఇదమిద్ధమైన ఆలోచనకు రాలేను కాబట్టి అది వెంటనే సాధ్యంకాదేమోనని చెప్పవలసి యున్నది.

EXEMPTION OF BALSANGHAS FROM REGISTRATION FEES

116—

*611 (1811) Q.—Sri Dhanenkula Narasimham :—Will the hon. Minister for Education be pleased to state :

(a) whether the Government exempted the Children's Associations (Balsanghas) from the payment of fees towards the Registration of the same ; and

(b) if not, the reasons therefor ?

Sri P. V. Narasimha Rao .—(a) No, Sir.

(b) No Children's Association applied for exemption.

(a) లేదండి.

(b) ఏ బాల సంఘాలవారు కూడా మినహాయింపు కొరకు కోరలేదు.

శ్రీ బి. నరసింహారెడ్డి :—రాష్ట్రంలో బాల సంఘాలు లేని ప్రాంతాలలో బాల సంఘాలు ఏర్పాటు కావడానికి ప్రభుత్వము ఏమైనా ప్రోత్సాహం కలిగిస్తుందా ? అందుకుగాను ఏ విధమైన ఆలోచన చేస్తున్నారో సెలవిస్తారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :—ఈ ప్రశ్న మినహాయింపు గురించిన ప్రశ్నంచే మినహాయింపు ఇప్పటికి ఇవ్వడం జరగలేదు, కోరడం కూడా జరగలేదు. బాల సంఘాలను ప్రోత్సహించడానికి ప్రభుత్వము ప్రయత్నం చేస్తూ ఉన్నది. దాని వివరాలు కావలసిస్తే తమరు వేరే ప్రశ్న వేస్తే ఇస్తాను.

MINING INSTITUTE AT GUDUR

117—

*722 (640-A) Q.—Sri T. C. Rajan :—Will the hon. Minister for Education be pleased to state :

whether there is any proposal to start a Mining Institute a Gudur ; and if so, when ?

Sri P. V. Narasimha Rao :—No Sir.

శ్రీ టి. సి. రాజన్ :—గూడూరులో అభ్రకము, Manganese గనులలో దాదాపు 500 కంటె ఎక్కువ మంది పని చేస్తున్నారు. ఆ processing తెలియకుండా చాలా loss వస్తున్నట్లు తెలుస్తున్నది. అక్కడ ఒక Minining Institute పెట్టి దానిలో వాళ్లకు తర్ఫీదు ఇస్తే, loss రాకుండా processing బాగా చేసేదానికి అవకాశాలు ఉంటా అది ఆలోచన చేస్తారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :—అధ్యక్ష, గూడూరులో ఇదివరకు ఒక Mining Institute ఉండేది. 1957-58 లో దానిని ప్రారంభించడం జరిగింది. 1965-66 లో దానిని మూసివేసి దానిస్థానే ఆ భవనంలోనే మళ్లీ ఒక politechnic నడపడం

జరుగుతున్నది. దీన్ని గురించి ఇటీవలనే నేను కాస్త information కొరకు ఆలోచించాను. అక్కడ వెళ్లి విచారించాను. మరి ఈ Mining Institute ను గురించి సాధారణంగా ఉద్యోగావకాశాలు లేని Mining Industries వాళ్లు చెప్పడం వల్ల గూడూరులో Institute ను మూసి వేయడం జరిగింది. ఇంకొక Institute లో కొత్త గూడెంలో, admissions చాలా తగ్గించడం జరిగింది. ఇది అంత సంతృప్తి కరంగా లేదు మన దృష్ట్యా. దీనిని పునరాలోచన చేయాలి.

శ్రీ ఎ. మాధవరావు :—ఆ Mining Institute ఇంతకుముందు పనిచేసినటు వంటి దానికీ కావలసిన demands ఉంటూ వచ్చినాయి కదా! ఆ applications కూడా ఉంటాయి. మరి ఆ భోగట్టా ఎప్పుడైనా తీసి చూచారా?

శ్రీ పి. వి. నరసింహారావు :—భోగట్టా చూచి చెప్తున్నాను. It was closed as a result of the recommendation of the Ministry of Education on the basis that these people were not wanted in the Industry. On the same basis the admissions at Kothagudem also were drastically reduced.

Sri A. Madhava Rao: —Is it for want of applications?

Sri P. V. Narasimha Rao :—No, Sir. But it is for want of employment opportunities after they go out of the institute.

AYACUT ROADS UNDER K. C. CANAL

118 —

* 242 (5218) Q.—Sri S. P. Nagireddy (Mydukur) :—Will the hon. Minister for Co-operation be pleased to state:

(a) the stage at which the construction of the ayacut roads under K. C. Canal stands at present, and

(b) when the construction of the said ayacut roads will be completed?

Sri K. Vijayabhaskara Reddy :—(a) It is proposed to construct 163 ayacut roads under the K. C. Canal. Estimates have been sanctioned for 45 works of which 43 have been taken up for execution Out of these 12 works have been completed and the rest are in progress.

(b) As the completion of all the proposed ayacut roads will depend on the financial position, it cannot be foreseen now as to when they will be completed.

శ్రీ పి. సుబ్బయ్య :—అధ్యక్ష. అక్కడ పండిన పంటకు—రహదార్లు లేక రైతులు అవస్థ పడుతున్నారు. కేటాయించిన 10 లక్షల రూ.లు కూడ ఖర్చు పెట్ట లేక వాపసు చేశారు. ప్రభుత్వం కేటాయించిన డబ్బు అయినా ఖర్చు పెట్టటానికి సిద్ధంగా ఉన్నదా?

శ్రీ కె. విజయభాస్కర్ రెడ్డి :—కేటాయించటానికి శాంక్షన్ చేయటానికి డిఫరెన్స్ ఉన్నది. కేటాయించిన మొత్తము 19 లక్షల 70 వేల రూ.లు ఆది మాత్రం .. ..

శ్రీ పి. సుబ్బయ్య :—1967–68 పది చూడండి. ఆ సంవత్సరం 35, 40 లక్షలు ఖర్చు పెట్టకుండా వాపసు చేశారు.

Sri K. Vijayabhaskara Reddy : The cost of the roads—proposed to be sanctioned that is Rs. 40 lakhs మీరు చెప్పేది దానికి 40 లక్షలు అవుతుంది. అందులో 1966–67 వరకు ఇచ్చింది 13 లక్షలు ఖర్చు పెట్టారు. అందులో పేరే కొన్ని వర్క్స్ గ్రాంటు ఇస్తానే ఉద్దేశంతో మొదలు పెట్టిన తర్వాత గ్రాంట్స్ లేనందు వల్ల పేరు మన్ వేజెస్‌లో అవి నిలిచిపోయాయి. దానిని క్లియర్ చెయటానికి యీ సంవత్సరం బడ్జెట్‌లో 1968–69 లో దాదాపు 8 లక్షల రూపాయలు ప్రొవైడ్ చేయాలనే ప్రపోజల్ ఉన్నది అది అయితే —కొత్త పనులు చేయటానికి కాదు కాని, చేసిన పనికి డబ్బులు యివ్వటానికి సరిపోతుంది. ఆర్థికంగా అభివృద్ధి అయిన తరువాత తప్పకుండా కె. సి. కెనాల్ ఆయకట్టులో రోడ్స్ వేయాలని ప్రభుత్వ ఆశ.

SUGAR FROM HYBRID MAIZE CANE

119—

* 313 (5490) Q.—Sri D. Venkatesam :—Will the hon. Minister for Co-operation be pleased to state:

(a) whether the Government is aware of the fact that the Hybrid Maize cane is being utilised for preparation of sugar in Mysore State viz., Kolar and Kamasamudram and Moogamapalli of Kolar district in Mysore State; and

(b) if so, whether the State Government have any programme to introduce such method in our State?

Sri K. Vijayabhaskara Reddy : (a) No, Sir.

(b) Does not arise.

శ్రీ డి. వెంకటేశం :—మంత్రిగారు జవాబు చెబుతూ "నో" అన్నారు. దీని కొరకు ప్రత్యేకంగా సుగర్ కేన్ ఇన్స్‌పెక్టర్‌ను పంపించారు. వాడు అక్కడనుండి బెల్లం శాంపుల్‌కూడ తీసుకువచ్చి ప్రభుత్వానికి పంపించటం జరిగింది. ఈ ప్రశ్న ఎగ్రికల్చర్ మినిస్టరుగారికి వేసిన ప్రశ్న. హైబ్రిడ్ మెయిజ్‌తో ప్రత్యేకంగా తయారు చేస్తున్న బెల్లంకూడ పంపారు. దాని విషయమై ప్రభుత్వానికి తెలుసా?

Sri K. Vijayabhaskara Reddy: —I have no information as far as the Cooperative Department is concerned.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఈ ప్రశ్న ఎగ్రికల్చర్ మినిస్టరుగారికి సంబంధించింది. కోపరేటివ్ మినిస్టరుగారికి ఎందుకు పచ్చింది? బహుశా ఎగ్రికల్చర్ మంత్రిగారయితే చెప్పగలరు.

Mr. Speaker :—I will put the question again; I will send to the Agriculture Minister.

COLLECTION OF TECHNICAL CHARGES BY A. P. STATE LAND MORTGAGE BANK

120—

*968 (5352 (U) Q.— Sri Vavilala Gopalakrishnayya :—Will the hon. Minister for Co-operation be pleased to state :

(a) whether the Government are aware that the Andhra Pradesh State Land Mortgage Bank is collecting Rs 3.50 as technical charges per acre from every ayacutdar who asked for loan for land reclamation; and

(b) if so, why the criteria fixed by P. W. D. engineers were not accepted ?

Sri K Vijayabhaskara Reddy :— (a) Yes, Sir.

(b) The contour maps made available by the Public Works Department engineers are of 5 feet. The Agricultural Refinance Corporation has insisted that the soil conservation staff should visit the fields to be developed with a view to determine the slopes and then prepare a technical plan for arriving at the cost of reclamation,

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, ఇంజనీరింగ్ డిపార్టుమెంటువారు మొదటినుండి చివరకు కంటోర్ మేప్సయే కాకుండా రెగ్యులర్‌గా పర్కొలేట్ చేసి నటువంటి స్లోపింగ్స్ పర్సంటేజ్ అంతా వారు చెబితే—మళ్ళీ అది కాదని వీరు ప్రారంభించి 12 రూపాయలు వసూలుచేయడం, రైతుల దగ్గరనుండి మూడున్నర వసూలు చేయటం. బ్యాంకు దగ్గరనుండి మిగతా డబ్బు వసూలు చేయటము—ఇది మొత్తము నష్టము అవుతున్నదే. అది ఆలోచించరా అని అడుగుతున్నాను

(శ్రీ) కె. విజయభాస్కరరెడ్డి :—అది చాలాసార్లు ఆలోచించడం జరుగుతున్నది. పి. డబ్ల్యు. డి వారు వీరికి ఇచ్చిన కంటోర్స్—నేను ఆన్సర్‌లో చెప్పాను.—5 ఫీట్ వరకే ఉన్నది. ఇపుడు చాలా తక్కువ కాంటోర్స్ డిఫెయిల్స్ అస్సి వర్కొలేట్ చేసి రైతులకు ఏదయినా టెక్నికల్ ఎడ్వయిజ్ సరిగా ఇవ్వాలనే ఉద్దేశ్యంతో రిఫైనాన్స్ కార్పొరేషన్‌వారు చాలా పట్టుదలతో ఉన్నారు. మేము సి. డిబ్ల్యు. డి. వారితోకూడ చెప్పి—దీనిని ఏదయినా ఎడ్జస్టు చేయాలని ప్రయత్నం చేస్తున్నాము. దానిని ఎంత వరకు వీలైతే అంతవరకు తగ్గించాలని ప్రయత్నము చేస్తున్నాము. ఈ మూడున్నర రూపాయలుకూడా మనకు బ్యాంకువారు ఇచ్చే ఖర్చుకు కొంత భాగమేనండి. ఇంకా యీ ఖర్చు ఎక్కువ అవుతుంది. దాని గురించి రిఫైనాన్స్ కార్పొరేషన్‌వారికి ప్రతిసారి చెబుతున్నాను. వీలైనా తగ్గించాలని ప్రయత్నం మాత్రం ప్రభుత్వం చేసింది.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—దీనివల్ల ఎకరానికి దాదాపు 12 రూ.లు నష్టము వస్తున్నది. రైతును ఇదివరకు ఇచ్చిన డబ్బును మళ్ళీ ఇమ్మనమని అడుగుతున్నారు.

(శ్రీ) కె. విజయభాస్కరరెడ్డి :—అది వాస్తవమేనండి. నేను రిఫైనాన్స్ కార్పొరేషన్‌వారికి చాలాసార్లు చెప్పటం జరుగుతున్నది. కాని వారు యిన్‌సిస్టు చేస్తున్నారు. మనం రిజర్వు బ్యాంక్ దగ్గరనుండి డబ్బు తీసుకోవాలి. వారి

కండిషన్‌లో ఇది ఒకటి. రెండు, మూడు సార్లు నేను ప్రత్యేకంగా వారితో మాట్లాడాను. ఇకముందు కూడ మాట్లాడి ఏదైనా తగ్గించటానికి ప్రయత్నం చేయాలనే ఉద్దేశ్యం ఉన్నది.

శ్రీమతి జె. తేజ్‌శ్వరీబాయి :— పి. డబ్ల్యూ. డి ఇంజనీర్స్ ఛిక్స్ చేసినది ఎంత? ఇపుడు కలెక్టు చేయబడింది ఎంత?

శ్రీ కె. విజయభాస్కర్‌రెడ్డి :—ఈ ప్రశ్నకు వారు అడిగినదానికి సంబంధం లేదు. వారు సెపరేట్ క్వశ్చన్ వేస్తే చెబుతాను.

CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE.

re ; Failure of the Government to provide lands to harijads and koyas whose lands have been taken over for the construction of Power House for the Fertilizer Factory.

Sri P. V. Narasimha Rao ; — During the years 1963 and 1965 patta lands measuring 704 acress and 31 cents for the construction of Kothagudem Thermal Scheme at Palavancha and during 1963 patta lands measuring 571 acres and 29 cents for the construction of fertiliser factory, Kothagudem at Palavancha were acquired under the Land Acquisition Act and the owners were paid compensation as per rates. The Government lands measuring 131 acres and 14 cents and 116 acres 21 cents which were in unauthorised possession of 30 and families respectively of Palavancha. were also acquired for the purpose and no compensation was paid to them since they held illegal possession over the Government land. The Government are not aware of any assurances given by the then Cheief Minister for providing vacant lands elsewhere to the persons from whom lands were acquired and who were asked to leave the unauthorisedly occupied lands,

re : CLOSURE OF NETA CO-OPERATIVE SPINNING MILL, HYDERABAD.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :—అధ్యక్ష, అసలు మనం మన రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి విషయంలో చాలా వెనుకబడి ఉన్నామని అనుకొంటున్న పరిస్థితిలో—పది సంవత్సరాల క్రితం అపుడు డబ్బు ఉన్న సందర్భంలో సహకార క్షేత్రంలో ఏర్పాటు చేసుకొన్న పరిశ్రమలు యీనాడు చాలా అధ్వాన్న పరిస్థితిలో ఉన్నవని చెప్పటానికి విచారిస్తున్నాను. ముఖ్యంగా నేత కోపరేటివ్ స్పిన్నింగ్ మిల్లు పరిస్థితి చెబుతున్నాను. ఏదో కొన్ని కారణాలవల్ల మన చేతిలో లేని అవాంతరాలవలన యీ పరిశ్రమ చెడిపోయింది; నష్టపడింది అనే విషయం ఇక్కడ లేదు. ఈ కోపరేటివ్ స్పిన్నింగ్ మిల్లు ప్రారంభం అయినప్పటి నుండి ఇపుడు మూత వేసే పరిస్థితి వచ్చేంతవరకు — యీ పది సంవత్సరాలు వరుసగా— బొంబాయిలో ఉన్నటువంటి అయిదాస్ అండ్ కంపినీ వారిదగ్గరనే పత్తి కొనటం, మన దగ్గర ఫినిష్డ్ గుడ్స్‌గా తయారైన యార్‌ను తప్పనిసరిగా మళ్ళీ వారికే

అమ్మటం, పత్తి కొన్నప్పుడు మార్కెట్ రేటు కంటె నాలుగు రూ.లు ఎక్కువ ధర పెట్టి కొనటం, ఆ రూపాయలకు కూడ వడ్డీ చెల్లిస్తూ రావటం, తిరిగి మళ్ళీ వారికే ఫినిష్డ్‌గుడ్స్ ఇచ్చేటప్పుడు కూడ తిరిగి వారికే మరుపు కట్టటం — యీ విధంగా యీ మొనాపలీ వారి చేతిలో ఉండటమువల్ల, మనం ఇంకో వ్యాపారస్తుతో సంబంధం లేకుండా ఉండటంవల్ల — సంపూర్ణంగా ఒక గుత్త వ్యాపారి మన పరిశ్రమను తన అదుపులో పెట్టుకొని, తన ఇష్టం వచ్చినట్లు దోపిడి చేయటానికి అవకాశం ఇవ్వటం జరిగింది. అంతే కాదు. ఈ చెడిపోయిన పత్తిని, పనికిరాని పత్తిని కూడ అది కొత్త పత్తి అని కొని ఉపయోగించి లాభాలు ఆర్జించిన ఘటనలు చాలా ఉన్నవి. దానిమీద 1963 లో ప్రభుత్వంవారు ఎంక్వయిరీ కమిటీని వేసినట్లు ఆ ఎంక్వయిరీ కమిటీవారు ఆలోచన చేసి కొన్ని నిర్ణయాలకు వచ్చినట్లు కూడ తెలిసింది. తరుకు 13, 14 లక్షలు నష్టం వచ్చిందని చెప్పి, ఇంకా నష్టం వస్తే మనం ముందుకు పోవటం సాధ్యంకాదని చెప్పి ప్రభుత్వంవారు దానిని మూత వేయటం జరిగింది. ఆ విధంగా మూత వేయటంవల్ల రెండు షిఫ్ట్‌లకు కలిపి — మొత్తం వెయ్యి మంది కార్మికులు నిరుద్యోగులయినారు. మనం పరిశ్రమలు అభివృద్ధి చేసుకొందామని ఆలోచించే సందర్భంలో ఉన్న పరిశ్రమను మూత పెట్టుకొన్నటువంటి దురవస్థకు దారితీసిన పరిస్థితులు ఏమిటి ? పరిస్థితి యీ విధంగా దిగజారిపోతుంటే ప్రభుత్వం చేసిన పనులు ఏమిటి ? ప్రభుత్వం ఎందుకు సమయానికి ఎంక్వయిరీ కమిటీవారు ఇచ్చిన రిపోర్టును ఆధారం చేసుకొని దానికి బాధ్యులెవరో వారిని బయటపెట్టి, ఎంక్వయిరీ చేసి డబ్బు సంపాదించటానికి తిరిగి మళ్ళీ సంస్థను యథాప్రకారంగా సాగించటానికి ప్రయత్నించ లేదు ? ఇటువంటి అనేక జాడ్యాలవల్ల, బలహీనతలవల్ల, పక్షపాతంవల్ల, (అనేక రాజకీయ సంబంధాలవల్లనే కావచ్చును) యీ పరిశ్రమను ఏ మాత్రం పనికిరాకుండా లక్షలాది డబ్బును, ప్రజల డబ్బును దుర్వినియోగం చేయటం జరిగింది. ఇదే పరిస్థితి మిగతా సహకార మిల్లుల గురించి కూడ ఉన్నట్లు తెలుస్తున్నది. ఇటువంటి దురవస్థల నుండి ప్రభుత్వం ఎపుడు యీ సంస్థలను బయట పెడుతుంది ? 63 లో ఏర్పాటు చేసిన కమిటీవారు చేసిన నిర్ణయాలు ఏమిటి ? దానిలో కనుక్కొన్న రహస్యాలు ఏమిటి ? ఏ కారణాలవల్ల ఇది ఇంత దిగజారిపోయింది ? — ఈ వివరాలన్నీ మంత్రి గారు తమ సమాధానంలో యీ సభవారి దృష్టికి తేవాలని కోరుతున్నాను. దీనిపై తగిన చర్యలు తీసుకొని దీనికి కారకులు ఎవరో వారిని తప్పనిసరిగా శిక్షించాలని నేను ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను.

The Minister for Industries (Sri B. V. Gurumurthy) :—The Neta Co-operative Spinning Mills Limited, Hyderabad, was registered on 14-10-1957. It commenced working on 20-6-1961 with 12,064 spindles.

The following is the financial position of the Mills as on 30-6-1968·

I. Share capital:	Rs.	
i) Government contribution.	12,[illegible],000-00	
ii) Hyderabad Handloom Weavers' Central Co-operative Association Ltd.	[illegible].00.00-00	
iii) Primary Weavers' Co-operative Societies.	3,37,023-97	
	21,17,023-97	
II· Borrowings:		
i) A. P. State Financial Corporation. I.	4,68,812-50	On State Govt. 's
ii) -do- II·	2,50,000-00	guarantee
iii) A. P. State Government L.T. Loans.	10.00,000-00	
iv) -do- S. T. Loan.	5,00,000-00	
v) A. P. Cooperative Bank.	13,55,975-00	
	35,74.787-50	
III. Interest payable.	3,29,421-34	
IV. Other outstandings.	39,73,931-96	
I plus II plus III plus IV.	9 ,95,919-77	

Besides, the Government have given guarantee for Rs. 8.57 lakhs to the Andhra Bank Ltd·, Hyderabad, who has, in turn, agreed to stand guarantee to the Suppliers of foreign machinery to be imported by the Mills·

The main assets of the Mills viz., land, buildings, machinery etc. are estimated to be Rs. 49,54,396-05.

The net loss accumulated from 1961 to 1968 is about Rs. 36 lakhs.

The losses are attributed mainly to high cost of cotton' stores, inadequacy in power supply upto 1966-67, increase in wage bill, increase in excise duty and out dated machinery in preparatory section. Besides, the general recession in Textile Industry during the last two years has also added to these losses. The yarn is also being sold at a price lower than the cost price.

In order to consider the problems of the Cooperative Spinning Mills including Netha Mills and to suggest suitable remedies, a Cabinet Sub-Committee consisting of Minister (Janasambandha Sakha)

Minister (Industries) and Minister (Labour) has been appointed. The Sub-Committee in its Interim Report has observed that apart from individual problemes the Mill is suffering mainly from the following defects.

i) Inadequacies of management in general.

ii) Over-staffing and excessive labour force.

iii) Ineffective financial control.

iv) Lack of proper arrangements for the purchase of cotton and sale of yarn.

v) Accumulation of stocks of yarn due mainly to the inability of the Appex Co-op. Weavers' Society at Hyderabad (H. H. W. C. C. A. Ltd.) to fulfil its obligation regarding lifting of stocks of yarn.

vi) Inefficient working of the Mills in general.

According to the information furnished by the Mills, the Government will have to advance about Rs. 25 lakhs if the mills were to be revived and run as a profitable concern. On the other hand, it is felt that it would not be worthwhile to invest any funds in a sick and sinking concern like the Netha Mills Further, there is no guarantee that with this investment, the Mills will not seek further financial assistance from the Government. In the event of liquidation, the loss, which would be sustained by the Government, will not be more than the amount required to rehabilitate it. One of the solutions which has been suggested is to close the Mills after paying the outstanding dues.

The total number of workers in the Mills is 453 as detaild below :

Permanent	.. ..	275
Temporary	..	48
Substitutes	.. ..	130
	Total :	453

The Mills has declared lay off with effect from 14-8-1968 to 31-10-1968. The workers have been given one month's notice with effect from 1-11-1968. The General Body of the Mills has decided to close the Mills with effect from 1-12-1968. The Board is authorised to take such appropriate action as necessary either to dispose of the Mills by sale or lease it out. The proposals of the Mills to meet immediate commitments such as payment of retrenchment compensation etc. is under consideration of the Government. Government is also considering the various alternatives open with regard to the future of the Mills.

PAPERS LAID ON THE TABLE

AMENDMENTS TO THE ANDHRA PRADESH MOTOR VEHICLES RULES, 1964.

Sri P. V. Narasimharao :—On behalf of Chief Minister. I beg to lay on the Table copies of the notification issued under G. O. Ms. No. 1195-Home (Transport-1) Department dated 21st August 1968 containing an amendment to the Andhra Pradesh Motor Vehicles Rules, 1964.

Mr. Speaker :— Paper laid on the Table.

Amendments to the Andhra Pradesh Buildings (Lease, Rent and Eviction control) Rules, 1960

The Minister for Municipal Administration (Sri N Chenchurama Naidu) :—I beg to lay on the Table the amendments made to the Andhra Pradesh Buildirgs (Lease, Rent and Eviction Control) Rules, 1961.

I beg to lay on the Table the amendment made to the Andhra Pradesh Buildings (Lease, Rented Eviction Control) Rules, 1961.

Mr. Speaker :—Papers laid on the Table.

AMENDMENT TO RULE 22 OF THE ANDHRA CO-OPERATIVE SOCIETIES RULES, 1964.

Sri K. Vijaya Bhaskara Reddy :—I beg to lay on the Table a copy of the notification issued in G. O. Ms. No. 1081, Food and Agriculture, dated 29-5-1968 relating to amendment to Rule 22 of the Andhra Pradesh Co-operative Societies Rules, 1964 and published in Rule Supplement to Part I of the Andhra Pradesh Gazette dated 13-6-68 as required under sub-section (2) of section 130 of the Andhra Pradesh Co-operative Societies Act, 1964.

Mr. Speaker :—Papers laid on the Table.

(BUSINESS OF THE HOUSE)

Sri V. Palavelli :—First progress report of the Andhra Pradesh Agro Industries Corporation, Table మీద పెట్టించారు. దానిలో చూపించిన statement లో rigs 20 జిల్లాలలో 19 జిల్లాలకు supply చేశారు. విశాఖపట్టణం జిల్లాకు ఒక్కటికూడ లేదు. పశ్చిమ గోదావరి జిల్లాకు 12, Hyderabad కు 9 యిచ్చారు. 12 ఉన్న పశ్చిమగోదావరి జిల్లా దగ్గరగా ఉన్నది కాబట్టి అక్కడి నుంచి రెండుమూడు విశాఖపట్టణం జిల్లాకు urgent గా సరఫరా చేసే చర్య తీసుకుంటారా ?

(శ్రీ పి. తిమ్మారెడ్డి :— తప్పనిసరిగా supply చేసేదానికి చూస్తాము.

(శ్రీ వి. పాలవెల్లి ; —ఎంత time పడుతుంది ? 19 జిల్లాలకు ఇండి ఒక జిల్లాకు లేకపోవడం అన్యాయం.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—12, 16 అన్ని hand boring sets. కొన్నిచోట్ల పేతో ఉన్నాయి. గవర్నమెంటు నాయగు పెట్టుకొని లెక్కలు మటుకు చూపిస్తున్నాము.

Sri M. M. Hashim (Asifnagar) :—On 27th inst, when I was not present, hon. Member Sri Owasi has produced certain documents suppressing purposely the other portion of it and in all the Urdu press that item has appeared-which is a personal character assassination. That has to be expunged from the proceedings, Sir.

Mr. Speaker :—I wil' go through the proceedings and see what should be done.

شری ایم - ایم - ہاشم :—دا کرمنٹ عدالت کا ہے اس میں پرسنل الیگیشن کا سوال نہیں ہے - انھوں نے چیلنج کیا تھا - انھوں نے ہاوز کو مس کانیڈ کیا ہے-

Mr. Speaker :— Even if they are supported by documentary evidence still I would appeal not to make any kind of personal allegations against any member. Please avoid mutual recrimination one against the other in the House. I do not know what it will lead to.

(Shri M. M. Hashim rose in his seat)

I do not understand Urdu. Please hear me first. Whether it is true or not-there may be truth in it-it may be supported by documentary evidence, it may be supported by other evidence. All the same, I would appeal to the members not to make any kind of personal allegations. The rules are very clear that members should not make personal allegations. Let me quote the rule itself. Please hear me. I do not know where it will lead to. He will say one thing and the other will say another thing. Both of you-when you have information, if he says one thing, naturally other will say another thing. I do not know if there is any kind of personal misunderstanding between the two. Even if they have personal misunderstandings. have them settled outside the House not here inside the House. Rule 217 says- "A member while speaking shall not..make a personal charge against a member." I will go through the proceedings and if there are any personal allegations, I will have them expunged from the records.

PRESENTATION OF THE REPORT OF THE COMMITTEE ON PETITIONS

Sri Vasudev Krishnaji Naik :—Mr. Speaker :—Sir, I beg to present the Second Report of the Committee on Petitions (Ist Session of the Fourth Legislative Assembly).

Mr Speaker:—Report presented.

GOVERNMENT BILL

THE ANDHRA PRADESH IRRIGATION (LEVY OF BETTERMENT CONTRIBUTION AND ADVANCE BETTERMENT CONTRIBUTION) AMENDMENT BILL, 1968.

Mr Speaker :— I now request the Hon. Minister for Revenue to move for leave to introduce the Andhra Pradesh Irrigation (Levy of Betterment Contribution and Advance Betterment Contribution) Amendment Bill, 1968.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఈ సందర్భంలో తమ దృష్టికి ఒక విషయం తీసుకురావాలి. ఇది నానఫిషియల్ డే. గవర్నమెంటు బిల్స్ తీసుకుపోతే మాకు అభ్యంతరం లేదుగాని, అఫిషియల్ డేన నానఫిషియల్ బిల్స్ తీసుకురాపడానికి కూడా అవకాశం యివ్వాలి.

మిష్టర్ స్పీకర్ :— లీవ్ కొరకు ఇంట్రడ్యూస్ చేస్తున్నటువంటిది.

Sri P. V. Narasimha Rao :— Sir, on behalf of the Minister for Revenue, I beg to move.

"That leave be granted to introduce the Andhra Pradesh Irrigation (Levy of Betterment Contribution and advance Betterment Contribution) Amendment Bill, 1968."

Mr, Speaker :— Motion moved.

(Pause)

Mr, Speaker :— "The question is: "That leave be granted to introduce the Andhra Pradesh Irrigation (Levy of Betterment Contribution and Advance Betterment Contribution) Amendment Bill, 1968"

The motion was adopted.

NON-OFFICIAL BUSINESS—NON-OFFICIAL BILLS

THE ANDHRA PRADESH ASSEMBLY COUNCIL SECRETARIAT (RECRUITMENT AND CONDITION OF SERVICE) BILL, 1968

Sri Vavilala Gopalakrisnayya :— Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Assembly/Council Secretariat (Recruitment and Conditions of Service) Bill, 1968."

Mr. Speaker .— Motion moved.

(Pause)

Mr. Speaker :— The question is :

'That leave granted to introduce the Andhra Pradesd Assembly/Council Seretariat (Recruitment and Conditions of Service) Bill 1968.

The motion was adopted.

THE ANDHRA PRADESH (ANDHRA AREA) ESTATES LAND (AMENDMENT) BILL, 1968

Mr. Speaker :— Now Sri K. Govinda Rao will move for the first reading of the Andhra Pradesh (Andhra Area) Estates Land (Amendment) Bill, 1968.

Sri K. Govinda Rao :— Sir, I beg to move:

That the Andhra Pradesh (Andhra Area) Estates Land (Amendment) Bill, 1968 be read a first time."

Mr. Speaker :— Motion moved.

శ్రీ కె. గోవిందరావు :—అధ్యక్ష, ఈ సందర్భంలో అమెండింగు బిల్లు ఎందుకు యిప్పుడు తీసుకురావలసి వచ్చిందీ కొద్దిగా చెప్పవలసి వున్నది. 1948 లో ఎస్టేట్స్ రద్దు చట్టం వచ్చింది. ఆంధ్ర దేశంలో వున్న ఎస్టేట్సు అన్నీకూడా ఆ ఆక్టు ప్రకారంగా రద్దు అయిపోయినవి.

(Mr. Deputy Speaker in the Chair.)

కాని చిన్న చిన్నాలుగా, ఎస్టేట్సు లాండ్ -ఆక్ట్‌లోనున్న 'ఎస్టేట్' అనే పదం యొక్క నిర్వచనం, ఎప్పటికప్పుడు, దానియొక్క స్కోప్‌ను యాంప్లిఫై చేస్తూ వచ్చిన సంగతి తమకు తెలిసినదే. అయితే, 1936 యీనామ్స్ అని ఒకరకం ఆంధ్ర ఏరియాలో వుండేవి. వాటిని తరువాత, యీ యీనాము గ్రామాల్లో వున్నటువంటి ఖండ్రికలు, శివార్లు (హామ్‌లెట్స్ ఆండ్ ఖండ్రికాస్) వీటిని 1952 లో యీ ఎస్టేట్స్ లాండ్ ఆక్టు, సవరణ చట్టం ద్వారా వాటిని కూడా రద్దు చేయడం జరిగింది. అయితే యీనాము గ్రామాలలో వున్న ఖండ్రికలు, శివార్లు యివి తీసివేశారు గాని, గవర్న మెంటు గ్రామాల్లో వున్న, మిగిలిపోయిన కొన్ని హామ్‌లెట్స్ ఆండ్ ఖండ్రికాస్‌ను, ఆ రోజున వాటిని గురించి ఆలోచించలేదు. ఆ కారణంవలన, ఆంధ్రప్రాంతంలో, ప్రత్యేకంగా నెల్లూరు జిల్లాలో సుమారు యాభై లేక వంద సంఖ్యలోనున్న-రైత్వారీ గ్రామాల్లో వున్న హామ్‌లెట్స్ ఆండ్ ఖండ్రికాస్ మిగిలిపోయినవి-ఎస్టేట్స్ ఎబాలిషన్ ఆక్ట్ క్రిందకు రాకుండా, వాటిని గురించి యీ రోజున యీ సవరణ బిల్లు ప్రతిపాదించడం జరుగుతున్నది. అంటే-ఎస్టేట్సు లాండ్ ఆక్ట్‌లో 'ఎస్టేటు' అనే పదానికి వున్న స్కోప్‌ను పెంచుతూ, రైత్వారీ గ్రామాల్లో వున్న యీ హామ్‌లెట్సు అండ్ ఖండ్రికాస్‌ను కూడా తీసుకొచ్చి, వాటిని రద్దు చేయడం కొరకు వుద్దేశించి ప్రతిపాదించ బడినది యీ బిల్లు. వీటిని గర్భ ఖండ్రికలు అంటారు ఆ ప్రాంతంలో ఇవి అట్టే ఎక్కువ ఏమీ వుండవు, సుమారు యాభైనుండి వందవరకూ వుంటాయి. కాని యీ సందర్భంలో, ఆంధ్ర యీనామ్స్ ఎబాలిషన్ ఆక్టు 56 లో వచ్చినప్పుడు ఏమైనదంటే వీటినన్నింటినీ గవర్నమెంటు గ్రామాలలోనున్న మైనర్ యీనామ్స్ క్రిందకు తీసుకు వచ్చి, వీటిలోనున్న యీనాందారులందరికీ కూడా పట్టాలు యివ్వడం జరిగింది. పట్టాలు వారికి యిచ్చినప్పటికి, మొత్తం ఆ గ్రామం అంతటా, మిగతా గ్రామాలలో ఎట్లానైతే రైతులు కుడివరం హక్కులు అనుభవిస్తూ వచ్చారో, అదే పద్ధతిలో మిగతా ఎస్టేటు గ్రామాలలో వుండే పరిస్థితులే యీ గ్రామాలలో కూడా వుండి, వారు యీ రోజువరకూ సాగు చేసుకుంటున్నారు.

కొబట్టి కొంతమందికి పట్టాలు యిచ్చినప్పటికి, యివన్నీ తగవులలోకి వెళ్లి, హైకోర్టులో కూడా యింకా అనేక గొడవలలో వున్నాయి. ఏమైనప్పటికి, అటు యినాందారులకు, యిటు రైతులకు సంబంధించి యిటువంటి మార్పు రావడం ఉభయత్రా మంచిది. ఇప్పుడు రైతుకు వున్న యిబ్బంది శిస్తు విషయంలో వున్నది. మిగతా రైత్వారీ గ్రామాలలో వున్న పరిస్థితి వేరు. ఇక్కడ వారు రొయి చెల్లించవలసి వస్తుంది. మిగతా ఏ ఎస్టేటు గ్రామాలలోని రైతులకున్న బెనిఫిట్సు వీరికి లేవు. శిస్తు విషయంలో యిబ్బంది. అదే విధంగా అక్కడ వున్న జలాధారాలు ఎవరూ మరమ్మతు చేయడం లేదు. ఎందుకంటే—యినాందారులు—వారికి సరిగా శిస్తులురాక వారుచేయడం లేదు; మాకు సంబంధం లేదని గవర్న మెంటువారు చేయడం లేదు. దానివలన జలాధారాలు పాడైపోతున్నవి. మూడవది—సర్వే సెటిల్మెంట్సు లేవు. అందువలన, పరపతి సౌకర్యం లేదు. లాండ్ మార్ట్‌గేజ్ బాంక్సులో రుణాలు తెచ్చుకోడానికి వీలు లేకపోతున్నది. ఇటువంటి పరిస్థితులలో యీ గవర్నమెంటు గ్రామాలలో వున్నటువంటి హోమెలెట్స్ అండ్ ఖండ్రికలను కూడా రద్దు చేయడం చాలా ఉత్తమమైన పని. అక్కడి రైతులు పొందే సౌకర్యాలు యిక్కడ వున్న రైతు పొందడం చాలా అవసరం. ఈ విషయం యింతకుముందు అనేక సార్లు చెప్పడం జరిగింది. రైతాంగంలో యాజిటేషన్ వచ్చిన తరువాత, గత ఎనిమిదేళ్లుగా ఆందోళన జరిగినప్పుడు ఇదివరకు రెవిన్యూ మంత్రిగా వున్న రామచంద్రారెడ్డిగారు తప్పకుండా చట్టం తీసుకువచ్చి మార్పు చేస్తాం అన్నారు. ఆతరువాత, వి. బి. రాజుగారు కూడా ఆ విధంగా చేయడానికి తమకు అభ్యంతరం లేదన్నారు. ఈ తొమ్మిదేళ్ల నుండీ వాగ్దానాలతోనే సరిపోతున్నది తప్ప ఆచరణలోకి మాత్రం ఏమీ రాలేదు. ఈ పరిస్థితులలో యీ సవరణ బిల్లు తీసుకురావలసిన అవసర మేర్పడినది. ఇది చాలా సింపుల్ బిల్లు. ఇందులో, ఎస్టేట్స్ లాండ్ ఆక్టు అమెండుమెంటులో, ఆ స్కోప్‌కు సంబంధించి చిన్న మార్పు చేయడం జరిగింది. అదేమంటే—ఎస్టేట్స్ లాండ్ ఆక్టులో—3-2-డి లో. (ii) in any hamlet or khandrigas....in any Inam village of which the grant of inam has been made, confirmed or recognised and so on.... 'in any inam' అనేదానికి బదులు 'in any village' అని పెట్టడం జరిగింది. ఇంకొకటి ఏమంటే—యినామ్స్ ఎబాలిషన్ ఆక్టు దీనికి ఒక విధంగా అడ్డం వస్తుంది. ఎందుకంటే—యినామ్స్ ఎబాలిషన్ ఆక్టు ప్రకారంగా యిదివరకు అవన్నీ రద్దు అయిపోయాయి. కొన్నిచోట్ల పట్టాలు కూడా యినాందారులకు యిచ్చి వుండవచ్చు. అటువంటి పరిస్థితులలో ఆటంకం రాకుండా నాట్ విత్ స్టాండింగ్ ఎనీథింగ్ కంటెయిన్డు ఇన్ ది యాక్టు అనేది కలిపాము. ఇందులో యీ మూడు అంశాలు వున్నాయి. గవర్నమెంటు యీ ప్రిన్సిపులును అంగీకరిస్తుందని నమ్ముతున్నాను. చిన్న చిన్న హక్కులను యీ కొద్ది మందికి యివ్వకపోవడం ఏ మాత్రం కూడా న్యాయం కాదు. అయితే, యినామ్స్ ఎబాలిషన్ ఆక్టులో ఒక మార్పు చేయడానికి వీలు లేదా అనే సమస్య కూడ వచ్చింది. ఆ విధంగా చేయడానికి, ఇక్కడ నాకు అర్థమైనంతవరకు, అట్టా మార్పు చేయడానికి అవకాశం కనబడలేదు. చేము యిచ్చిన అమెండుమెంటును ప్రభుత్వం ఆమోదిస్తుందని ఆశిస్తున్నాను.

శ్రీ కె. మునుస్వామి :—అధ్యక్ష, గౌరవ సభ్యులు గోవిందరావుగారు ప్రవేశ పెట్టిన ఎస్టేటు లాండ్ ఆక్టు అమెండుమెంటు బిల్లును సపోర్టు చేస్తూ కొన్ని విషయాలు చెబుతున్నాను. నెల్లూరు జిల్లాలో సూళూరుపేట తాలూకాలోను, వెంకటగిరి ఎస్టేటు లోను చాలా భాగం యిటువంటి కండ్రికలున్న గ్రామాలు వున్నాయి. ఎస్టేటు ఎబాలిషను ఆక్టు వచ్చిన తరువాత కొన్ని అగ్రహారాలు, కొన్ని గ్రామాలు ప్రభుత్వం తీసుకున్నప్పటికీ కూడ ఇంతవరకు గవర్నమెంటు గ్రామాలలోని రైతులు పొందుతున్న ఫెసిలిటీస్ వారు పొందడానికి అవకాశాలు లేకుండా పోతున్నాయి. ఈనాం గ్రామాలలోను, అగ్రహారాలలోను కరణాలు, మునసబులు వేరుగా లేని కారణం చేత కొంతమంది ఆఫీసర్సును పెట్టారు. కరణం పనీ, మునసబు పనీ — రెంటు వసూలూ వారే చేస్తున్నారు, కాని వారికి సరైన స్కేల్సు యివ్వడంలేదు. ఆనాడు యీనాం గ్రామాలుగా వున్నప్పుడిచ్చే జీతాలే యింకా యిస్తున్నారు. ఈనాం గ్రామాలప్పుడున్న తలారీ మున్నగు స్టాపును ఎబ్జార్బ్ చేయడం లేదు. వారు 20-30 సంవత్సరాలు పని చేసిన తరువాత, ఆ గ్రామాలను గవర్నమెంటు తీసుకోవడంతోనే వేరేవారిని అపాయింట్ చేశారు. వారు ఇప్పుడు కోర్టులకు పోయారు, కేసులు పెండింగులో వున్నాయి. ఈ అమెండుమెంటును ప్రభుత్వం అంగీకరించి, గవర్నమెంటు గ్రామాలతో వుండేవారితో సరిసమానంగా అయినా వారికి సౌకర్యాలు కలుగజేయాలని కోరుతున్నాను. ఆ గ్రామాలలోని రైతులు కూడ రైత్వారీ క్రిందకురాని గ్రామాలుగానే సౌకర్యాలు పొందలేని పరిస్థితులు వున్నాయి. పాత పద్ధతులోనే వారు బాధ పడుతున్నారు. ఈ అమెండుమెంటు పాస్ చేసినట్లయితే ఆ గ్రామాలు బాగుపడడానికి అవకాశాలుంటాయి. కాబట్టి దీనిని నేను మనః పూర్వకంగా బలపరుస్తున్నాను.

శ్రీ పి. సుబ్బయ్య :—అధ్యక్ష, మన రాష్ట్రంలో ఒక్క నెల్లూరు జిల్లాలోనే కాకుండా ఇతర జిల్లాలలోకూడ ఇటువంటి గ్రామాలు కొన్ని వున్నాయి. కర్నూలు జిల్లా మార్కాపురం తాలూకాలో అన్నసముద్రం, మానేపల్లి అనే రెండు గ్రామాలు మొత్తం వున్నాయి. ఇవి ఎస్టేటు ఎబాలిషను ఆక్టుక్రింద 3-1 డి. క్రింద గాని, ఇతరత్రాగాని రాని కారణంచేత అక్కడ వుండే శ్రోత్రియందార్లు పెత్తనం చెలాయిస్తున్నారు. కాని వారికి పట్టాలు రాలేదు. గ్రామాలు వచ్చినప్పటినుంచీ రైతులున్నారు, వందల సంవత్సరాలుగా వారు చేసుకుంటున్నా, వారికీ పట్టాలు రాలేదు. వాటిని మైనరు యినాముగా ట్రీట్ చేశారు. ఈనాందారుకు మూడవ భాగం యివ్వాలి, కల్టివేటరుకు మూడవ వంతు యివ్వాలి అంటున్నారు. అంతేకాక, శ్రోత్రియందారులు ఇతరులకు అమ్ముకుంటున్నారు. భూమి మీద పుట్టినవారు పోను, ఇతరులు అమ్ముకొంటున్నారు. ఇప్పుడు వారికీ, వీరికీ తగాదాలు జరుగుతున్నాయి. ఈనాందారులు మాకు అమ్ముకోడానికి హక్కు వుంది అంటున్నారు. వందల సంవత్సరాలనుంచి చేసుకునే రైతులకూ వీరికి కొట్లాటల వరకూ తయారైంది. నాగార్జునసాగర్ రైట్ కెనాల్ ఆ గ్రామాలమంచి పోతున్నందువల్ల యీ సమస్యలు వచ్చాయి. ఇది చాల ప్రధానమైన విషయం. అక్కడ ఒక చెరువు వున్నది. ఆ చెరువు సర్కారు జిల్లాలనుండి వచ్చిన రైతులకు లీజుకు యిచ్చారు కెనెస్సి ఆక్టు ప్రకారం లీజ్ హోల్డర్సును తొలగించడానికి వీలులేదు. ఈనాందారులు రైతులకు

అమ్మారు. కొన్నవారు మాకు హక్కు వున్నదనీ వస్తున్నారు, వీజు హోల్డర్సు మమ్ములను జెనేన్సీ ఆక్టు క్రింద, ఎవిక్టు చేయడానికి ఓలులేదంటున్నారు. ఇవరూ కలిసి కోర్టుకు పోయారు. హైకోర్టుపరకూ వచ్చారు. ఎవరికీ ఇదమిత్థంగా తేలలేదు. క్రింది కోర్టులలో జెనెంట్సు గెలిచారు. హైకోర్టు వచ్చేటప్పటికీ యీనాందార్లు గెలిచారు. ఇప్పుడు హైకోర్టులో వున్నది. ఇట్లా కొద్ది గ్రామాలు వున్నాయి ఇవి 3-1-డి. క్రిందకు రావడంలేదు కాబట్టి "any village" అనేది చేర్చినట్లయితే కాంప్రెహెన్సివ్‌గా వుంటుంది. ఎసీ విలేజి అంటే ఇంతవరకు యిచ్చిన చెనిఫిట్స్ కండ్రికలకూ, మైనర్ యీనామ్సుకుకూడ వర్తిస్తుంది. అటు రైతాంగానికి చిక్కులు లేకుండా ఇటు యీనాందారులకు కూడ కష్టాలు లేకుండా పోయే పరిస్థితి వస్తుంది. ఇట్లా చేస్తే యీనాందారుల పర్సనల్ కల్టివేషనుకు వుండే భూమి వారికి వస్తుంది. అనాదిగా చేసుకుంటున్న భూమి రైతాంగానికి వస్తుంది. కోర్టులకు పోయి ఎవరూ డబ్బు ఖర్చు చేసుకునే పరిస్థితి వుండదు. అక్కడ వాటర్ సోర్సెస్ వున్నాయి. అక్కడక్కడ కరువు పనులక్రింద కట్టుకున్నారు. డబ్బు యిస్తున్నాము. రట్టుపచ్చని ఇన్‌స్ట్రక్షన్సు పంపించాము అని రెవిన్యూబోర్డువారు కూడ చెబుతున్నారు కాని, అక్కడకూడ ఒక లీగల్ కాంప్లికేషను వచ్చింది. యీనాందారుల పరం అయిపోయినప్పుడు గవర్నమెంటు డబ్బు ఖర్చుపెట్టితే లాభం ఏమిటి? అది ఒక ప్రశ్న లెండయింది. యీ కిస్తు ఎవరికి యివ్వాలనే సమస్య వచ్చింది. రాయచూరు అనే నిలేజిలో యీనాందారులు మాకు పరం అయింది కనుక మాకు కిస్తు యివ్వాలని చెబుతున్నారు. ఇది ఇప్పుడు కర్నూలు కలెక్టరు ఆఫీసులో వున్నది. ఇబ్బందులు వస్తున్నాయి, కండ్రికలకు, యీనాములకు, మైనరు యీనాములకు కూడ ఎసీ విలేజి అనేది చేర్చినట్లయితే కాంప్రెహెన్సివ్‌గా వుంటుంది. 95 పర్సంటు రైతాంగం లాభపడినప్పుడు 5 పర్సంటుగా వుండే రైతాంగాన్ని కష్టపెట్టడం న్యాయంకాదు. కాబట్టి మెంటు ఒప్పుకుంటే అటు రైతాంగానికీ, ఇటు యీనాందారులకూ కూడ మేలుచేసినవారమవుతాము కాబట్టి, ఒప్పుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఆర్. మహానంద :—అధ్యక్షా, నేను ఈ సవరణను పూర్తిగా బలపరుస్తున్నాను. అసలు ఈనాము రైతుల దురదృష్టమేమో కాని ఎన్ని మంత్రివర్గాలు మారినా వారిసమస్యలు అట్లాగే వుంటున్నాయి. ఎన్నోసార్లు ఎస్టేట్ లాండ్ ఆక్టునెం. (3)(2)(1)(డి) కి సవరణలు తేవాలని మొత్తుకున్నా విచారించే దిక్కులేకుండా ఉంది ఎప్పటికప్పుడు తాత్కాలికంగా ఏదో ఉపశమనం చేస్తూ కొద్ది ఎస్టేట్లుకదా, ప్రత్యేకంగా చట్టం ఎందుకుతేవాలని కప్పదాటుగా వాయిదా వేస్తున్నారు. మంత్రులు ఎంతోమంది మారిపోయారు. చేయాలనేది అసలు వుద్దేశం వుందోలేదోకాని ఈనాం సమస్య అనేది చాలా జటిలమైన సమస్య. ఒక కోర్టు చెప్పిన తీర్పు మరొక కోర్టు అంగీకరించడం లేదు. మారుస్తున్నారు. ఇటీవల బుచ్చిరెడ్డిపాలెంవద్ద చల్లాయపాలెం గ్రామం ఉంటే 10, 15 సంవత్సరాలు అన్ని కోర్టులు తిరిగారు. 1967 సంవత్సరంలో సుప్రీం కోర్టు రైతులకు అనుకూలమైన తీర్పు ఇచ్చింది. క్రింది కోర్టులలో లోగడ కేసులు పరిష్కారం కాక వుండగా సుప్రీం కోర్టును కూడా ధిక్కరించి దానికి భిన్నమైన పద్ధతిలో తీర్పులు చెప్పేట్లు హైకోర్టులో వుంది. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుకూడా

మరొకపద్ధతి ప్రకారం ట్వీస్టు చేస్తూ ఆ తీర్పు దానికి అన్వయించకుండా వుండే పద్ధతి చేస్తున్నాడు. దీనికి సమగ్రమైన రూపం ఇచ్చి ఎస్టేట్ లాండ్ ఆక్టు సెం. 3(2) (డి) క్రింద ఏఏగ్రామాలు ఎస్టేట్లుగా పరిగణించాలో 1956 లో ఎమెండింగ్ ఆక్టు తెచ్చారు తరువాత కూడా అమెండుమెంటు తెచ్చారు. దానిప్రకారం లోగడ ఎస్టేటు లాండ్ ఆక్టులో పూర్తి గ్రామంగా వున్నదానిని ఎస్టేట్‌గా పరిగణించాలంటే అన్నారు. సెం. 3(2)(డి) లో "any inam village of which the grant has been made, recognised or confirmed by the British Government." The Court said that the original grant and also confirmation by Inam Commission should be of an entire village. అని మొదట ఆక్టులో చెప్పారు. తరువాత వచ్చిన Estates Land Act. Rent Reduction Act, 1847 and Estates Abolition and Conversion to Ryotwari Act, 1948 లోని ప్రొవిజన్సు ఈనాం రైతులకు అన్వయించకుండా వుండే విధంగా కోర్టులు తీర్పులు చెబుతూ వచ్చాయి. తరువాత వీటి ఎబాలిషన్‌కు 1956 లో ఒక చట్టం తెచ్చారు. దాప్రకారం "ఆక్ ఖండ్రికాన్, హామ్లెట్సు" అవుతాయని అన్నారు. దానిని రిట్రాస్పెక్టివ్ ఎఫెక్టుతో అమలు చేసారు. చిక్కు ఏమిటంటే ఈనాం గ్రామంలోని ఖండ్రికలుకాని హామ్లెట్సు కాని అన్వయిస్తాయని అన్నారు కాని రైత్వారీ గ్రామంలో వుండే మైనర్ ఈనాములకు తక్కిన ఈనాములకు అన్వయిస్తుందని చెప్పకపోవడంవల్ల అక్కడ రైతులకు ఈ లాభం దొరకకుండా పోతోంది. 1956 కు దరిమిలా మరొక సవరణ తెచ్చారు. రైతుకు రెండుపాళ్ళు ఈనాందారుకు ఒకిపాలు వుండేట్లు భూములు పంపకం చేయాలని రామచంద్రారెడ్డిగారు ఒక సవరణ తెచ్చారు. ఆ సవరణ ప్రకారంకూడా మిగతా గ్రామాలకు అన్వయించకుండా పోతుంది. రైతులు వేలకొలది కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. చివరకు ఏమైనా కోర్టు ఖర్చులకు కూడా చాలేట్లు లేదు. ఇది చాలా జటిలమైన సమస్య. లోగడ రెవెన్యూ మంత్రులు తెలిసో తెలియకపోయి నందువలనో ఈనాందారులను బలపరచాలనే భావం ఉండడంవలనో సమగ్రమైన చట్టం తీసుకురావడం జరగలేదు. చట్టాలు ఏమి తెచ్చినా లా డిపార్టుమెంటువారు ఏమన్నా, కోర్టులకు వెడితే నిలవడంలేదు. సమగ్రంగా అన్వయించే పరిస్థితులు కనపడడం లేదు. ఇప్పటి రెవెన్యూమంత్రి గారు ఋణంగా తెలిసినవారు. తెలంగాణాకు సంబంధించికూడా 1967 లో ఒక ఆక్టు తీసుకువచ్చారు. తెలంగాణా ప్రాంతంలోని ఈనాంలకు ఋణంగా అన్వయించేట్లు చట్టం తెచ్చారు. ఈ విషయం ఎన్నోసార్లు మంత్రిగారి దృష్టికి తెచ్చాం. ఏదో తెస్తాం అని అంటున్నా ప్రభుత్వం మందకొడిగా ఉందనే ఉద్దేశ్యంతో గోవిందరావుగారు ఈ నాన్-అఫీషియల్ బిల్లు తెచ్చారు. ప్రభుత్వం తెస్తాం అంటున్నారు కాబట్టి ఇందులో ఏమీ కాన్ఫ్లిక్టు లేదు. పాలసీకి వ్యతిరేకంకాదు. ఈనాము రైతులకు సహాయం చేయాలని ఎన్నోసార్లు శాసనసభలో రెవెన్యూ మంత్రి గారు చెప్పి ఉన్నారు. వారి అభిప్రాయాలకు ఈ బిల్లు భిన్నంగాలేదు. సర్వరోగ నివారిణి అనుకున్న సుప్రీంకోర్టు తీర్పుకు భిన్నంగా క్రింద కోర్టులు వ్యవహరించే ప్రమాదం ఉంది కనుక ప్రభుత్వం వారు ఇప్పుడైనా ధైర్యంచేసి ఈ బిల్లును పాస్ చేస్తే ఈనాం రైతులకు మేలుచేసిన వారు అవుతారు. ప్రభుత్వానికి నష్టం లేదు. ఈనాం రైతు సంఘ ప్రతినిధులతో సంప్రదించి ఆ ప్రకారం చేస్తే బాగుంటుంది.

లోగడ తెలంగాణా ఏరియాలో చేసారు. ఏవో కొద్దిగా ఉన్నాయనే ఉద్దేశంతో లీనియంటుగా తీసుకోకూడదని మనవిచేస్తున్నాను. అట్లా తీసుకుంటే వేలకొలది కుటుంబాలు కోర్టుల పాలయే ప్రమాదం ఉందని మనవి చేస్తున్నాను. దీనివల్ల మాకేదో ఘనత వస్తుందనుకుంటే. వారి పేరు పెట్టుకున్నా మాకు ఆక్షేపణ లేదు. ప్రిస్టేజ్ అనుకోకుండా దీనిని అంగీకరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ మొదలిబాబు పరాంకుశం :—అధ్యక్ష, గోవిందరావుగారు ప్రతిపాదించిన సవరణ బిల్లును నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. మన రాష్ట్రంలో ఉన్న ఎస్టేటు రైతుల హక్కులు కాపాడడంకోసం 1947 వ సంవత్సరంలో శిస్తు తగ్గింపు చట్టం చేసారు. 1948 లో జమీందారీ రద్దు చట్టం చేసారు. ఈ రెండు శాసనాలవల్ల ఎస్టేటులో ఉన్న రైతు తన జిరాయితీ రేటుతో పాటు చెల్లించవలసిన న్యాయమైన శిస్తు నిర్ణయించడం ప్రధానమైన విషయం. జమీందారీలు రద్దు చేయడం వల్ల రైతుకు శాశ్వతమైన హక్కు భూమిమీద కలిగి పట్టా పొందడం అనే ఉద్దేశంతో రెండు చట్టాలు చేయబడ్డాయి. 20 సంవత్సరాలైనప్పటికి ఒక జిరాయితీ గ్రామంలో 500 ఎకరాలుంటే 400 ఎకరాలకు శిస్తు తగ్గింపు చట్టం వర్తింపబడి వాటికి పట్టాలు ఇవ్వబడి మిగిలిన 100 ఎకరాల భూమికి ఈనాం అని పేరు ఉన్నందువల్ల శిస్తు తగ్గింపు చట్టం వర్తించకపోవడం ఆ భూమికి పట్టా రాకపోవడం అనే దౌర్జన్యమైన స్థితి ఈ చట్టంవల్ల వచ్చింది. ఈ రోజు ప్రతిపాదించిన సవరణ అంగీకరించి నట్లయితే ఎస్టేటు రైతుకు ఇలాంటి గ్రామాలలో శిస్తు తగ్గే అవకాశం, భూమి మీద శాశ్వతమైన హక్కు కలిగే అవకాశం కలుగుతుంది. ఇలాంటి హక్కు ఈనాం గ్రామాలలో లేకపోయిందని తెలుసుకొని ఆంధ్ర ప్రభుత్వం 1956 లో ఈనాం రద్దు చట్టం ప్రవేశపెట్టారు. తరువాత ఈనాదుకూడా ఎస్టేట్లు కాని ఈనాములు ఎన్నో మిగిలిపోయాయి. ఎందరో రైతులు ఎస్టేటు పొదా, కాదా జిరాయితీ గ్రామంలోని ఈనాం పొనా, కాదా, ఈనాం గ్రామంలోని ఈనాం పొనా, కాదా, తేల్చుకోడానికి హైకోర్టుకు సుప్రీంకోర్టుకు వెళ్ళి రైతాంగం, ఈనాందారులుకూడా చాలా నష్టపడుతున్నారు. అలాంటి అవకాశం లేకుండా అసలు భూమితాలూకు హక్కు శాశ్వతంగా రాష్ట్రంలో పరిష్కారం కావాలంటే నిజానికి ప్రభుత్వానికి ఆ ఉద్దేశ్యమే వుంటే ఈ ప్రతిపాదించిన సవరణను ఈనాం గ్రామంలో అనే బదులు ఏదైనా గ్రామంలో అనే పదాన్ని ఉంచవలెననే సవరణను అంగీకరించినట్లయితే తప్పకుండా శాశ్వత పరిష్కారం రైతాంగానికి జరుగుతుంది. కోర్టు తగాదా ఆపడం కోసం చట్టంలో ఉన్నటువంటి ప్రధానమైన లోపం తొలగించి 20 సంవత్సరాల తరువాతనైనా రైతులకు రక్షణ కలిగించడంకోసం ఈనాదు ఎస్టేటులుగా పరిగణించబడక హక్కులు లేక శిస్తులు తగ్గించక ఉండే ఈనాం రైతులకు రక్షణ కలిగించడంకోసం రాష్ట్రప్రభుత్వానికి నిజంగా సదుద్దేశ్యం ఉంటే ఈ సవరణను ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్ష, ఈ అమెండుమెంటు చాలా చిన్నదే. కాని యిది చేసేపని యిదివరకు ఎస్టేట్స్ ఎబాలిషను ఆక్టులో మిస్సయి పోయిన భూములకు రక్షణ యివ్వడం. ఇనాములు అన్నంతమాత్రాన యినాం ఫుల్ విలేజ్ అయినట్లయితే యినాం ఎబాలిషన్ క్రింద పోతుందని అనుకొనటానికి వీలులేదు.

కారణం ఏమిటంటే దీనిలో "hamlets and khandrigas in Eyotwari villages' అన్నారు. నేను అనేది ఏమిటంటే క్లారిఫై అయితే బాగుండేది. "declared under the Estates Abolition Act", అని ఇనామ్సుఖండ్రికలు అని రెండు రకాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ లో రెండురకాల భూములున్నాయి. జమిందారీక్రిందఉన్నది, ఎస్టేటు ఆక్టుక్రింద ఉన్నది. ఆర్డినరీ రైత్వారీ ఉంది. ఎస్టేటు ఆక్టుక్రింద ఉన్నటువంటిది ఎబాలిషను ఆక్టు వచ్చేటప్పుడు అనేక మైన తిరుగుకలు పడటం జరిగింది. దానిలో ఒక క్లాజు తీసుకువచ్చినప్పుడు ఒకదానిలో ఎస్కేప్ అవుతూ వచ్చింది: ఎట్లాగు అంటే గ్రామంమొత్తం ఒక నంబరుగా ఉండే ఎస్టేటు అవుతుంది. లేకపోతే వివిధ నంబర్సు ఉంటే ప్రత్యేకం ఏదయినా ఒక 10 ఎకరాలు, 20 ఎకరాలు బ్లాక్ఆఫ్ ది హోల్ ల్యాండ్ 400–500 ఎకరాలు జిల్లాలో వావిళ్ళగ్రామం ఉన్నట్లు–ప్రత్యేకంగా ఇస్తే దీనిక్రిందకిరాదని డెఫినిషను ఇచ్చారు. 3 (2) (డి) ఒక క్లాజు తీసుకువచ్చారు. దానిలో ఒక బ్లాకుగా ఉన్నటువంటి గ్రామంలో ఉండే పొలాలు కూడా 3 (2) (డి) అగ్రహారాలుక్రింద డిక్లేరు చేయాలని. దానిలో యేమి చిక్కు వచ్చిందంటే ఎప్పుడైతే బ్లాకు ఆంటున్నారో బ్లాకు మొత్తం విలేజి అయినప్పటికి ఏరియా అయినప్పటికి ఆ ఏరియాలో మళ్లా యింకొక స్మాల్ యినాంగాని ఏచయినా సెపరేటు డీడ్ ఉంటే ఎస్టేటు కాదు కనుక ఎస్టేటుక్రిందికి రాదని చెప్పారు. అప్పుడు తప్పించుకునిపోయినవి ఏమిటంటే కొన్ని గ్రామాలు మొత్తంగా యిచ్చినవికావు, 10 యకరాలు 15ఎకరాలు 20 యకరాలు ఈనాములు ఉన్నాయి. ఆ గ్రామాలు ఎస్టేటునుంచి ఎబాలిషను డిక్లేరు చేశాడుగాని మైనరు యీనామ్సుక్రింద ట్రీట్ చేశారు. మైనరు ఈనామ్సు ఆక్టక్రింద వస్తుండనే దృక్పధం ఉంది. మైనరు యీనామ్సు ఆక్టు ప్రయోజనం ఏమిటంటే గవర్నమెంటు రైత్వారీగా ఉన్నటువంటి ప్రాంతాలలో యీనామ్సు ఏవయినా వుంటే వాటిని తొలగించటంకోసం ఆ పద్ధతి తీసుకురాబడినది. $\frac{1}{3}$, $\frac{2}{3}$ అనే పద్ధతి వుంది. అది ఎస్టేటు ఎబాలిషను ఆక్టు కాదు. అతనుకనుక జిరాయితీ చేస్తున్నాడని డిక్లేరు అయితే మొత్తం అతనికే వస్తుంది. అయితే అక్కడ కాంపెన్సేషను ఏమి యిస్తారనేది సమస్య. దీనిలో వున్న ప్రత్యేక సమస్య యేమిటంటే చిన్న చిన్న ప్రాంతాలు, గ్రామాలలో కొన్ని ఏరియాస్ ఎస్కేప్ అయినాయి. ఏదో వ్యక్తిగతంగా చెప్పడం కాదుగాని రాజోలు తాలూకాలో ఒక గ్రామం వుంది. దేముడికి యిచ్చిన గ్రామం. దానిలో చిన్న భూములు ఏమీలేవు. బ్లాకు అంతా దేవునికి యివ్వబడినది. అది రామలింగరాజుగారికి 3 (2) (డి) క్రింద సొంత భూమి అయిపోయింది. ఎప్పుడైతే కిళా వెంకటరావుగారు3 (2) (డి) తీసుకువచ్చారో హోల్ బ్లాకుగా వున్నటువంటివాటికి చెల్లిందికాని మరీ చివ్వవి 5 ఎకరాలు, 10 ఎకరాలు ప్రత్యేకంగా సబ్సిడియరీ డీడ్ యీనామగా యిచ్చినామని ఒరిజినలు అతనికి యిచ్చినట్లయితే రెండు పార్టు అవుతాయి కనుక యీ ఏరియాదానిలో చెల్లదని తోసిపారేశారు. ఇప్పుడు తీసుకున్నటువంటి సమస్య అది. అంతకు ముందున్నటువంటి ఎబాలిషను ఆక్టులో డెఫినిషనును క్లీయరుగా అర్థం చేసుకోవాలి. ఆక్టులో పొరపాటులేదు. ఏవయితే ఎస్టేటులాండ్ ఆక్టుక్రింద డిక్లేరు అయినాయో మళ్లా దానితరువాత వచ్చినటునంటి ఎబాలిషను ఆక్టు వుంది. కొన్ని ఎస్కేప్ అయినాయి. 3 (2) (డి) వుండికూడా ఎస్కేప్ అయి మిగిలి వున్నాయి. వాటికోమాత్రం యిది నిర్వచించాలని వుద్దేశ్యము అప్పుడు ఏమవుతుంది?

దీనిక్రింద తీసుకొనిరావడానికి వీలులేదు. ఈ సవరణను ఒప్పుకుంటే గవర్న్మెంటుకు లీగలు చిక్కు రాకుండా ఫైనాన్సుచిక్కు రాకుండా చేస్తుందేమో. వారికి విధిగా పరిహారం కాంపెన్సేషన్ యివ్వాలి. ఎవరి యినాం అయితే తీసుకుంటున్నారో అతనికి కాంపెన్సేషను ఎస్టేటు ఎబాలిషను ఆక్టుక్రింద అయితే కాంపెన్సేషను యివ్వాలికాని యినాం ఎబాలిషను ఆక్టుక్రింగ అయితే అక్కరలేదు. $\frac{1}{3}$, క్లియరెన్సు క్రింద పడ్చేస్తుంది. ప్రభుత్వం దీని అవసరం గుర్తించడం సంతోషకరంగా వున్నది. లీగలు క్విబిలింగు లోయినాం అంటే అబాలిషన్ ఆక్టులో ఎలా వస్తుంది అది కవెర్టుకాదు. యినాం హోల్ విలేజిగా వుంది. ఎబాలిషను ఆక్టుక్రింద డిక్లేరుచేసి పబ్లిషెట్టారు. జిరాయితీ అయిపోయింది. కాని కొన్ని డిక్లేరు కాలేదు. 3 (2) (డి) వల్ల యింకొక చిక్కు వచ్చింది. ఆ చిక్కును పరిష్కారం చేయడానికి గోవిందరావుగారు తెచ్చిన సవరణ బిల్లులో కన్ఫ్యూషను లేదు, యిబ్బంది లేదు ఒకటే పాయింటు. ఏ పద్ధతిలో రైతులకు రక్షణ యిలిగించాలనే విషయంలోనే డిఫరెన్సు ఆఫ్ ఒపీనియన్ వుంది. కాని అవసరం లేదు. ఖండ్రికాస్ యిన్ రైత్వారీ విలేజెస్ అన్నయిపల్ల వచ్చింది. ఆబ్ జక్టన్‌లో యిన్ రైతువారీ విలేజస్ పేరేటు అండర్ ది ఎస్టేటు ఎబాలిషన్ ఆఫెక్ట్ అని క్లియరుగా అర్థం చేసుకుంటే చిక్కులేకుండా పోతుంది.

Sri K. Govinda Rao:—My Bill is quite clear Sir.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఎస్టేటుక్రిందయినాసరే రైత్వారీ ఏరియాలో కాదు. గోవిందరావుగారి సవరణవల్ల కన్ఫ్యూషను ఏమీ లేదు. దానిని అంగీకరిస్తే వాటికి ఎక్సెప్షెండు అవుతుంది. జిరాయితీహక్కు లభిస్తుంది. ఎస్టేటు ఎబాలిషను ఆక్టుప్రకారం ల్యాండ్ ఓనరుకు కాంపెన్సేషను యివ్వవలసి వస్తుంది అది గవర్న్మెంటు ఆలోచించవచ్చు. ఏవిధముగా అనేది చూడవచ్చు. ఏ రక్షణ అయితే ఎస్టేటు అబాలిషను ఆక్టువల్ల తీసుకువచ్చారో దానికోసం అయితే కళా వెంకటరావుగారు 3 (2) (డి) వరకు వెళ్లారో దానిలో ఉన్న లాప్సును పూర్తిచేయడంకోసం తెచ్చిన సవరణ కాబట్టి దీనిని ప్రభుత్వం అంగీకరించాలని కోరుతున్నాను.

శ్రీ కె. రామనాధం (ముదినేపల్లి) :—అధ్యక్ష, ఎస్టేట్స్ ల్యాండ్ యాక్టు ఎమెండింగు బిల్లు గోవిందరావుగారు ప్రవేశపెట్టినదానిని బలపరుస్తూ వారు చెప్పిన విషయాలతో ఏకీభవిస్తున్నాను కళావెంకటరావుగారు ఎస్టేట్స్ ఎబాలిషన్ యాక్టు తెచ్చినప్పుడు ఎస్టేట్స్ ల్యాండ్ యాక్టులో ఎస్టేటుకువున్న డెఫినిషన్‌ను ప్రతిసారి enlarge చేస్తూవచ్చారు. రైతుకూ ప్రభుత్వానికీ మధ్యనున్న దళారులంటారూ లేదు అయి, వారిద్దరిమధ్యా సంబంధం దగ్గరకావాలని ఎస్టేట్స్ ఎబాలిషన్ ఆక్టు పాస్ చేయబడింది కాని దురదృష్టవశాత్తు కొంతమంది జమీందార్లుగా వుండి ఇనాందార్లుగా వుండేవారు దానినుండి తప్పుకోటానికి అవకాశం వుండటంవల్ల ప్రతిసారి ఎమెండ్ చేస్తూ వచ్చారు కాని ఈనాములయాక్టుక్రిందగాని, ఎస్టేట్స్ ఎబాలిషను యాక్టుక్రింద గాని రాకుండా యింకా కండ్రికలుగానూ, ఈనాంగానూ అనేక ఖండాలు రైత్వారీ గ్రామాల్లో వుండటంవల్ల కొంతమంది ఈనాందార్లు జమీందార్లు కొనసాగటం జరుగుతూ వస్తున్నది. అటుపంటప్పుడు రైతును తరతరాలనుండి వ్యవసాయం చేసుకుంటున్న వ్యక్తికికూడా వారి భూములే అనే పుద్దేశం వున్నప్పటికీ కోర్టులో జరిగిన ఆర్డర్యుమెంట్స్ బట్టి ఆర్డర్స్‌బట్టి చట్టంలోని లోపంవల్ల అవి ఎస్టేట్సుగా చలామణి కావటం జరుగు

తున్నది. మా కృష్ణాజిల్లాలోని వజాలిగ్రామంలో ఇలాంటివి వున్నాయి. కోర్టులో ఇనాంలుకావని ఎస్టేట్సు కాదని, ఇవి రైత్వారీ గ్రామాల్లో వున్న ఈనాంలు కావటంవల్ల కండ్రికలు కావటంవల్ల దానిలో రైతుల హక్కులు రావని, ఇనాందార్లకు పట్టాలుపొందే హక్కు వుందని నిర్ణయించటంవల్ల వేలాదిరైతులకు చాలా కష్టం కల్గింది ఇటువంటివి ప్రతి జిల్లాలో ప్రతి గ్రామంలో వున్నాయి. వీటన్నింటిని వీలైనంత త్వరగా ఈ ఎస్టేటు నిర్వచనంలోనికి తీసుకువచ్చి ఆ రైతులందరకు హక్కులు కల్గించవలసిన అవసరం వుంది. ఈనాం గ్రామాలలో వున్న ఈనాములన్నీ ఎస్టేటుగా నిర్వచించబడి ప్రక్కనే వున్న రైత్వారీగ్రామాల్లో వున్న ఈనాంలు రద్దుకాకపోవటం శోచనీయం. రైత్వారీగ్రామాల్లోని ఈనాంలు మిగిలిపోయి, ఎస్టేట్సులో వున్న ఈనాంలు రద్దు అయితే అక్కడవున్న రైతులు వారిప్రక్క రైత్వారీ రైతులుచూసి దుగ్ధపడలేరు. ఎక్కడవున్నా కాని ఈనాం రద్దుచేసి రైతులకు వారి భూమిమీద హక్కు కలుగజేయాలని ప్రభుత్వ ఉద్దేశం. కోర్టులో జరిగిన నిర్ణయాలను దృష్టిలో వుంచుకొని ప్రభుత్వంవారే amend చేసివుంటే బాగుండేది. ఇవాళ గోవిందరావుగారు తీసుకువచ్చిన ఈ amendment ను ప్రభుత్వం మన్నించి యాక్టు కావటానికి సహకరించాలని కోరుతున్నాను. ఎస్టేట్సు ల్యాండ్ యాక్టులోవున్న డెఫినిషన్‌లో ఈనాంలు కండ్రికలు యితర రైత్వారీగ్రామాల్లో వున్న ఈనాంలు కండ్రికలు include అయ్యేట్లు చేస్తే ఆ relief రైత్వారీ గ్రామాల్లో వున్న ఈనాం రైతులకు కలుగుతుంది కనుక ప్రభుత్వం వీన్ని పట్టుకుని దీనికి సంబంధించిన ఇతర acts లో కూడా ఎమెండ్‌మెంట్సు తీసుకురావాలని కోరుతూ ఈ బిలును బలపరుస్తాను.

Sri A. Madhava Rao: Sir, there is only one point which Mr. Govinda Rao wants to stress and it is this. Under the Madras Land Tenure, inams are divided into major and minor inams. A major inam is a grant of the whole village or more than a village, while a minor inam is a grant of part of a village. A Khandriga is a small hamlet consisting of a block of land granted as inam, but much larger than an ordinary inam. So, it has been defined as Khandriga or hamlet and that has not come within the purview of the Madras Estates Abolition Act or Inam Abolition Act.

Now, the difficulty is this. Under Sec. 3 (2) (d) as is now amended, it is 'any inam village or any hamlet or khandriga in a inam village of which grants as inam has been made, confirmed or recognized by the Government not withstanding that subsequent to the grant of such a village, hamlet or khandriga has been partitioned among grantees or successors in title of the grantees or grantee. Here, the High Court decisions are to the effect that in as much as the word used is 'inam village' in the definition, and it has also been stated now it should not affect the main definition or the real purpose. That is to say, such of those hamlets or khandrigas that are found in an inam village alone are affected or come within the purview of this definition. Now, the point would be, inasmuch as the Inam Abolition Act is not applicable, and inasmuch as it will not come within the definition of 'estate', therefore we are having 'sikhandi' which does not come within the purview of anything. Therefore, the point is how best to bring the ryotwari system, that is by amending the

definition of 'estate'. And by removing the words 'inam village' and inserting 'inam' only, I do not think it is going to affect the definition of 'estate'. Now, we are aware of the amendment to the Constitution also where the word 'estate' is mentioned. That means, any 'estate' can be defined by the legislature in any manner the Legislature likes. By doing so, if it comes within the purview of this Estates Abolition Act, it is made applicable and all the consequences or benefits that accrue to the occupancy ryots will automatically follow. Therefore, by amending this definition, it is not going to affect the interests of Government, but for the fact, perhaps they have to pay compensation. As a matter of fact. as it comes under abolition, small payment of compensation is not going to affect it.

Sri G. Siviah :—Sir, the matter is important.....

Sri P. V. Narasimha Rao ;—I just want one small elucidation from the galiaxy of lawyers we have on the other side. When they call it 'any village' will it not go beyond the purview of the Estates Land Act ?

Sri A. Madhava Rao :–Perhaps, what the hon. Minister means is that in as much as it is the Estates Land Act made applicable in regard to estates, therefore will it not go within the purview of the Estates Land Act and will it not be extended to Government villages also. That is not what is contemplated. What Mr. Govinda Rao is saying is this. So far as the Estates Land and the Estates Abolition Act are concerned, you have taken out all the estates ; likewise, under the Inam Abolition Act you have taken out all inams ; therefore, what is left is khandriga or hamlet. If these also are included in the definition of 'estate', it is not going to affect the definition and it will not go out of the purview of the Estates Land Act. Therefore, what the hon. Minister means is that by carrying out the amendment to the definition 'in any village' it will go out of the purview of the Estates Land Act. It will not go beyond the perview of the Estates Land Act and it is not going to affect it. There is no impediment as such.

శ్రీ కె. గోవిందరావు :–ఇప్పుడు వారు చెప్పినదానికి any village అని అంటే దాని వెనుకా ముందూ మనం చూడకుండా అది ఒక్కటే చెప్తే దీనికి అర్థం వీళ్తుంది అనుకుంటే చెప్పవచ్చు. What we are now saying is "any hamlet or khndriga in an inam village" with this amendment, it will read 'any hamlet or khandriga in any village of which grant of an inam has been made, confirmed or recognized by Government.." అందుచేత ఏదైతే inam confirm అయి, recognise అయి వున్నదో అటువంటివాటికే....

శ్రీ పి. వి, నరసింహారావు :—అదేనండి, నేనదేది. This can be in a ryotwari village also.

శ్రీ కె. గోవిందరావు :–అదే యిప్పుడు నేను చెప్పేది. ryotwari village లో వున్నటువంటి ఒక hamlet కాని, కండ్రికగాని అవి inam గా confirm అయివుంటే, recognise అయివుంటే వాటికి ఈ బిల్లు వర్తిస్తుంది. కాని యిప్పుడు మంత్రిగారు దీనిలో confuse అవుతున్నారండి. ఇక్కడ దీనిని సరిగా అర్థం చేసుకోవడం లేదండి. Ryotwari village లో వున్నటువంటి.....

Sri P. V. Narasimha Rao :—Exactly that is the point. If it covers a ryotwari village, it goes beyond the purview of the Estates Land Act Estate Abolition Act ని కాని, Estate Land Act ని కాని దీని purview లోనికి తీసుకురావడానికి అవకాశం లేదు. Grant of an inam can be made, confirmed or recognized in a purely ryotwari village also. Therefore, the amendment would cover it and it would go beyond the purview of the Estates Land Act.

శ్రీ కోన ప్రభాకరరావు (బాపట్ల) :—ఇప్పుడు వచ్చిన confusion గురించి వానిలాల గోపాలకృష్ణయ్యగారు కూడా, యిలాగే ఒక confusion వస్తున్నది, clarify చేయడం అవసరమేమోనని సూచించారు. వీటిలో original గా ryotwari village గా వున్నవీ వున్నాయి, Estates Abolition Act క్రింద abolish అయి ryotwari inam village అయినవీ వున్నాయి. ఈ రెండింటికీ distinction చేయకపోతే ఈ trouble వస్తుంది అని Minister గారు చెప్పేది.

Sri G. Sivaiah :—Sir, the hon. Minister is exceptionally right in raising certain doubts in this matter. When this Act was introduced, this was purely meant for inam villages at that time. By adding this amendment, 'in any village', it is likely to lead to a slight change also. Therefore, in this matter when this has not been changed as inam village, the villages that have been left over in the private estates continue to suffer. Therefore, if it is suitably changed as 'in any village other than Government revenue villages', there will be no confusion. That can be accepted by the Government because we are not asking for revenue villages which were in existence on that date.

శ్రీ కె. గోవిందరావు :—అసలు ryotwari villages లో ఏవైతే inam లుగా దఖలు పడి వున్నాయో, కండ్రిగలు, hamlets ఏవైతే దఖలు వున్నాయో అవి ఇంతకుముందు ఈ estate యొక్క definition యొక్క scope లోకి రాలేదు. కాబట్టి వాటిని include చేయడానికి, ryotwari villages లో వున్నటువంటి hamlets an khandrigas కోసం ఈ బిల్లు ఉద్దేశింపబడినది కాని, యింకొకదాని కోసం కాదు. వాటిని కూడా యిందులోకి తీసుకురావడం కోసం ఏ పద్ధతిలో చేస్తే మంచిది అని చెప్పాము. ఇంకేదైనా మంచిది వుంటే చెప్పండి.

శ్రీ పి. వి. నరసింహారావు :—నేనూ అదే చెప్తున్నాను. Sir, there is no difference of opinion so far as the purpose is concerned. But, I would like to submit that the Estates Land Act is not the proper legislation for amendment for that purpose, because the subject-matter is inam. Therefore, it rightly falls under the Inam Abolition Act and not in this act. And if we accept the amendment now proposed by Sri K. Govinda Rao, naturally it will go beyond the basic scope of the Estates Land Act and it will go into ryotwari villages, i.e. villages which have subsequently become ryotwari on account of abolition. కనుకనే దీని scope చాలా దూరం పోతున్నది. ఆయన వారు any village అంటున్నారు. Any village దగ్గర కూడ మళ్ళీ వేరే amendment చేయ వలసి వుంటుంది. ఇప్పుడు గోపాలకృష్ణయ్యగారు ఏమంటున్నారు, Statement of

objects and reasons లో మార్చితే చాలన్నారు. అది చాలదు. వారు "any village" అన్నచోట మళ్లీ మార్చవలసి వస్తుంది. వాళ్లు ఎన్ని మార్పులు తెస్తారో, ఏమేమి మార్పులు తెస్తారో మాకు తెలియదు. ఇపన్నీ ఏదో యిప్పుడు చర్చిస్తున్నాము అంతే. వారు చర్చిస్తున్నారు, ఉపన్యాసాలిస్తున్నారు, అదంతా వున్నదే. కాని final గా నేను వారికి చెప్పదలచినదేమంటే, ఉద్దేశ్యాన్ని గురించి యిప్పుడు ఎవరికీ అభిప్రాయ బేధాలు లేవు. ప్రభుత్వం ఏ చట్టంలో ఈ సవరణను తీసుకువస్తే ఈ ఉద్దేశ్యం నెరవేరుతుందని అనుకుంటున్నదో ఆ సవరణ బిల్లు కూడా పూర్తిగా తయారై వున్నది. Cabinet నిర్ణయం తీసుకున్నది. Law Department నుంచి బిల్లు తయారై వచ్చింది. ఇదొక్కటే కాకుండా ఇతర విషయాలతో కూడుకున్నటువంటి సవరణ బిల్లు అది. కాబట్టి ఆ బిల్లు యిప్పుడు వెంటనే ప్రవేశపెట్టే అవకాశం ఈ session లో లేకున్నాకాని, అతి త్వరలో దాని ప్రవేశపెట్టె అవకాశాలు నాకు కన్పిస్తూ వున్నాయి. ఇదివరకు రాజుగారు చెప్పినప్పటిదానికన్నీ, యిప్పటికన్నీ కొంత progress జరిగిందని చెప్పి మనవిచేస్తున్నాను. నేను file చూడ్డంమూలాన తెలుస్తున్నది. కనుక ఈ చిక్కులన్నీ యిప్పుడు తెచ్చిపెట్టుకునే దానికన్న ప్రభుత్వం ఆ బిల్లు యింతకన్న Comprehensive గా వుంటుంది. అందులోనూ ఈ ఉద్దేశ్యం కూడా నెరవేరేటటువంటి బిల్లు. దానిని ప్రభుత్వం తెస్తున్నది కనుక దీనిని వారు press చేయకపోతే బాగుంటుందని నేను మనవిచేస్తున్నాను.

శ్రీ కె. గోవిందరావు :—ఇప్పుడు వారి ఉద్దేశ్యం అర్థమవుతున్నది. Andhra Inams Abolition Act ను తీసుకువస్తే ఈ డబ్బు సమస్య పోతుంది, అంటే ఈ $\frac{1}{8}$, $\frac{1}{4}$ అనే సమస్య వస్తుందనేటటువంటి ఉద్దేశ్యంతో బహుశా వారు ఈ objection కూడా పెట్టారేమోనని అనుకుంటాను. నిజంగా మాత్రం వారు మొదట చెప్పినటువంటి భాగంలో "In any village" అని అన్నందువల్ల ryotwari villages cover అయినంత మాత్రాన estate definition ను antidate చేయడానికి, ఈనాంల విషయంలో, ఈ Particular Category of Inams విషయంలో Khandrigas and hamlets విషయంలో తీసుకురావడానికి వీలు లేదనేది మాత్రం రిస్కే. కాబట్టి దాని విషయంలో నేను కూడా కొంత legal advice తీసుకున్నాను.

శ్రీ పి. వి. నరసింహారావు :—ఇదేమీ మేము కాదనలేదండి కాని వారు తెచ్చినటువంటి సవరణను మళ్లీ సవరించుకుంటే వారి ఉద్దేశ్యాన్ని యిందులోకి తీసుకురావచ్చు. కాని యిప్పుడు వున్నటువంటి form లో మాత్రం ఇమడదు. It will go beyond the basic purview of the Estates Land Act and therefore it cannot be accepted.

శ్రీ కె. గోవిందరావు :—ఇప్పుడు ఈ Estates Land Act ను సవరణ చేయడానికి ఈ Estates Land Act లో వున్నటువంటి estate యొక్క definition లోకి ఏ రకంగా దీనిని తీసుకురావాలనేది మంత్రిగారు చెప్తే మాకేమీ అభ్యంతరం లేదు, మీరు చెప్పినట్లుగా we are not legal experts here మేము

laymen. అందుచేతనే మాకేమీ అభ్యంతరం లేదు. కాని అందుకోసం ఈ form కాకపోతే యింకొక form ఆలోచించండి. మాకేమీ అభ్యంతరం లేదు. తరువాత ఏదో ఒక బిల్లు తయారైంది అంటున్నారు. ఆ బిల్లు ఎప్పుడు వస్తుంది అనేటటు వంటిది ఒక పెద్ద సమస్య అయిపోతుంది. ఈ సమస్య ఎదేళ్లుగా వున్నది. అందుచేత మీరు దయచేసి categorical assurance next Session లోనైనా_before we begin the Budget Session_దీనిని తప్పకుండా తీసుకువస్తామనే హామీ యిస్తే దీనిని press చేయమండి.

Sri P. V. Narasimha Rao :—Very unfortunately Revenue Minister is not present and I am not in a position to give a categorical assurance. But, I would like to say, with a full sense of responsibility, that such a bill is under preparation, and I may take the House into confidence and say that it will be brought at the earliest; the Bill is now ready; it is not for this purpose alone; it has been drafted for several other purposes including the purpose for which this Bill has come. Therefore, I do not see any difficulty in bringing the Bill at the earliest available opportunity. Therefore, with this assurance I would request Mr. Govinda Rao not to press the Bill.

Sri G. Sivayya :—They say, 'for the present it is not possible; In the budget session, we cannot bring'.

Sri P. V. Narasimha Rao :—In the budget session we can take up legislation work

Sri G Sivaiah :—In view of the urgency, it can be done through an ordinance.

Sri P. V. Narasimha Rao :—There is no need for an Ordinance Sir. Just for ordinance, we have to prorogue the House; that will not be needed; it is only a question of a couple of months, and I am sure all steps will be taken to expedite the Bill.

శ్రీ కె. గోవిందరావు :—నా అభిప్రాయమేమిటంటే రెవెన్యూ మంత్రిగారు వుంటే categorical గా assurance యిచ్చి వుంటే చాలా బాగుండేది. అనుకోండి, వారులేరు. కాబట్టి దీనిని ప్రస్తుతానికి defer చేసుకొంటే తరువాత తీసుకు వస్తామని వారు assurance యిస్తే withdraw చేసుకుంటాము. మాకేమీ అభ్యంతరం లేదు. ఎట్లానైనా Government చేత చేయించాలనే ఉద్దేశ్యంతో, ప్రభుత్వం యొక్క attention draw చేయడం కోసమే దీనిని మేము తీసుకురావడం జరిగింది తప్ప యింకొకటేమీలేదు. దీనిని ప్రస్తుతానికి defer చేసి it can be considered later, మాకేమీ అభ్యంతరంలేదు.

Mr. Deputy Speaker :—Then, leave of the House may be necessary.

Sri P. V Narasimha Rao :—I have no objection Sir, I leave it to the House.

Sri K. Govinda Rao :—Sir, Further consideration may be deferred.

Mr. Deputy Speaker :—The question is ;

" That further consideration of the Bill may be deferred. "

The motion was adopted.

శ్రీ బి. నిరంజనరావు:— అధ్యక్ష. ఈ బిల్లు వెనుక బి. వి. చౌదరి, Member, Legislative Assembly అని పడింది. వారు మెంబరు ఎప్పుడయారండి?

BUSINESS OF THE HOUSE

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— దీని తరువాత బిల్లు నాది, ధర్మపాల్ బిల్లు రావలసియున్నది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—ఆయన లేడు ఇక్కడ.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—నేను స్పీకరుకు లెటరు వ్రాశాను, ఈ పాయింటు రెయిజ్ చేస్తానని. ఎందుకంటే, గవర్నరుగారి రెకమెండేషను కావాలి అనే అభిప్రాయంతోటి అది డెఫర్ అవుతూ వచ్చింది అని నాకు సెక్రటేరియట్ వ్రాసింది. కాని, గవర్నరుగారి రెకమెండేషన్ ఏ స్టేజిలో వస్తుందంటే కన్సిడరేషన్ అయిపోయి ఆ తరువాత క్లాజువారి చర్చ వచ్చినప్పుడు వస్తుంది, ఒకసారి త్రివేదిగారు గవర్నరుగా ఉండగా మేము ఒకసారి క్లారిఫికేషన్ అడగాము, అప్పుడు క్లారిఫికేషన్ ఇచ్చారు. మనీ బిల్లు అయితే అసలు లీవ్ ఆఫ్ ది హౌసుకు రాదని. ఫైనాన్షియల్ బిల్లు అయితే లీవ్ అఫ్ ది హౌసుకు అభ్యంతరం లేదు. కన్సిడరేషన్స్ స్టేజ్‌కు అభ్యంతరం లేదు. కాని పాసింగ్ ఆఫ్ ది బిల్‌కు మాత్రం అభ్యంతరం అని చెప్పారు. అదంతా ప్రొసీడింగ్సులో వున్నది. అది మేము వెతుకుతున్నాము. అందువల్ల ధర్మపాల్ బిల్లు న్యాయంగా చర్చకు రావాలి. ఫైనాన్సియల్ ఇంప్లికేషన్సు వచ్చినప్పుడు ఆ క్లాజస్ అపివేయవచ్చు కావాలంటే.

మిస్టర్ డిప్యూటీస్పీకర్ :— నో, నో, ఫైనాన్షియల్ కమిట్ మెంట్సు ఏ బిల్లులో ఉంటే కూడా ప్రత్యేకంగా ఆ క్లాజస్ చేయడానికి వీలు లేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—లేదండి. నేను అందుకోసమే ఆ లెటరు కొరకు వెతుకుతున్నాను. అది చూపించమన్నారు. చూపించడానికి తయారుగా ఉన్నాను. 56 లో వ్రాసినటువంటి లెటరు అది. అది ప్రొసీడింగ్సులో ఉంది. అది వెతుకుతున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—ఇంతకుముందు కూడా ఇట్లాగే డిస్కషన్ వస్తే the Bill as a whole we have to take and not as a....

Sri Vavilala Gopalakrishnaiah :—No, Sir, I will give a letter written by the Governor.

Mr. Deputy Speaker : You may raise it next time when you have material with you. This time he has not given his consent.

Sri Vavilala Gopalakrishnayya :—It is not the question of consent, Sir.

Mr. Deputy Speaker :—"Please refer to the letter cited and I am to inform that on the advice of the Governor the Government

have decided to withhold his recommendation for the consideration of the A dhra Pradesh Dharma Pal Bill, 1968, by the State Legislature, given notice of by Sri Vavilala Gopalakrishnayya ...

Sri Vavilala Gopalakrishnayya :—What I say is this: He has no right to withhold consideration; he has got a right to withhold the passing of the Bill.

Mr. Deputy Speaker :—Why not we discuss this in the Chamber.

Sri Vavilala Gopalakrishnayya :- I want to categorically state that the Governor has no right to withhold the Bill for consideration.

Mr. Deputy Speaker :—So, it is better we do not discuss this now. Let us now proceed to the next item.

NON-OFFICIAL RESOLUTION

re : ISSUE OF 'PROPERTY BOOKS' TO PATTADARS.

Sri D. Venkatesam :—Sir, I beg to move:

"This Assembly recommends to the Government to issue "property books" to the pattadars in the State, containing the name of the Pattadar, patta and survey numbers of the land, its classification, extent, land revenue, market value, map of the field, and with a separate column to indicate the hypothication."

Mr. Deputy Speaker :—Resolution moved.

శ్రీ డి. వెంకటేశం :—అధ్యక్షి, ప్రస్తుతం ఈ రైతులకు ఎటువంటి భోగట్టా లేనందువల్ల ఎన్ని యాతి బాధలకు గురిఅవుతున్నారో ప్రభుత్వానికి మీ ద్వారా తెలియ జేస్తున్నాను. ఈ పేద రైతాంగానికి వారికి ఉన్నటువంటి ఆస్తుల వివరాలు తెలియ నందున వారిని ఈ గ్రామ కరణాలు, మునసబులు లెక్క-లేనటువంటి యాతి బాధలకు గురిచెస్తున్నటువంటి విషయము ప్రభుత్వ దృష్టికి పదే పదే తీసుకువచ్చారు. రైతుల పద్ద ఈ వివరాలు లేనందువల్ల ప్రతి రైతుకూడా ఏ అప్పు కావాలన్నాగాని ఈ గ్రామ మునసబు, కరణాలయొక్క- దయాదాక్షిణ్యాలకు ఎప్పుడూ గురికావలసి వస్తున్నది. అంతేకాకుండా రైతులు ఏ సాల్వెన్సీ సర్టిఫికెటు కావాలన్నా లేక ఎక్కంబ్రెన్సస్ సర్టిఫికెటు కావాలన్నా ప్రతి ఒక తూరి ఆ గ్రామ మునసబుల దగ్గరికి, రెవెన్యూ ఇన్ స్పెక్టరు దగ్గరికి, తాశీల్దారు దగ్గరికి వెళ్ళి రోజుల తరబడి ఆ సర్టిఫికెట్ను కోసం వాళ్ళ కాచుకోవలసిన అవసరం ఏర్పడుతున్నది. ప్రస్తుతం ప్రభుత్వ విధానంలో బస్సులు, లారీలు ఉన్నాయి. వాటికి ఒక రిజిస్ట్రేషన్ సర్టిఫికెటు ఇస్తారు. దాని ద్వారా దానియొక్క వివరాలన్నీ బస్సుయజమానులకు తెలుస్తాయి. ఆవన్నీ అందులో ఉంటాయి కాబట్టి ఎప్పుడు డబ్బు అవసరం వచ్చినా, ఎవరి దగ్గర అయినా దానివి వారు తాకట్టు పెట్టి డబ్బు తీసుకోడానికి వారికి అవకాశం ఏర్పడుతుంది. అదేవిధంగా ఒక రైతుయొక్క- భూమి వివరాలు, ఆతనికి ఉన్నటువంటి భూమి ఎంత, ఆస్తి ఎంత, దాని పరిరక్షణ యేమిటి, దాని నంబరు యేమిటి, దానికి ప్రభుత్వము నిర్ణయించిన ధర ఎంత, ఈ వివరాలన్నీ అతనియొక్క- పుస్తకములో ఉన్నట్లయితే, తన ఆస్తిని ఎవరి

కైనా తారట్టు పెట్టినాగాని లేక ఎవరికైనా అమ్మకము చేసినాగాని, ఆ ట్రాన్స్‌ఫర్స్ వగైరాలు ఆ పుస్తకములోనే ఉండేటట్లు ఏర్పాటుచేస్తే, తప్పు లేకుండా ఆ రైతుకు తగినటువంటి గట్టి భద్రతలు ఏర్పడుతాయి. ఇదే రీతిగా గత బడ్జెటు సమావేశములో దీనిని గురించి ప్రస్తావించాము. ప్రస్తుతానికి ఆరు తాలూకాలలో ఈ పాస్ బుక్కులు ప్రవేశపెడతామని కోఆపరేటివ్ రిజిస్ట్రారుగారు హామీకూడా ఇచ్చారు. కాని ఇంతవరకు అటువంటి పద్ధతి ఎక్కడగాని పెట్టినట్లులేదు. నేను ప్రత్యేకంగా ఈ గౌరవసభ్యులను కోరడం ఏమిటంటే, ఈ రైతులకు కావలసినటువంటి వివరాలతో, అతనియొక్క ఆస్తి వివరాలతో పుస్తకాలు తయారుచేసి ప్రభుత్వం దానిని మంజూరు చేసినట్లయితే ఆ రైతు సకాలములో ల్యాండ్ మార్ట్‌గేజ్ బ్యాంక్ ద్వారాగాని లేక రెవెన్యూ లోన్ కావాలన్నాగాని, లేక ఎన్కంబ్రెన్సెస్ సర్టిఫికెటు గాని సాల్వెన్సీ సర్టిఫికెటు గాని కావాలన్నా ఈ ఈతి బాధలకు గురికావలసిన పరిస్థితి ఉండదు. అతను పెనుపెంటనే తీసుకొనే అవకాశము ఏర్పడుతుంది. కాబట్టి గౌరవ సభ్యులందరికీకూడా నేను సవినయంగా మనవిచేసేది ఏమిటంటే ఈ రెజల్యూషన్‌ను అందరూ బలపరుస్తూ ప్రభుత్వము దీనిని మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. గోవిందరావు :—అధ్యక్ష, శ్రీ వెంకటేశంగారు move చేసినటువంటి resolution నేను సంపూర్ణంగా బలపరుస్తున్నాను. ఇంతకు ముందు, దుసరందరకు తెలుసును; మన రాష్ట్రములో ఉన్నటువంటి పట్టాదార్లందరికి తప్పు ఆస్తుల గురించి వివరాలతో పట్టాదార్ల pass books యివ్వాలనేటటువంటి ఒక గుడి resolution మనము లోగడ చేసుకొన్నాము. దానిని ఇంకా కొంచెము అభివృద్ధి చేస్తూ మొత్తము వివరాలతో సమగ్రమైన సమాచారం అంతా అందులో ఉండాలనేటటువంటి ఈ తీర్మానాన్ని తప్పకుండా నూటికి నూరుపాళ్లు బలపరుస్తున్నాను. ఇంతకు ముందు, ప్రభుత్వము, ప్రత్యేకంగా వి బి. రాజుగారు పట్టాదార్ల pass books పద్ధతిని ప్రవేశపెడతామని అనేక హామీలు యిచ్చారు. కాని, ఇంతవరకు ఆటువంటిది ఎక్కడకూడా, తెలంగాణా విషయము నాకు తెలియదు గాని, ఆంధ్ర area లో ఎక్కడకూడా జరగలేదు. ముఖ్యంగా మా ప్రాంతములో చూచుకొంటే, ఏ ఒక్క రైతుకు పట్టాదారు pass book అందజేయండలేదు. మొదట ఏమన్నారంటే ఒక రకమైన form తయారుచేశాము. దానిలో 16, 17 columns పెట్టి అని అన్నారు. ఆ తరువాత అందులో కొన్ని పొరబాట్లు ఉన్నాయని withdraw చేశారు. కొన్నిచోట్ల రూపాయలకూడా వసూలుచేశారు, చేసిన తరువాత ఆ form కూడా తీసివేసినారు. మొత్తంమీద, తరువాత ఏమి జరిగిందో తెలియదుగాని, ఈవేళ ఉన్నటువంటి పరిస్థితి ఏమిటంటే మా ప్రాంతములో రైతాంగానికి తన భూమి ఎంత ఉన్నది. ఎంత పల్లము ఎంత మెట్ట, ఎంత విస్తీర్ణము, ఎంత శిస్తు చెల్లించాలి అనేటటువంటి వివరాలు ఏ మాత్రం కూడా తెలియనటువంటి పరిస్థితిలో, ముఖ్యంగా Estate ప్రాంతమైనటువంటి మా విశాఖపట్నం ప్రాంతం ఉన్నదని మనవిచేస్తున్నాను. మాకు లోగడ survey settlement జరిగినటువంటి సంగతి తెలుసు. ఈ సర్వే సెటిల్ మెంటులో అనేకమైన పొరపాట్లు దొర్లినాయి, పొరపాట్లు దొర్లడంవలన, ఆ వచ్చినటువంటి గ్రామాలలో కూడా ఈ రోజు ఉన్నటువంటి record అంతాకూడా చాలా గందరగోళమైన పరిస్థితిలో

పడిపోయింది. దానిని rectify చేయమని దానికి సరియైనటువంటి record మీరు తయారు చేయకపోతే రైతులు ఎంత land revenue చెల్లించాలి అనేది అసలు అర్థంకానటువంటి పరిస్థితిలో పడిపోయి చికాకులో పడిపోతున్నారు. కొన్నిచోట్ల ఇపుడు జరుగుతున్నది ఏమిటంటే—గ్రామాధికారులు శిస్తులు వసూలు చేస్తున్నారు. వసూలు చేయకపోవటం అన్నది లేదు. అయితే ఎంత వసూళ్ళు చేస్తున్నారో, వారికి తాను ఎంత చెల్లించుకోవాలో, తాను ఎంత బాకీ ఉన్నాడో—రైతులకు తెలియటం లేదు మునకపాక అనే గ్రామంలో రైతుంకెవరికీ శిస్తు చెల్లించటానికి అభ్యంతరం లేదు. కాని ఐదారు సంవత్సరాలనుండి వారివద్దర శిస్తు వసూలుచేయటం లేదు. ఎంత శిస్తు మేము చెల్లించాలో మాకు చెప్పండి, మేము కట్టటానికి సిద్ధంగా ఉన్నాము అని ఆ రైతులు అంటూంటే - దానికి సంబంధించిన లెక్కలు లేవు. ఒక గందరగోళ పరిస్థితి ఉంది. లాండ్ రెవిన్యూ వసూలు చేయవలసినటువంటి అవసరం ఉన్నటువంటి గవర్నమెంట్ సరైన రికార్డు తయారు చేయటానికి—దీనిపైన ఎందుకు శ్రద్ధ తీసుకోవటంలేదో తెలియటం లేదు. సరిఅయిన రికార్డులు తయారు చేయకపోతే లాభం లేదు. ఇంతకు ముందు తయారైన సర్వే రికార్డును కరెక్టు చేయాలి. అదిచేస్తే తప్ప. యీ పట్టాదార్లకు పాస్‌బుక్స్ ఇవ్వటానికి వీలులేదు. జాయింట్ పట్టాల విభజనకు ఒక చట్టం చేశాం అయితే ఇపుడు జాయింట్ పట్టాల విభజన ఎంతవరకు సాగుతున్నది అన్నది ఆలోచించాలి. జాయింటు పట్టాల విభజన క్రమంగా జరిగితే ప్రతి రైతుకు ఎవరెవరికి ఏ ఆసామికి ఎంత విస్తీర్ణం భూమి ఉన్నది అన్నది తెలుసుకొనటానికి వీలవుతుంది. అంతేకాదు; ఆ రైతు లాండ్ మార్ట్‌గేజ్ బ్యాంకులో పరపతి సంపాదించుకోటానికి లేక, తన భూమి అమ్ముకోటానికి కాని యీ జాయింటు పట్టాల విభజన జరగటం చాలా అవసరము. జాయింటు పట్టాల విభజన—మంచి చట్టమే తీసుకువచ్చారు. అయితే దీనిని అమలుజరిపితే బాగుంటుంది; అనే ఉద్దేశ్యంతో అది బలపర్చము. కాని ఇపుడు జరుగుతున్నటువంటి పరిస్థితులలో—యీ జాయింటు పట్టాల విభజన చట్టాన్ని అమలు జరపాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉన్నదా అని మాకు అనుమానం కలుగుతున్నది. ప్రభుత్వం వేసిన స్టాఫ్‌ను క్రమంగా—పంచపాండవుల మంచం కోళ్ళవలె—ఆ పరిస్థితికి దించుతున్నారు. ఇపుడు మా జిల్లా మొత్తానికి 5 గురు పనిచేస్తున్నారు. ఇవాళ అక్కడ ఉన్న మొత్తం జాయింటు పట్టాల విభజన కార్యక్రమం ప్రారంభించాలి. దానికి ఎడ్వాన్సుగా కంట్రిబ్యూషన్ కావాలని ఇంకొక సవరణ చట్టం చేశాము. పోనీ అడ్వాన్సుగా అయినా మేము ఇచ్చుకోటానికి అభ్యంతరం లేదని దానినికూడ అంగీకరించాము. ఇంతచేసిన తర్వాత, ఒక డివిజన్‌లో ఒక తహశీల్‌దారును ఇద్దరు ముగ్గురు సర్వేయర్స్‌ను పెడితే, ఇక ఎన్ని సంవత్సరాలకు యీ భూగోళమంతా వారు పూర్తి చేస్తారు? ఎప్పటికి యీ జాయింటు పట్టాల విభజన కార్యక్రమం పూర్తవుతుంది? ఈ విషయంలో ప్రభుత్వానికి ఏమైనా సీరియస్‌నెస్ ఉన్నదా?—అనే అనుమానం ఇవాళ జరుగుతున్న పరిస్థితులు చూసినపుడు సహజంగా కలుగుతున్నది. "రైతులు ముందుగా అడ్వాన్సెస్ ఇవ్వటంలేదు; సబ్‌డివిజన్ ఫీజు ముందుగా చెల్లించటంలేదు. 3 రూ; 4 రూ; అడిగాము; వారు చెల్లించటం లేదు; కాబట్టి ఇదంతా మనం ఎందుకు మోయటం" అనే పద్ధతిలో ప్రభుత్వంవారు

ఆలోచిస్తున్నారేమోనని నాకు అనుమానం. ఇది ఎప్పటికైనా జరుగవలసిన పని. ఈ పని జరగకపోతే గవర్నమెంటుకు సరిగా రెవిన్యూ రాదని చెబుతున్నాను. రైతు తను చెల్లించిన డబ్బు గవర్నమెంటు ట్రెజరీలో రెమిటు అయినదో లేదో, ఇపుడు రైతుకు తెలియటం లేదు. మా ప్రాంతంలో రైతులు 50 రూ.లు ఇస్తే అందులో 25 రూ.లు రెమిటు అవుతుంది. 25 రూ.లు రెమిటు కావటంలేదు. అంటే, సగానికి సగం లాండ్ రెవిన్యూ గవర్నమెంటుకు రెమిటు కాకుండా ఉన్న పరిస్థితులు ఉన్నవి అంటే... అటు రైతులకుగాని, ఇటు గవర్నమెంటుకుగాని ఇది చాలా అత్యవసరమైనటువంటిడి, తప్పకుండా చేయవలసినటువంటిది అని మనవి చేస్తున్నాను. వేసిన కొద్ది స్టాఫ్‌కూడ ఏ రకమైన పరిస్థితిలో పనిచేస్తున్నారో తమకు తెలిపితే గవర్నమెంటు యొక్క సీరియస్‌నెస్ ఎంత ఉన్నదో అర్థం అవుతుంది. మా ప్రాంతంలో సర్వేయర్స్ వస్తున్నారు. మా ప్రాంతంలో మేము బలవంతంచేసి ''అయ్యా — మేము డబ్బు ఇస్తామని'' చెప్పి తీసుకువెళ్ళి చేయిస్తున్నాము. అయితే ఆ సర్వేయర్స్‌కు ప్రభుత్వం సంవత్సరంన్నర నుండి టి. ఎ. ఇవ్వటంలేదు. మా ప్రాంతంలో సామాన్యమైన వ్యవసాయ కూలీకి రోజుకు 3 రూపాయిలు దొరుకుతుంది. ఆ సర్వేయర్స్‌కు సంవత్సరంన్నర నుండి టి. ఎ. ఇవ్వకపోతే వారు ఏ రకంగా తిరుగుతారు ? వారు ఎట్లా పనిచేస్తారు ? అసలు వారు పనిచేయాలనే ఉద్దేశ్యం మీకు ఉన్నదా ? వారిని తీసివేయదలచుకొంటే — మొత్తం తీసి పారేస్తే దానికి ఏమి జరిగితే అది జరుగుతుంది. అంతేకాని, వారిని పెట్టి, పనిచేయమని చెప్పి — ఇది అత్యవసరమని ప్రభుత్వం భావించినపుడు తగినంత స్టాఫ్‌ను వేయాలి; వారికి కావలసిన టి. ఎ ఇవ్వాలి. మెజర్‌మెంట్ అలవెన్సు అని ఒకటి ఉంటుంది. ఈ చేలన్నీ కొలత వేయటం కోసం కూలీలను తీసుకువెడతారు. వారికి రోజుకు 2, 3 కూలీ ఇస్తేగాని వారు చేయరు. ఆ మెజర్‌మెంట్ అలవెన్సు కూడ గవర్నమెంటు ఇవ్వటంలేదు. గవర్నమెంట్ మెజర్‌మెంట్ అలవెన్సు ఇవ్వకపోతే మేము రైతులము పూనుకొని వారికి ఇచ్చుకొనే పరిస్థితిలోకి వచ్చిందంటే — యీ విషయంలో ప్రభుత్వానికి ఏమైనా సీరియస్‌నెస్ ఉన్నదా లేదా అనే అనుమానం కలుగుతున్నది. ప్రభుత్వం అక్కడ పనిచేస్తున్నటువంటి సర్వేయర్స్‌ను ఎందుకూ పనికిరానివాళ్లుగా భావిస్తే ఎట్లా ? ఒక రోజున మా ప్రాంతంలో సర్వే చేస్తున్న ఒకరికి డబ్బు లేకపోతే తిండికి కష్టమయితే. నా జేబులోంచి 5 రూ. ఇవ్వవలసిన పరిస్థితిలోకి వారిని ప్రభుత్వం పెట్టింది. చేయదలచుకొంటే — సీరియస్‌గా దానిని చేయండి. అయితే విలేజ్ కరణాలకు సర్వేట్రయినింగ్ ఉన్నది; వారు చేస్తారులెండి. వీరు అక్కరలేదు అని ఒక వాదన యీ మధ్య ప్రారంభమైనది. అది కూడ సరైనటువంటిది కాదు. అక్కడకు వెళ్లిన తర్వాత కోరిలేషన్ చేయాలంటే మొత్తం గ్రామంలో ఉన్న రికార్డు పట్టుకొని ఆ భూమి మీదకు వెళ్లి ఏది ఎక్కడ ఉన్నది అని చెప్పగలిగినటువంటి ట్రయినింగ్ మా కరణాలకు ఏమాత్రం లేదు. వారి ప్రక్కన కొంత అసిస్టెన్స్ ఉండాలి. ఈ వసూలు చేసిన సబ్ డివిజన్ ఫీజులో 4 రూపాయలలో 2 రూపాయలు కరణాలకు ఇవ్వండి. వారు కో—ఆపరేట్ చేస్తేగాని పని జరగదు. కాని మొత్తం కరణాలపైననే ఆధారపడి ఆ సబ్ డివిజన్‌వర్క్ అంతా వారేచేయాలంటే, జాయింట్ పట్టాల విభజన జరగాలంటే

జరగదు. అయితే కొద్ది గ్రామాలలో బాగా జరిగింది. చాలా చక్కగా చేశారు. అది సైంటిఫిక్‌గా చేసినారు. అది చాలా ఉపయోగకరంగా ఉంది. ఈ జాయింట్ పట్టాల విభజనకు ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధవహించి రెండు మూడేళ్లలో యీ కార్యక్రమం పూర్తయ్యేవిధంగా .. అందుకు తగినటువంటి స్టాఫ్‌ను చేయాలి. వారికి కావలసిన మెజర్‌మెంట్ అలవెన్సులు ఇవ్వాలి. ఆ పేద ఉద్యోగులకు ప్రభుత్వం రెండు సంవత్సరాలనుండి టి. ఎ ఇవ్వలేదంటే చాలా అగౌరవమైన విషయము. వారు పనిచేయటానికి కావలసిన పరిస్థితులు కల్పించాలి జాయింట్ పట్టాల విభజన రైతులకు అవసరము. రైతులకు తప్పనిసరిగా పరపతికి అది అవసరము. మా ప్రాంతంలో రైతులకు మోటర్ కావాలి; ఇంజన్ కావాలి. వాటికొరకు లాండ్ మార్టిగేజ్ బ్యాంక్‌నుండి డబ్బు తెచ్చుకొందామంటే-ఆ బ్యాంక్‌వారు నీ పట్టా ఏది అని అడిగితే రైతు ఏమి చెప్పాలి? ఈ జాయింట్ పట్టాల సమస్య ఉండటం రైతులకు పరపతికి పెద్ద ఆటంకంగా ఉంది. పరపతి విషయంలో, కలెక్షన్ సరిగా జరుగుతున్నదో లేదో చూడటానికి, సాకు తనఖాకు ఇంత ఉన్నదని రైతుకు ఒక అభిప్రాయం కలగటానికి గవర్నమెంట్‌కు రావలసిన రెవిన్యూ అంతా సకర్మంగా బొక్కసానికి వెళ్లటానికి యీ జాయింట్ పట్టాల కార్యక్రమం తప్పని సరిగా అవసరము. ఆ కార్యక్రమం చేయించాలి. దాంతోపాటు వెంకటేశంగారు చెప్పినట్లు పాస్‌బుక్స్ తయారుచేసి ప్రతిరైతుకు ఇస్తే చాలా ఉపయోగకరంగా ఉంటుంది. వెంకటేశం గారు చెప్పిన అన్ని విషయాలతో ఏకీభవిస్తున్నాను. వారు చెప్పిన అన్ని విషయాలతో సమగ్రమైన పద్ధతిలో గ్రామాలలో రైతులకు పాస్‌బుక్స్ ఇస్తే చాలా ఉపయోగకరంగా వుంటుందనిచెబుతూ వారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను. సైంటిఫిక్‌గా జాయింట్ పట్టాల విభజన కార్యక్రమాన్ని చేయించాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె. రామనాధం :—అధ్యక్ష, వెంకటేశంగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నేను పూర్తిగా బలపరుస్తున్నాను. మన గ్రామాలలోని రైతులు చాలామంది నిరక్షరాస్యులుగా ఉన్నారు. వారికి ఉన్న భూమి ఏమిటో, దాని నెంబరు ఏమిటో, దానికి కట్టవలసిన శిస్తు ఎంతో తెలియని రైతాంగం ఉన్నది వారంతా. నిజంగా కరణాల మీద ఆధారపడి ఉన్నారు. కరణాలు మునసబులు రైతులు కట్టిన పన్నును స్వహా చేసి తిరిగి వారితో కట్టించుకోవటము అదేమిటి అని అంటే—మీ దగ్గర ఉన్న రికార్డు చూపించమనటము, సహజంగా రైతుల దగ్గర ఏ రికార్డు లేకపోవటము, తిరిగి రైతులు పన్ను కట్టవలసి రావటము అన్నది పదే పదే జరుగుతూ వస్తున్నది. ఈ లోపం ప్రభుత్వంవారు గుర్తించి అనేక విషయాలలో యీ గ్రామాధికారులు స్వహా చేస్తున్నటువంటి డబ్బును గురించి వారు ఇచ్చిన చిన్న చిన్న రశీదులను తీసుకొని వాటిపైన యాక్షన్ తీసుకోవటం అనేది కూడ జరుగుతున్నది. కాని చాలాసార్లు యీ మొత్తాలు గ్రామాధికార్ల నుండి రాబట్టటానికి వీలులేకుండా ఉన్న పరిస్థితులు కూడ చాలా ఉన్నవి. ప్రభుత్వం అనేకసార్లు అటు పంచాయితీ ప్రెసిడెంట్స్ ద్వారా, ఇటు గ్రామాధికారుల ద్వారా యీ నష్టాన్ని పదే పదే పొందుతున్నది. ప్రభుత్వం వారు ఆ కొద్ది నష్టాన్ని భరించగలరు గాని చిన్న చిన్న రైతులు వారికి ఉన్న చిన్న చిన్న భూఖండాలకు తిరిగి మళ్లీ పన్ను కట్టాలంటే చాలా భారమైన విషయం.

నిజానికి ప్రతి రైతుకు తనకు ఉన్నటువంటి భూమి ఏమిటో, తన భూమి నెంబరు ఏమిటో, దానికి ఆయన కట్టవలసిన శిస్తు ఎంతో, దాని విలువ ఎంతో తెలిస్తే అతనికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. దీనివల్ల ప్రభుత్వానికి కూడ తను వసూలు చేసుకోవలసిన పన్ను వసూలు చేసుకోవటం సుకరం అవుతుంది. రైతు పన్ను కట్టినప్పుడల్లా, ఆ పాస్ పుస్తకంలో ఎంటర్ చేసి, దానిని తిరిగి రైతుకు ఇస్తే దానిలో ఉన్న బకాయిలు వేరే ఎవరూ చెప్పకుండా రైతులకే తెలుస్తుంది. ఇటు ప్రభుత్వానికి కూడ తెలుస్తుంది. అది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇటువంటి వివరాలన్ని ఉన్నటువంటి పుస్తకం రైతు దగ్గర ఉండేటట్లయితే దానిపైన అతను తనకు కావలసిన అప్పులను భూమి తనఖా బ్యాంకునుంచిగాని బైట నుంచి తీసుకొనేందుకుగాని చాల సౌకర్యం కలుగుతుంది. పదే పదే Land Mortage Bank లలో గాని, యితర తక్కువి loans గాని ఏవైనా తెచ్చుకోవలసి వచ్చినప్పుడు దానికి supply చేయవలసిన certificates కు ప్రతి రైతు కూడ ఎంతో డబ్బు పెచ్చించడం జరుగుతూ యున్నది. ఈ రోజున Land Mortgage Bank లో డబ్బు తీసుకోవాలనేటట్లయితే దానికి కరణం దగ్గరనుంచి ఈ భూమి ఉన్నదని encumbrance certificate తీసుకురండి తాసిల్దారు దగ్గరనుంచి యింకో certificate తీసుకురండి అంటారు. ఈ certificates కోసం తిరగడానికే రైతుకు బోలెడు డబ్బు ఖర్చు అవుతుంది. రైతు సామాన్యంగా ఏమి తెలియనివాడు కావడంవల్ల ఆ పని తనుచేసుకోలేక యింకో middle man ను కోరడం, కరణాన్నో యింకెవరినో పంపించవలసి రావడం వారి ఖర్చులకు వారి వేతనాల క్రింద కొంత డబ్బు ఖర్చు పెట్టవలసి రావడం. ఇదంతా ఏ విషయంలో చూసినప్పటికి రైతుకు తను తీసుకోవలసిన loan బయట pr vate money lenders దగ్గర దొరికే దానికంటె కూడ ఈ ఖర్చులంతా కలుపుకొనేటట్లయితే ప్రభుత్వం తక్కువ వడ్డీలకు యిస్తున్న అప్పులు కూడ ఎక్కువ వడ్డీలకే గిట్టుబాటు అవుతూ ఉన్నాయి. చాలమంది యిదంతా పడలేక ఎందుకు వచ్చిందిలే అని నిర్లిప్తంగా కట్టిన డబ్బునే మళ్ళీ కట్టమంటే కట్టేయడం. నీకు ఎరువులకు అప్పు యిప్పిస్తామని, యితరంగా ఏదో అప్పు వస్తున్నది. ప్రభుత్వంవారు సౌకర్యాలు కలుగజేశారు. అన్నప్పటికీ కూడ యిదంతా మాకు వచ్చేదా పెట్టెదా, ఏ కరణాలో తింటారు లేక ఏ ఆఫీసర్‌కో మేము పెట్టవలసిన ఖర్చు క్రింద సరిపోతుంది గాని మాకు ఏమి దొరకదు అనేది రైతులందరిలో చాల ఎక్కువగా ప్రబలి ఉన్నది. రైతుకు కలుగజేసే ఏ సౌకర్యము కూడ ప్రభుత్వం నేరుగా అతనికి అందించలేనటువంటి పరిస్థితి ఈ లెక్కలు లేకపోవడం వల్లనే జరుగుతూయున్నది. రైతుకు ఉన్న holding అంతా వ్రాసి, దానిపైన ఉన్న encumbrances అన్నీ clear గా చూపించగలిగే pass book రైతు దగ్గర ఉండేటట్లయితే అతను ధైర్యంగా ప్రభుత్వం యిచ్చే సౌకర్యాల నన్నిటినీ పొందే అవకాశం ఏర్పడుతుంది. అది అతనికి సౌకర్యమే కాకుండా ప్రభుత్వానికి కూడ చాలనొప్పి తగ్గుతుంది. ఇక్కడ తెలంగాణాలో, తెలంగాణా రైత్వారి యాక్టు క్రింద తీసుకోవలసిన పర్మిషన్‌లు చూసినట్లయితే వారు ఆ పర్మిషన్లు సంవత్సరాల తరబడి నొక్కిపెట్టి దానికి ఈ సర్టిఫికేట్ కావాలి, ఆ certificate కావాలి అని వేలాది ధూపాయలు రైతులతో ఖర్చు పెట్టించడం

జరుగుతూ ఉన్న విషయం అందరికీ తెలిసినదే. దానిని repeal చేయమని కోరడం దానిని ప్రభుత్వంవారు పరిశీలిస్తూ ఉండడం, ఈ సెషన్‌లోనే దానిని గురించి ఏదో చేస్తామని అనడం జరుగుతూ యున్నది. కనుక రైతుకు ఉన్న ఆస్తి విలువ దానికి ఉన్న encumbrances అన్నీ తెలియజేసే ఒక pass book ను రైతుకు కలుగ జేయడం చాల అవసరం, ప్రభుత్వంవారు ఈ విషయం యిదివరకే గమనించాము అని దానిని ప్రవేశ పెడతాము అని చెప్పారు. గాని ఇన్నాళ్ళు ఆలస్యం చేయడం ఏమి బాగుండ లేదు. ఆలస్యం అయిన కొద్ది రైతుకు నష్టమేగాని లాభం జరగదు. ఇంకో విషయం గోవిందరావుగారు చెప్పినట్లు జాయింటు పట్టాల విభజన గురించి ఒక నిర్ణయాన్ని అయితే మనం తీసుకున్నాముగాని వాని అమలు జరపడానికి చాల జాప్యం చేస్తూ ఉన్నాము. ఇలా జాప్యం చేయడం మంచిది కాదు. వీలైనంత ఎక్కువ సిబ్బందిని పెట్టి త్వరితంగా పూర్తి చేసి, దానిని కూడ include చేసి pass books రైతులకు ఇచ్చేటట్లయితే వారికి మన ప్రభుత్వం ఎంతో మహోపకారం చేసినట్లు అవుతుంది. ప్రభుత్వంవారు దీనిని గమనించి తప్పకుండా ఈ తీర్మానాన్ని ఆమోదిస్తారని నేను భావిస్తూ, నాకు ఈ అవకాశం యిచ్చినందుకు ముఖ్యులకు అభినందిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. మాధవరావు :—అధ్యక్ష, రైతు-ప్రభుత్వము, రైతు-కోర్టు, రైతు-loan. ఈ మూడు రంగాలలో కూడ pass book యొక్క ఆవశ్యకత ఎంతైనా ఏర్పడుతుంది. ఇంతకు ముందు pass book ఒకటి కొంత కాలం వరకు యిచ్చారు గాని తరువాత యివ్వలేదు. ఏవో కారణాలతో దానిలో ఏవో లోట్లు ఉన్నాయి మేము దానిని సరిదిద్దుతాము, ఆ సరిదిద్దే దానికోసం time కావాలి, ఆ సమానా ఆలోచిస్తాము అన్నారు. ఆ సమానా ఆలోచించేటప్పటికే సంవత్సరాల పర్యం తందొర్లి పోతున్నాయి. కనీసం 4, 5 సంవత్సరాల నుంచి యివ్వడం లేదు. ఇవ్వకపోవడంవల్ల agriculture loans యిచ్చేటప్పుడు గాని, రెవిన్యూ వసూలు చేసేటప్పుడుగాని జరిగేటటువంటిది మంత్రి నరసింహారావుగారు గమనిస్తారను కుంటున్నాను. వేలి ముద్రలమీదగాని, లేక fabricated signature మీద గాని ఈ రోజు loans యిస్తున్నారు. ఈ రోజు agriculture loans ఎంత బకాయి ఉన్నాయి ? ఇంత వరకు దానిని వసూలు చేయలేదు. గవర్నమెంటుకు ఎంత నష్టం ఏర్పడుతున్నదని చూచినట్లయితే అంతా falsification, fabrication of everything అటువంటప్పుడు నేను ఒకటి సూచన చేస్తున్నాను. రైతుయొక్క passport size photo ఒకటి ఈ pass book కు అతికించినట్లయితే కరణంగారు identification చేయవలసిన అవసరం, యితరత్రా ఎవరైనా identification చేయవలసిన అవసరం లేకుండానే మొత్తం identification ఈ pass port size photo లోనే కనబడుతుంది. కాబట్టి Identification సులభంగా ఉండేదానికి ఆస్కారం ఏమి ఉన్నదనేది ఆలోచించాలి. ప్రభుత్వం వారు రెవెన్యూ వసూలు చేసినప్పుడు pass book లో చేర్వాలు చేయనందువల్ల యిబ్బంది ఏర్పడుతున్నది. డబ్బు తీసుకొని తెల్లకాగితం మీద చేర్వాలు చేసి యిస్తారు. తాహసిల్దారుకు గాని, కలెక్టరుకుగాని అది యిచ్చినప్పుడు, యిది authentic రసీదు కాదని గ్రామ మునసబు డబ్బు తిన్నప్పుడు మా బాధ్యత కాదు, మరల డబ్బు కట్ట

వలసిందనే సన్నివేశాలు సహజాంశం ఉన్నాయి. అందువల్ల రైతు పడే బాధ కష్టదం అనేది ఏర్పడుతున్నది. ఎప్పుడైతే ప్రభుత్వం వారి authentic రసీదు ఉంటుందో అప్పుడు యిటువంటి యిబ్బందులు రావు. ఆ pass book లో కరడం చేవ్రాలే కాకుండా, ప్రభుత్వ మొహరుకూడ వేసినట్లయితే అతనికి యిబ్బంది లేకుండా ఉంటుంది. మరల యింకొసారి మంత్రిగారు వినేటట్లుగా చెపుతున్నాను. pass port size photo దానికి అతికించబోయే సందర్భంలో identification కోసం రైతు పడే బాధ అంతయింత కాదు. కరణంగారికి డబ్బు యివ్వనిదే వారు identification చేయరు. వారు identification చేసేదానికి కూడ చాల యిబ్బందులు ఉన్నాయి. కాబట్టి యిది ముఖ్యంగా గమనించవలసి యున్నది. Agriculture loans చాలవరకు నష్టంలో ఉన్నాయి. ప్రభుత్వానికి రాలేదు. ఇప్పుడంతా fabricated గా ఉన్నాయి అనేవిషయం మంత్రిగారు గమనింపవలసియున్నది—దినమూ నా అనుభవంలో కోర్టుకు పోయేవారు రైతులు ఎక్కువగా ఉంటారు. తెల్లకాగితం మీద చేవ్రాలు చేసినప్పుడు కోర్టువారు అంటారు. తెల్లకాగితం మీద చేవ్రాళ్లు ఉన్నాయి గ్రామ మునసబుగారు చేశారో ఎవరు చేశారో మాకు తెలియదు. కాబట్టి మీ గ్రామ మునసబుగారిని పిలిపించి విచారించవలసిందని అంటారు. అలా విచారించమని చెప్పినప్పుడు ఆయన పిలిస్తేరాడు. ఈ రసీదు proof కాదు. ఆ రసీదు prove చేసేదానికోసం రైతు ఎంత బాధ కోర్టులకు పెడుతున్నారో బహుశః ప్రాక్టీసు చేసే వకీళ్ళకు ఆ బాధ తెలుస్తుంది. ఇటువంటి బాధ తొలగించే దానికోసం అతని సర్వే నంబరు ఎంత, అతనికి అయ్యే శిస్తు ఎంత, అతని అనుభవం ఎంత, దానిని ఎవరు సాగుబడి చేస్తున్నారు, ఎప్పుడెప్పుడు సాగుబడి చేస్తున్నారు, ఏ ఏ ఫలితాలు శిస్తు term ఎంత అనేటటువంటిది ఒక నమూనాగా వేసి ప్రభుత్వం వారు ఎందుకని యింతవరకు యివ్వకుండా పోతున్నారో అర్థం కాలేదు. ఎప్పుడూ కూడ కోర్టులో స్వాధీనానుభవంతోనే తకారాయింపు వస్తుంది. ఈ తకారాయింపును తొలగించే దానికి యిది ఒక ఘట్టంగా ఉంటుంది. అందువల్ల ప్రభుత్వం వారు దయయుంచి యిటువంటి pass books యిచ్చినట్లయితే వేరే యితరత్రా బాధ లేకుండా కోర్టులో తన కేసును ముజువు చేసుకోడానికి ఉపయోగపడుతుంది. Loans గురించి సభ్యులందరు చెప్పారు. నేను ఒక్కటే చెప్పదలచుకొన్నాను. pass b oks యిస్తారు. భూమి ఉండే రైతు అమ్మివేస్తాడు. అమ్మివేసినప్పుడు అతనికి ఉండే హక్కు యితరులకు transfer చేసేటప్పుడు, ఈ రోజు రిజిస్ట్రారు ఆఫీసు వారు ఏ విధంగా అయితే గవర్నమెంటుకు లెక్కలు పంపిస్తున్నారో transfer అయిన interest ను. అదే మాదిరిగా pass book లలో కూడ గవర్నమెంటు వారు నమోదు పరచినట్లయితే transfer ఫలాని వారికి అయింది, ఫలాని వారికి హక్కులు ఏర్పడ్డాయి అని తోచేదానికి వీలు ఉంటుంది. దానినిబట్టి ప్రభుత్వం వారు ముజాలు వగైరాలు యివ్వడానికి ఆస్కారముంటుంది. Transfer కాగానే ఆ pass book లో నమోదు చేసినట్లయితే, అతనికి ఉన్న హక్కులన్నీ యితనికి transfer చేయబడినాయని దానిమీద ఆధారపడి ప్రభుత్వం ముజాలు వగైరాలు యిచ్చేదానికి ఆస్కారం ఉన్నదని గుర్తించి ఆ ముజాలన్నీ వెంట వెంటనే యిచ్చినట్లయితే ఫలితం అప్పటికప్పుడే దక్కుతుంది. దానిని ఆలోచించే పద్ధతిలో

ప్రభుత్వంవారు ఉండవరె ఎవరైతే transfer చేసుకుంటున్నారో అతని pass port size photo కూడ దానికి నమోదు పరచినట్లయితే, identification, pass book ఫలానా వారిది అని దానంతట అదే తెలుస్తుంది. కాబట్టి ఈ దృష్టితో ఆలోచించి త్వరితంగా చేయాలి. ఇప్పటికి 6 సంవత్సరాల నుంచి pass book నమూనా ఆలోచిస్తూనే ఉన్నారు అది అమలు పెడతామంటూనే ఉన్నారు. ఇంకా ఎప్పుడు పెడతారో అర్థం కాదు. ఇప్పుడు మీరు యిచ్చే ఆ చిన్న కాగితాలు పోయే దానికి అవకాశం ఉన్నది. ఆ కాగితాలు ఎవరైనా print చేసుకోవచ్చు. దానిమీద మీమెహారు ఏమి ఉండదు. అందువల్ల చేవ్రాలు పెట్టె కరణం దయాదాక్షిణ్యాల మీద ఉంటున్నాయి. కాబట్టి యిటువంటి అవకతవకలు జరగకుండా చూచేందుకి ప్రభుత్వంవారు వెంటనే ఈ pass book లు తయారు చేసి యివ్వవలసి యున్నది.

శ్రీ వై. సూర్యనారాయణ మూర్తి (పిఠాపురం):—అధ్యక్షా, రైతుకు తన భవిష్యత్తు కార్యక్రమాన్ని అవగాహన చేసుకోవడానికి యీ పాస్ బుక్స్ సప్లయ్ చేయడం చాలా అవసరమని గత శాసన సభలోను, అంతకుముందు కూడా అనేక సార్లు చెప్పడం జరిగింది. ఈ సందర్భంలో నేనొక విషయాన్ని చెప్పదలచుకున్నాను. సాధారణంగా రెవిన్యూ డిపార్టుమెంటు మునసబు కరణాలపై ఆధారపడి వున్నది. అంటే పల్లె గ్రామాలలో మునసబు కరణాలు అనుసరించే విధానం, వారి యొక్క కార్యక్రమం ఎట్లా వున్నది? అనేదొకసారి పరిశీలన చెయ్యాలి. ఈనాడు పల్లె ప్రాంతాలలో చదువు సంధ్యలు మాటికి తొంభై మందికి లేవు. వారికి ఎప్పుడు ఎంత కట్టాలో ఏమిటో తెలియదు. మునసబు కరణాలవద్దకు వెడితే యిదిగో యిప్పుడు యాభైకట్టు, సరిపోతుంది అంటారు. అప్పుడు అది కట్టిన తరువాత, వారం పది రోజులు పోయిన తరువాత మళ్లీ కట్టమంటారు. రైతు ఎంత కట్టాలో, ఎప్పుడు కట్టాలో, తను కడుతున్నది సరాసరి ప్రభుత్వ ఖాతాలోకి వెడుతున్నదో, లేదో కూడా తెలియదు. రశీదు వుంటుంది గదా అనవచ్చు. రశీదు అడిగితే నాకే గదా కష్టేది ఫర్వాలేదు, పెళ్లు అంటారు. ఒకవేళ యిచ్చినా అది గనుక అతను పోగొట్టుకున్నాడంటే అనేక చిక్కులకు తరువాత లోను కావడం జరుగుతున్నది. ఈ విధంగా రైతు యీనాడు తను డబ్బు కడుతూ అనేక యిబ్బందులకు గురి కావలసి వస్తున్నది. పాస్ బుక్ గనుక యిచ్చినట్లయితే యీ యిబ్బందులు కొంతవరకు తొలగించినట్లు అవుతుంది. ఈ విషయాన్ని నేను రెండు మూడు పర్యాయాలు రెవిన్యూ మంత్రిగారి దృష్టికి తీసుకురావడం జరిగింది. దీనికి ప్రాముఖ్యత యివ్వవలసిన అవసరం ఎంతయినా వున్నది. చాలా త్వరగా, రేపు పన్ను కట్టబోయే సమయానికైనా రైతుకు—ప్రతి జిల్లాలోను, ప్రతి తాలూకాలోను, ప్రతి గ్రామంలోను—పాస్ బుక్స్ వారికి అందజేయవలసిన అవసరం వున్నదని మనవిచేస్తున్నాను. ఇంక, అకౌంట్ పట్టాల విషయంలో చాలా క్లిష్ట సమస్య యిమిడి వున్నది. ఒక రైతు భూమిని తీసికెళ్లి యింకొక రైతుకు పట్టా యివ్వడం జరిగింది. సర్వేలో యిటువంటి పొరబాట్లు జరిగినవి. వీటిని గూర్చి, తెలియజేసుకుంటున్నప్పటికి, బహు సంవత్సరాల కాలయాపన అయినప్పటికి, వీటి పరిస్థితి యింకా అట్లాగే వున్నది. వీటన్నింటినీ బహు జాగరూకతతో పరిశీలించి, పరిష్కరించవలసిన అవసరమున్నది. తదుపరి, లాండ్ మార్ట్‌గేజ్ బాంక్స్, యితరత్రా రైతులకు అప్పు తర్వగా దొరకవలయునన్నా,

యీ పాస్ బుక్స్ వారికి వెంటనే అందజేయవలసిన అవసరమున్నదని మరియొక సారి తమద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. ఈ విషయాన్ని వెంటనే దృష్టిలోకి తీసుకుని తగు చర్యలు తీసుకొనవలసినదిగా, రైతు రేపు పన్ను కట్టే సమయములోగా వాటిని వారికి అందజేయవలసినదిగా మంత్రివర్యులకు మరియొక సారి విజ్ఞప్తి చేస్తూ తమవద్ద సెలవు తీసుకుంటున్నాను. జైహింద్.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి) :—ఆధ్యక్ష, డి. వెంకటేశంగారు ప్రవేశపెట్టిన నానఫిషియల్ రిజల్యూషన్‌ను సపోర్టుచేస్తూ రెండు నిముషాలు మాట్లాడ దలచుకున్నాను. వారు చెప్పినట్లుగా, యీవాడు రైతుకు ఎన్నో ఇబ్బందులున్నాయి. తనకు ఎన్ని ఎకరాలున్నది; పట్టా అయినదా; పట్టా నంబర్ ఎంత; ఆ వివరాలేవీ అతనివద్ద లేవు. దానికి వారు ప్రాపర్టీ యితర వివరాలతో బుక్స్ యిప్పమన్నారు. రెవెన్యూమంత్రిగారు దానిని ఒప్పుకున్నారు. ఒప్పుకున్నప్పటికి, యింతవరకూ అమల్లోకి మాత్రం తీసుకురాలేదు. యాభయి సంవత్సరాలనుండీ సాగుచేస్తున్నవారికి కూడా తమకు ఎంతభూమి వున్నదో, తమ పట్టానంబర్ ఎంతో, తాము ఎప్పుడెప్పుడు ఎంతెంత పన్ను కట్టవలసివుంటుందో ఆ వివరాలేవీ తెలియవు. కారణమేమంటే — వారికి చదువులేదు. వ్రాయడం రాదు. వారిని కరిణాలు, పటేల్ పట్వారీలు ఎంతెంత అన్యాయంచేస్తూ వుంటారో మంత్రిగారికికూడా తెలుసు. 'నువ్వు యింత డబ్బుకట్టు' అంటారు. రశీదు అడిగితే నావద్దనేగదా కట్టేది ఇక్కడ వుంటుందిలే' అనేస్తారుతప్ప రశీదు ఇవ్వరు. వారు సక్రమంగా ఆ డబ్బు తహశీల్‌లో కడుతున్నదీ లేనిదీ తెలియదు. చివరకు, కొన్ని సంవత్సరాల తరువాత వారిని బేదఖలు కూడా చేస్తున్నారు. ఇటువంటి కష్టాలు రైతులకు కలుగుతున్నాయి కాబట్టి వారికి తప్పకుండా యీ ప్రాపర్టీ బుక్స్ అందజేయాలి. అందులో అన్ని వివరాలూ పుండాలి. ఇంక అతను అప్పుకోరకు పెడితే ఎన్ని యిబ్బందులో చెప్పలేము. సాల్వెన్సీ సర్టిఫికెటు తీసుకురమ్మంటారు సాల్వెన్సీ సర్టిఫికెటు అంటే ఏమిటో అతనికి తెలియదు. పట్వారీ కోసం పెడితే పట్వారీ ఎప్పుడూ దొరకడు. అతన్ని అడిగితే దానికంత డబ్బు కావాలి; యింత డబ్బు కావాలి అంటాడు. పల్లెటూళ్ళ ప్రజల దగ్గర ఎంత డబ్బు వుంటుంది.

శ్రీ టి. వి రాఘవులు :—గౌరవ సభ్యులు పాస్‌బుక్స్ కావాలి, పాస్‌బుక్స్ కావాలి అని చెబుతున్నారు. ఈ పాస్‌బుక్స్‌లో వుండవలసిన ఎంట్రీస్, వాటి తాలూకు యింప్లికేషన్స్ అవన్నీ స్టడీ చేయాలి. భూమి గురించి చెప్పారు, భూమికి సంబంధించి యిప్పుడు రూల్సు లేవని అనుకోవడం సరికాదు. నేను ఇప్పుడు భూమి అమ్ముకోవాలంటే, క్రియదస్తావేజుతోబాటుగా ట్రాన్స్‌ఫర్ ఆఫ్ పట్టాస్‌కు సంబంధించికూడా రెండు ఫారమ్స్ జతచేసి పెట్టాలి. అందులో ఒకటి తహశీల్దారుకు వెడుతుంది; ఒకటి కరణంకు వెడుతుంది. అది సక్రమంగా నమోదు కావడంలేదు; అసలు జరగడం లేదు. ఆడుచేత రూలు లేదనుకోవడానికి వీలులేదు. అట్లాగే ఎన్‌క్రాంబ్రెన్సెస్ అనేక రకాలుగా సాగించడం జరుగుతున్నది. ఇవన్నీ కన్సాలిడేట్ చేయడమెట్లా? దానికి కావలసిన మెషినరీ ఏర్పాటు చేసుకోవడమెట్లా? అనే విషయాలున్నాయి. ఈ ఎన్‌క్రాంబ్రెన్సెస్‌కు సంబంధించి బోలెడు గ్రంథాలున్నాయి. అందువలన, ఇందులోని యింప్లికేషన్స్ వీటితో పూర్తిగా స్టడీ చేయవలసివుంటుంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—రిజల్యూషన్‌లో ఆ పదాలేమీలేవు.

శ్రీ టి. వి. రాఘవులు :—ఉండవు. ప్రొసీజర్ యిన్వాల్వ్ చేసేటప్పుడు యివన్నీ వస్తాయి. ఇంప్లికేషన్స్ చాలా ఉంటాయి. ఒక భూమిపై అయిదు తనఖాలు పెట్టవచ్చు. అనేకచోట్ల రిజిస్టర్ చేయవచ్చు. ఈ యింప్లికేషన్స్ అన్నీ కూడా యిందులో వున్నాయి. ఇవన్నీ ఎట్లా కన్సిలిడేట్ చేయాలి అనేది ఆలోచించాలి. మెషినరీ ఎట్లా వుండాలి అనేది ఆలోచించాలి. ప్రతి దానికి కరణం కరణం అనడంవలన కూడా ప్రయోజనంలేదు. నలుగురు పంటుకునేటప్పుడు రిజిస్ట్రేషన్ ఫీజ్ ఎగగొట్టడంకోసం వేరే పద్ధతి అవలంబించవచ్చు. అప్పుడు కరణం అనడంవలన ప్రయోజనంలేదు. అందువలన, యీ విషయాలకూడా మనం ప్రజలకు నచ్చజెప్పాలి.

శ్రీ కె. రామనాధం :—అధ్యక్ష, మంత్రిగారు చెప్పిన విషయాలన్నీ సమగ్రంగా ఆలోచించుకోవచ్చు. ముందు యీ తీర్మానాన్ని గనుక ప్రభుత్వంవారు ఆమోదించినట్లయితే అది పెద్ద కష్టమైన విషయమేమీ కాదు. అప్పుడు మా సహాయం మేము యిస్తాము. ప్రభుత్వానికి కావలసినంత యంత్రాంగం వున్నది. సమగ్రంగా ఆలోచించి, ఆ వివరాలన్నీ యిందులో యిన్‌క్లూడ్ చేయవచ్చు.

శ్రీ డి. వెంకటేశం :—ఎవరికి ఎటువంటి తాకట్టు పెట్టుతారా ఆ వివరాలుకూడ ఆ భూమికి సంబంధించి ఇప్పుడు యిచ్చిన రిజల్యూషనులో తెలియచేయలేదు అని మంత్రిగారన్నారు. భూమి తాకట్టుపెట్టుకొని కో అపరేటివ్‌లోను తీసుకోవచ్చు, వేరే తాకట్టు పెట్టవచ్చు అన్నారు. ఆస్తి వివరాలు కలిగిన పాస్‌బుక్స్ యివ్వడంవల్ల ఎవరికి తాకట్టు పెట్టినా అందులో ఎంట్రీస్ వుంటాయి. భూమిని అమ్మినప్పుడు ట్రాన్సఫరు అయినప్పుడు ఇంతమందికి తాకట్టులో ఆ భూమి వుంది అనే కాలంకూడా పాస్‌బుక్‌లో వుండాలని ప్రత్యేకంగా యీ రిజల్యూషనులో కోరబడిందని మనవి చేస్తున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్ష, ఇప్పుడు మంత్రిగారు ఇచ్చిన సజషన్స్ చాలా బాగున్నాయి. హి యీజ్ ఎవెరి ఎక్స్‌పీరియన్స్‌డ్ మాన్. ఇప్పుడు వారు లా మంత్రిగా వున్నారు. రైతులు బాధపడకుండా వారికివున్న ఆస్తి వివరాలు వారినే యివ్వమంటే బాగుంటుంది. పటేల్సును, పట్వారీలను పట్టుకుంటారు అంటే— మాకు వారితో చాలా ఎక్స్‌పీరియన్సు వుంది. కరణాలు, పంతుళ్లు చేసే అన్యాయాలు ద్రోహాలు చెప్పడానికికూడ వీలుకాదు. నరసింహారావుగారికి కూడ యివన్నీ బాగా తెలుసు. అయితే, వారిలో కొంతమంది మంచివారు కూడా వుంటారు. పేదరైతుల వెంట వుండి అట్లాకాదు. ఇట్లా చేయాలని దారి చూపించేవారు కూడ వున్నారు. భూస్వాములు వారిని వెంబడించినా కూడా వారు చేసినది అన్యాయం, మీరు ఫలానా లీడరు దగ్గరకు వెడితే పని జరుగుతుందని చెప్పి పంపించేవారు కూడా వున్నారు. పాస్‌బుక్‌లో దీనికికూడ ఒక కాలం పెట్టాలి. 21 సంగల స్వరాజ్యంలో పేదరైతుకు ఇది నా భూమి, పట్టా నంబరు ఇది, భూమి ఇంత, విలువయింత, బ్యాంకుకు పోతే దాని వాల్యూ ఇంత వుంటుంది అని తెలిసేటట్లు, అతను మనిషిలా వుండేటట్లు చేయాలి

కాని ఎన్నాళ్ల కళ్లుమూసుకుని వుండాలి ? వెంటనే ఆములులో పెట్టినట్లయితే బాగుంటుంది.

శ్రీ బి. పాపిరెడ్డి (ఆలూరు) :—అధ్యక్ష, వెంకటేశంగారు ప్రతిపాదించిన యీ తీర్మానాన్ని సంపూర్ణంగా బలపరుస్తున్నాను. మనకు క్రిందనుంచి పైదాకావున్న కరణాలు ఏలేరాజ్యంలో కరణాలు చేసే ప్రమాదం గురించి ఒకమాట చెబుతాను. పేదవారు అప్పు—కో ఆపరేటివ్ లోన్స్ వంటివి కావాలని సర్టిఫికేట్స్ కావాలన్నప్పుడు కరణానికి కాసు యివ్వనిదే కలం కదలదు.

శ్రీ జి. వెంకటరెడ్డి (పరచూరు) :—క్రిందినుంచి పైవరకూ కరణాలరాజ్యం అన్నారు. దాని అర్థం ఏమిటి ?

శ్రీ బి. పాపిరెడ్డి :—రెవిన్యూ వ్యవహారమంతా క్రింది నుంచి పై వరకూ కరణాలే చేస్తున్నారు. ఈ పాస్‌బుక్స్ వుంటే ఆ కరణాలకు చిల్లరయిచ్చే పని తగ్గిపోతుంది. పేదవారికి సర్టిఫికెటు కావాలంటే తహశీల్దారులకు పెద్ద చిల్లర యిచ్చి తెచ్చుకుంటారు. పాస్‌బుక్‌లో వ్రాసే భాష విషయంలోకూడ నాది ఒక సూచన వుంది, తురకానికీ, తెలుగుకూ పుట్టిన భాషకాకుండా గ్రామంలో వారికి అర్థమయ్యే భాష వ్రాస్తే బాగుంటుందని సలహాయిస్తూ నేను సెలవు తీసుకుంటాను.

శ్రీ టి. సి. రాజన్ :—అధ్యక్ష, వెంకటేశంగారు తెచ్చిన తీర్మానాన్ని హృదయపూర్వకంగా సమర్థిస్తూ ఈ తీర్మానంవల్ల ఒక్క రైతులకేకాక, రైతులకంటె ఎక్కువగా ప్రభుత్వానికికూడా లాభదాయకం అవుతుందని మనవిచేస్తున్నాను. ఈనాడు మేము మా తండ్రులకు ఎంత కొడుకులంగా వున్నా, కరణంగారు నీవు ఫలానివారి కొడుకువు అని చెబితేగాని ధృవపడటం లేదు. మేము ఫలానివారి కొడుకులమని చెప్పుకునే హక్కు మాకు కావాలని, మా ఆస్థి ఏమిటో మాకు తెలియాలని, మా ఆస్థిని మాదని చెప్పడానికి యింకొకరు మధ్యవర్తిగా వుండవలసిన అవసరంలేదని, యీ సమస్యను పరిశీలించడానికి ప్రాపర్టి బుక్స్ కావాలని కోరారు. ప్రాపర్టి బుక్స్‌లో వుండవలసిన అంశాల వివరణ వెంకటేశంగారు చక్కగా చెప్పారు. మంత్రిగారు రిజిస్ట్రేషను చేస్తూ పట్టా ట్రాన్సఫరుకూడా రెండు ఫారములలో చేవ్రాలు తీసుకొని పంపిస్తున్నాము, యీ పట్టా ట్రాన్సఫరు చేయడానికికూడా వీలున్నది అన్నారు. నేను మన కోర్టులలో ఎక్కువ వ్యవహారాలు సివిల్ డిస్పూట్సు గురించే వున్నాయి. ఒకరి భూమిని యింకొకరు విక్రయించడం, మూడు ఎకరాల భూమివుంటే నాలుగెకరాలని విక్రయంలో వ్రాయడం, భూమిలోవున్న చెట్లు వదిలేసి భూమిని విక్రయం చేయడం యీలాంటి అవకతవకలు జరుగుతున్నాయి. దీనికి కారణం రైతుకు తనభూమి ఎంత వున్నదో వివరాలు తెలియకపోవడమే అవుతుంది. ఈ వివరాలన్నీ ప్రాపర్టిబుక్స్‌లో వుంటే బాగుంటుంది. మాప్స్‌లోకూడ ఆ భూమిలో ఎక్కడ బావివున్నది, ఎక్కడచెట్లు వున్నదీ గుర్తిస్తే ఆ భూమి కొనుక్కునేవారు ఆ భూమి ఆతనిదాకాదా అనే మాప్ చూసి స్థిరంచేసుకోవచ్చు. భూమిని ఎవరికైనా అయకంపెట్టితేకూడా ఇందులోచూపించమన్నారు భూములు.ఒకేభూమిని ఇద్దరికీ ముగ్గురికీకూడ పలుచోట్ల ఆయకాలుపెట్టటంజరుగుతోంది.

అమ్మడం సివిలుకోర్టులకు వెళ్ళడం జరుగుతోంది ఇట్లా వారిద్దరూకూడ అవస్థలు పడకుండా, ఆ భూమిలో యింకొకరి ఆయకంగాని, అన్యాక్రాంతంగాని వుంటే అది పుస్తకంలో నమోదు అయి వుంటే యింకొకరు మోసపోవడానికి వీలుండదు. సివిలు కోర్టులకు వెళ్ళడాన్నికూడ తొలగించినట్లవుతుంది. దీనివల్ల యింకొక పదుపాయం కూడ వున్నది. ప్రభుత్వం అనేకమంది విద్యార్థులకు ఉచిత వేతనాలు యిస్తున్నది. సామాన్యంగా పలుకుబడిగలవారే తప్పుడు సర్టిఫికేట్లు వ్రాయించుకొని యీ ఉచిత వేతనాలు తీసుకోవడం జరుగుతోంది. ఇట్లా జరుగుతోందని ప్రభుత్వంకూడ గుర్తించింది. ఇటువంటి తప్పుడు పద్ధతుల నరికట్టడానికి యీ విపరాలన్నీగల పాస్‌బుక్స్ సహాయకారిగా వుంటాయి సర్టిఫికేటు కావాలన్నప్పుడు ఆ ప్రాపర్టీబుక్ చూచినట్లయితే ఆర్హుడా కాదా అనేది తేల్చి చెప్పడానికి వీలుంటుంది. అర్హులైన విద్యార్థులకే ఈ ఉచిత వేతనాల సహాయం అందడానికి వీలుంటుంది. మాధవరావు గారు ఫొటోలుకూడ పెట్టమన్నారు. చిత్తూరు జిల్లాలో కదువు రుణాలు యిచ్చారు. 200—300 రు. లు యిచ్చారు, అవన్నీ కరణాలకు అనుపుగా వున్నవారికే చెందాయికాని న్యాయంగా అందవలసిన ఒక్కరైతుకుకూడ ఆ లోన్సు చెందలేదు. ఎవరికైనా కరణంగారు భూమి ఉందనివ్రాస్తేకాని లోన్ రాదు. అందుచేత కరణంగారితో ఎగ్రిమెంట్సు కుదిరినవారికే లోన్సు దొరుకుతున్నాయి. సబ్సిడీ స్కీమ్సుక్రిందకాని, లాండ్ మార్ట్‌గేజ్ లోన్స్‌గాని, స్టేట్ బ్యాంక్సు లోన్స్‌కాని ఏమైనా ఇదే పరిస్థితి. అన్ని వివరాలతోను పాస్‌బుక్‌లు ఉన్నట్లయితే ఏ స్టేటుబ్యాంకులోనైనా దాఖలుచేసి అప్పు తీసుకోవచ్చు. అటువంటి అవకాశం వుండాలి. అప్పు కావాలంటే మూడు నాలుగు నెలలు కరణాలచుట్టూ ప్రాధేయపడి చివరకు అప్పు ఆక్కరలేదనే దౌర్భాగ్యపరిస్థితికి ప్రజలు రాకుండా వుండేటట్లు చూడాలి. కరణాలు చెప్పినట్లు 5 ఎకరాలలో ఒక యకరం ఎవరో అమ్ముతారు. ఎటుప్రక్క విక్రయం చేశాడో తెలియక కోర్టులో తగాదాలు వచ్చే అవకాశంకూడా వుంది. అప్పటికప్పుడు సబ్‌డివిజన్‌చేసి అంతా పుస్తకంలో వ్రాసినట్లయితే అలాంటి యిబ్బందులు వచ్చే అవకాశం ఉండదు. దానికి ప్రభుత్వం తరపున సబ్ రిజిస్ట్రారు ముద్ర ఉంటుంది కాబట్టి ఇలాంటి వ్యాజ్యాలకు పోకుండా ఉండడానికి అవకాశం వుంటుంది. వివాహసంబంధాలలో ఆస్థి గురించి తెలుసుకోడానికికూడా వీలుంటుంది. లేకపోతే ఈ నాలుగు ఇళ్లు మావే అని తరువాత మోసపోయామని అనుకోవచ్చు. చెప్పుకోవచ్చు. మాధవరావుగారు వెంకటేశంగారు చెప్పినట్లు, ఈ పాస్‌బుక్స్ ఇస్తే రైతులు కరణాలబారినుండి బైటపడే అవకాశం ఉంటుంది. ప్రభుత్వం చేసే సహాయం అందుకోడానికి వీలుంటుంది. దీనిని అంగీకరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ వి. పాలవెల్లి :— అధ్యక్ష, ఈ తీర్మానం గురించి ఎటువంటి అభిప్రాయభేదాలుంటాయని నేను అనుకోడం లేదు. ప్రభుత్వం అంగీరించినదే. పాస్‌బుక్స్ అచ్చువేయించారుకూడా. కాని అమలుజరుగలేదు. దేనినైతే ప్రభుత్వం అంగీకరించినారో దానిని స్ట్రిక్ట్‌గా అమలు జరిగేట్లు చూడాలని ప్రభుత్వాన్ని కోరడమే దీని వుద్దేశం. మనం చాలా పాస్ చేస్తున్నాం కాని అమలులోనికి రావడంలేదు అని స్పష్టంగా అర్థమవుతోంది. ఇప్పటి రిజిస్టర్లలో తాత ముత్తాతల పేర్లుంటాయి కాని ఇప్పుడు యాక్చువల్‌గా భూమిమీద ఎవరున్నారో అనేది తెలియకుండాఉంది. దీనివల్ల చాలా ఇబ్బందులు వస్తున్నాయి. లాండ్‌మార్ట్‌గేజ్‌బాంకుకు పోయినా ఎన్‌కంబ్రెన్స్

సర్టిఫికెట్లు కావాలన్నా ప్రతిబంధకంగా వుంటోంది. యాక్చువల్‌గా భూమి సాగుచేస్తూ హక్కులు సంపాదించుకుని తానే భూస్వామి అనిపించటానికి వీలు లేకుండా పోతోంది. పట్టాదారుపేరు తాతపేరో, తాత తాత పేరో వుంటుంది. దానిని మార్చటానికి వీలులని పరిస్థితి ఏర్పడుతుంది. అందువల్ల ప్రభుత్వం ఈ విషయంలో వెంటనే చర్య తీసుకోవలసిన అవసరం ఉంది. మనం పాస్‌బుక్కు యిచ్చే విధానానికి పునరంకితం అతే అందులో ఏమి వుండాలనేది వివరాలలోనికి పోవచ్చు రైతుకు అనేక యిబ్బందులుంటాయి. చాలామంది సభ్యులు అవస్థ వ్యక్తం చేసారు ఇప్పుడున్న పరిస్థితివల్ల ప్రజలకు ప్రభుత్వానికికూడా యిబ్బందిగానే వుంటోంది. దీనినుండి విముక్తిచెందడం అవసరం. గ్రామాధికారులు పాస్‌బుక్కు వ్రాయడానికి అంగీకరించడంలేదని తెలుస్తోంది. గ్రామాధికారుల విధులు, బాధ్యతలు, వీమిటి ఇదికూడా అందులో భాగమా అనేవిషయంప్రభుత్వం తెలియజేయవలసివుంది. ఇదే మనండత్తర్వులు యిచ్చినంతమాత్రంచేత అమలు జరగకపోవడానికి ప్రధాన హేతువని సమ్మతున్నాను. ఆ విషయం విశదీకరించాలని కోరుతున్నాను. లాండ్ మార్టుగేజ్ బ్యాంకులతో ఇబ్బంది వస్తోంది. వారు ఎన్‌కంబ్రన్స్ సర్టిఫికేటు కావాలంటారు. అది తెస్తే మరల స్కెచ్ కావాలంటారు. అది వారికి చేతకాదు. అదికూడా పాస్‌బుక్స్‌లో భాగంగా పెడితే ఇతరత్రా ఇబ్బంది కలుగకుండా ఉంటుంది. ఆ స్కెచ్‌కోసం కొంత పర్సెంటేజ్ కట్ చేస్తారు. దానివల్ల రైతుకు నష్టం గలుగుతుంది. ఈ విషయాలన్నీ ప్రభుత్వంవారు యోచించి రైతులకు కావలసిన సౌకర్యాలు వారికి వచ్చే పరిస్థితులను కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వంపై వుంది. దీనిని అంగీకరించి తగు చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పి. గున్నయ్య (పాతపట్టణం) :—అధ్యక్ష, గౌరవ సభ్యులు వెంకటేశం గారు తెచ్చిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను. రైతులకు ఇటువంటి పాస్‌బుక్స్ చాలా అవసరం అని ఇప్పుడేకాదు గత ఐదు సంవత్సరాలుగా చెప్పుకుంటూ వస్తున్నాము. ఈ చిన్న తీర్మానాన్ని ప్రభుత్వం అంగీకరించడమే మంచిదని నా అభిప్రాయం. ఈ విషయంలో కారణాలు అనేకమైన చిక్కులు కలిగిస్తున్నట్లు మనకందరికి తెలుసును. ఒక ఎకరం భూమి ఉన్నా ఒకనినుంచి రెండు ఎకరాల పన్ను వసూలు చేస్తాడు. మూడు ఎకరాలున్నా మరొకనినుంచి ఎకరం పన్ను వసూలు చేస్తాడు. అలాంటప్పుడు పాస్‌బుక్స్ చాలా అవసరం. అందులో ఏ రైతుకు ఎంత భూమి ఉన్నది, ఎంత శిస్తు కట్టాలి ఇవన్నీ ఉండాలి. ఈ సంవత్సరం నాలుగు ఎకరాలుండవచ్చు. వచ్చే సంవత్సరం మరొక ఎకరం కొనవచ్చు. ఈ వివరాలుకూడా అందులోఉండాలి. మార్కెటు వాల్యూ అనేది అందులో ఉండడం అంత మంచిదికాదని నా ఉద్దేశం. కరయిలు, రెవెన్యూ ఇనస్పెక్టర్ల సంగతి తెలుసుకదా. రెండు రూపాయలు ఇస్తే తక్కువ రేటు వేస్తాడు. ఇవ్వకపోతే పనికిమాలిన భూమి ఐనా ఎక్కువ రేటు వేస్తాడు

re: Issue of pro-note to pattedars

అంటారు కానీ వాళ్ళకేమో పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వరు. దానివల్ల ఆ కాగితమేమి అవసరం లేదా అని అంటున్నారు. కాబట్టి ప్రభుత్వం ఈ విషయమును ఆలోచించి వెంటనే ఆ పని చేయడం చాలా అవసరం. ఆదే విధంగా మన మీద కొన్ని బాధ్యతలు. మనము ఉన్నామని వివరాలలో పాల్గొనడం కూడా అవసరం. కాబట్టి ప్రభుత్వానికి యిబ్బంది కలుగకుండా ఆ నిధులను సేకరించడంలో ప్రతిపక్షాన్ని మిత్రులుగా భావించి తమద్వారా ప్రోత్సాహం కలిగిస్తామని.

శ్రీ వి. వి. కె. రంగారావు:-అధ్యక్ష, నిన్న అవసరమైనంతమాత్రము విషయంలో యిచ్చి వ కాపీ యిచ్చారు. I am enclosing herewith అన్నారు. కాపీలేదు.

Mr. Chairman:—It will be considered.

Sri C. V. K. Rao:—Mr. Chairman, Sir, I do not know why the Government is so stupid as not to realise the elementary duty of discharging this simple job. After all I thought that this is the government that knows how to protect the properties and assure the peasantry. Particularly, this affects the small peasant. He should be made known that these are the boundaries of his property and thereby when a certificate is needed, when a pass book is needed, when a property book is needed, why the Government has failed in responsibility to do it, even before the resolution from this opposition side has to come out, is a thing I am not able to understand at all. I hope after entering to us they would realise the need, the urgent need for a good proof because our country is a country of small peasantry and they are put to much hardship in this thing. As you know, always, the small man, even the little plot of land and the few things that are in his fields, are not even where they are and he is not able to use it and then there has been much difficulty for his means of livelihood. I wish the Government has made it known for the bigger and richer land lords and property owners that they do not know where their property lies. But in this case, I am really surprised that we are living in a Government where the small peasantry do not know where their property lies. Of course, they know that the small peasantry is rooted to the earth. He knows it. But at the same time, when it is a question of going through the governmental machinery, the institutions that the Government has created—the bank, the mortgage bank or the government institutions for loans and some other things—he is put to sevenes test when told 'you have no property. Unless and until you have been certified so, unless and until you prove that this patch of land is yours, this is the sketch of the particular piece of land, you have no land'. That is the position to which poor pattedars are being reduced. Therefore in all fairness the Government has got to act to law. I hope they will do it. I am afraid, hon. Sri P. V. Narasimha Rao is like a Bruhaspathi in this House because he is replying and he should take all these things on his head. I am afraid of him because he looks at a thing from an academic angle. After all much argument is not needed, Mr. Chairman. You yourself from this side have brought forth all the difficulties that the small peasantry who own little bit of land are facing. The plot of land is there. Only a certificate of property or a certificate that it exists is needed, so much so, the man in need of money, in need of any other certificate will be facilitated to produce that. I hope the Government would be good enough to do it, If the hon. Mr. P. V. Narasimha Rao will see straight enough, there won't be any trouble. We will implement it. I think he will save much of

our trouble and he will also save our breath in order to inject that little amount of spirit. I know the government as it is, I put it on the stupidity side. It cannot be as stupid as all that.

Thank you, Mr. Chairman.

శ్రీ ఎం. వీరరాఘవరావు (ప్రత్తిపాడు) :—అధ్యక్ష, శ్రీ వెంకటేశంగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. పాస్‌బుక్స్‌ను అమలుపరచకపోవడంవల్ల రైతాంగం ఎంత నష్టపడుతున్నారో నేను కొన్ని విషయాలు ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. కరువు వీర్పడిన ప్రాంతాలలో జాయింటు పట్టాల విభజన కానికారణంవల్ల ఒక పెద్ద కుటుంబం ఉంటే వారికి ఏ 40 లేక 50 లేక 30 ఎకరాల భూమి ఉన్నప్పుడు ఆ కుటుంబంలో నాలుగైదు భాగాల క్రింద పంచుకుని ఎవరి వ్యవసాయం వారే చేసుకుంటున్న పరిస్థితిలో పట్టా అంతా ఒకరిపేర ఉన్నదనే మిషతో యజమానికిమాత్రం గవర్నమెంటు యిచ్చే అప్పు, తక్కావీ రుణం 500 రూపాయలు యిస్తూ మిగతా కుటుంబ సభ్యులకు ఏమీ యివ్వడంలేదు. పాసు బుక్కు విధానం అమలు జరిగిఉంటే యీనాడు కరువుబాధితులకు సహాయం లభించి ఉండేది. పాసుబుక్కు లేనికారణంవల్ల అప్పులు పుట్టడం లేదు. చాలాచోట్ల విలేజి ఆఫీసర్సు రకరకాలయిన దురంతాలు చేస్తూ రైతాంగం అప్పుకోసం సర్టిఫై చేయాలని చెప్పితే వారి కోరికలను తీర్చుకొనడానికి ఉపయోగిస్తున్నారు. ఈసంగతి ప్రభుత్వానికి తెలుసును. ఇట్టి పరిస్థితిలో పాసుబుక్కు విధానం వెంటనే అమలు జరిపితే కరువు ప్రాంతాల జనమే కాకుండా ప్రతి రైతు గ్రామాధికారులకు లొంగిజీవించే ఒడుగు బ్రతుకు పోయి స్వతంత్రంగా జీవించడానికి అవకాశం ఉంటుంది. ప్రభుత్వం యీ తీర్మానాన్ని పాసు చేయాలని ఎంత పట్టు పట్టినప్పటికీకూడా మన మంత్రిగారు దానికి ఒప్పుకోరు. కాబట్టి తాలూకా ఆఫీసరుకు కలెక్టర్లకు ముఖ్యంగా తెలియజేయవలసినది ఏమిటంటే జాయింటు పట్టాల విభజన చేయకపోయిన లోపం ప్రభుత్వానిది కాబట్టి జాయింటు పట్టాలనుండి కుటుంబంలో ఎంతమంది విభాగం అయిపోయి ఉన్నారో అంత మందిచేత జామీను పెట్టించి తక్కావీ రుణాలు యిచ్చేటట్లు చేస్తే వెంటనే రైతాంగానికి వెంటనే రుణాలు దొరకడానికి అవకాశం ఉంటుంది. అంతేకాని రెవిన్యూ ఇనస్పెక్టర్ల వెనకాల, గ్రామాధికారుల వెనకాల తిరుగుతూ సేవ చేయండి, వారికోరికలు తీర్చండి అని పదిలి పెడితే తక్కావీ రుణాలకు యిచ్చిన లక్షలాది రూపాయలు సద్వినియోగం కావు. అందు చేత పాసుబుక్కు పద్ధతి ప్రవేశపెట్టడానికి సత్వర చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఈ తీర్మానాన్ని నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. దీనిని అన్ని పక్షాలవారు బలపరచే అవకాశం వుంది. ఇది రైతాంగానికి చాలా అవసరం కనుక మంత్రిగారు దీనిని అఫిషియల్ తీర్మానంగా భావించి ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ జి. సి. వెంకన్న :—అధ్యక్ష, మిత్రుడు వెంకటేశంగారు ప్రవేశ పెట్టిన తీర్మానం చూస్తే వాస్తవానికి విరుద్ధంగా మాత్రం లేదు. అయితే వెనుక జరిగిన వ్యవహారం అంతా ఒక్కసారి అర్థం చేసుకొంటే ప్రభుత్వం తీసికొన్న, తీసికో బోతున్న చర్యలబట్టి చూస్తే ఈ తీర్మానం అనవసరమని అనుకొంటున్నాను. ఈ తీర్మానంలో "రాష్ట్రంలో పట్టాదారులకు పట్టాదారు పేరు, భూమి పట్టా, మరియు సర్వే నెంబర్లు, దాని వర్గీకరణ, విస్తీర్ణము భూమిపన్ను, బజారు ధర, పొలం పటము ఎవరికైనా తాకట్టు పెట్టబడినచో దానిని తెల్పుటకు ప్రత్యేక కాలంగల"

''ఆస్తి పుస్తకాలు జారీచేయవలసినది'' అని వున్నది. అయితే ఇదివరలో ఎడిషినల్ టాక్సు వేసినప్పుడు క్కాని, తక్కిన సమయంలోకాని పట్టా పాస్‌బుక్స్ ఇవ్వాలని కోరటం జరిగింది. జాయింట్ పట్టాలున్నప్పుడు ఎవరికి ఎంత వ్రాయాలో తెలియక కష్టంగా వుండటంవల్ల జాయింట్ పట్టాలను సింగిల్ పట్టాలుగా చేయటానికి వెనుక ఒక చట్టం తీసుకువచ్చాము. ప్రభుత్వం ప్రత్యేకంగా చర్యలు తీసికొని సింగిల్ పట్టాలు చేస్తున్నారు. భూమి సర్వే నెంబరు వుంది, వర్గీకరణ వుంది. విస్తీర్ణము అనే దానిలో జాయింట్ పట్టాలవల్ల యిబ్బంది కలుగుతున్నది. ఇక, బజారు ధర అంటున్నారు. బజారు ధర ఎప్పటికప్పుడు తెలుస్తుంది. పొలం పటం అన్నారు. 10 ఎకరాలు వున్నవాడు 5 ఎకరాలు అమ్ముకొంటాడు. ఆ అయిదు ఎకరాలు కొనుక్కొన్నవాడు $2\frac{1}{2}$ ఎకరాలు అమ్ముకొంటాడు. ఈ పటం ఎప్పటికప్పుడు change అవుతూ వుంటుంది. 10, 15 సంవత్సరాల క్రితం, ఇప్పుడు లెక్కలు చూస్తే ఆనాడు పెద్దపెద్ద భూములున్నవారికి ఈ నాడు భూములు లేవు. ఆ నాడు భూములు లేని వారికి ఈ నాడు భూములున్నాయి. ఆర్థిక స్థోమత బట్టి భూములు అమ్ముకోవటం, కొనటం జరుగుతున్నవి కనుక ఈ పట్టాలు అనవసరం అని అనుకొంటున్నాను. సర్వే నెంబరులో ఎంత పొలం వున్నది అనేది వుంటుంది. రాళ్ళు, గట్లు వీర్పాటు చేసుకొని వుంటారు. జాయింటు పట్టాలు తీసేస్తే సరిపోతుంది. కనుక వెంటనే ప్రభుత్వం అన్నింటిని సింగిల్ పట్టాలుగా విభజించాలని కోరుతున్నాను. అప్పుడు తీసికోటానికి ఆస్తి ఎంత వున్నదో తెలుసుకొనటానికి వీలుంటుంది కనుక ప్రతి రైతుకు క్రెడిట్ పాస్ బుక్స్ ఇవ్వటానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదని ఇదివరలో మంత్రిగారు చెప్పారు. అవి త్వరగా యిస్తే రైతుల ఇబ్బంది తీరి వారికి కావలసిన అప్పులు పుచ్చుకొనే స్థితిలో వుంటారు కనుక వెంటనే వారికి ఆ పుస్తకాలు అందచేయాలని కోరుతున్నాను. జాయింటు పట్టాలు తీసేస్తే వరకు కరణాలకాటు రైతాంగానికి తప్పదు. క్రెడిట్ పాస్ బుక్స్ ఇస్తే రైతుకు ఎంత ఆస్తి వున్నదో తెలుస్తుంది కాబట్టి అప్పుడు ఫాల్స్ సర్టిఫికేట్ ఇచ్చే వీలు వుండదు. భూమి ఖరీదు ఎంతనేది కూడా ఆ పాస్‌బుక్‌లో వుంటుంది. వారి ఆస్తిపై వారి ఆదాయం లెక్క వేయటానికి అవకాశం వుంటుంది.

శ్రీ టి. వి. రాఘవులు :—ఆ భూమి ఖరీదు ఎవరు కడతారు ? ఎవరు దానికి అథారిటీ ? పట్టాలు విడదీయండి అన్నారు. అనుభవంలో ఒక విధంగా వుంటుంది. వారసత్వంగా ఏ పెద్ద మనిషినో దగ్గర పెట్టుకొని చేస్తారు. కరణం వేసిన ఎంట్రికి అథారిటీ ఏమిటి ? లేకపోతే గవర్నమెంటు దానిలో పార్టీ అవుతుందా ? కోర్టులో దీనిని ఛాలెంజి చేసినప్పుడు దానికి వుండే విలువ ఏమిటి అనేవి కూడా మనం ఆలోచించాలి కదండీ.

శ్రీ జి. సి. వెంకన్న :—ఆ భూమి ఖరీదు ఎవరు కడతారని అడుగుతున్నాను. ఎవరూ కట్టవలసిన అవసరం లేదు. మార్కెటు రేటు ఎంత వున్నదో తెలుస్తుంది.

శ్రీ టి. వి. రాఘవులు :—మార్కెటు రేటు తెలుస్తుంది, ఎకరం 30 వేలకు కొంటే రిజిస్ట్రేషన్ డాక్యుమెంటులో 5 వేలు వుంటే ఏది వ్రాయాలి ? ఇవన్నీ బాగా ఆలోచించి చెప్పండి.

శ్రీ జి. సి. వెంకన్న :—ప్రెసిడెంట్ పేరు ఇచ్చినందు వల్ల ఏ సంబంధమూ లేదు. ఆ సంబంధమూ లేకుండా చేయడానికి కారణం ఏమిటో చెప్పాలి. ఆ reasons ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ పి. వి. జి. రావు :—నిజంగా పిటిషన్ లో ఉన్నది చేయవలసిన అవసరం లేదు. అది వారికే ఇష్టం కనుక విలువ పుట్టించి మీదపడి రావాలి అనేది నా అభిప్రాయం.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—మీ ఎదురా ఏ ఎంత మంది లో ఇప్పుడే డిసైడ్ చేస్తారా ?

శ్రీ జి. సి. వెంకన్న :—ఈ రేటు పెంచడం గురించి అంటే ప్రభుత్వం ఒక Expert committee ని వేసి దాని ద్వారా రేట్లు పెంచి, ఇప్పుడు కోరే క్రెడిట్ పాస్ బుక్స్ ఇస్తే వాళ్ళు ఎలాగూ ఎక్కువ పాయింట్స్ పెట్టుకోవాలి అని పెంచుతారు అవకాశం వుంటుంది. తత్ఫలితంగా దాయాదుల మధ్య పోటీ పెరిగి పట్టా పాస్ బుక్స్ ఇస్తే సరిపోతుందనే ఉద్దేశంతో నేను ఇది కొంటున్నాను.

శ్రీ పి. సుబ్బయ్య :—అధ్యక్ష, ఇది చాలా చిన్న విషయం అని మనం అనుకున్నాం. అంటే యిది ప్రభుత్వ ఆదాయానికి కాని, ప్రభుత్వానికి గాని ఎలాంటి పేచీ లేని అంశం. అయితే పిచ్చిగా చిక్కులేవో వాటిని బ్రాకెట్టులో పరిష్కారం చేద్దాం. దానికి సిద్ధంగా మన్నారా ఉన్నాను. మరి మీరు పిచ్చిగాటు వంటి చిక్కులు ఒక్కొక్కటి చెప్పండి. ఒక్కటే ఒక్కటి కాయితం ముక్కల విభజన కాలేదు, కాబట్టి మేము ఏమీ pass చేయకూడదు అంటారా ? అదేనా మీ వాదన ? అదే కనుక అయినట్లయితే, థ్యాంక్ ...

Sri P. V. Narasimha Rao : He is putting the question and answering it himself. Putting everything in my mouth. మొదటి అనకముందే ఆయన సాగిస్తున్నారండి.

శ్రీ పి. సుబ్బయ్య :—నిజమే జాయింటు ఇన్ఫామేషన్ ఇవ్వాలి. ఒరుచాత దట్టు విషయము; Pass book ఇచ్చే ఎన్ని సరి, దీంట్లోకి పెద్ద మొత్తాలు కొన్నారు. నేను legal మంత్రిగారు చెప్పినట్టుగా, పోనీ legalగా చూస్తారా అంటే అదేమీ పెద్ద విషయాలేమీ కావు. అధ్యక్ష, నేను చెప్పాలను, మనస్సు ఎక్కడ పుండో అక్కడనే మార్కు చేస్తున్నట్టుగా రెవెన్యూ మంత్రిగారు, కో ఆపరేషన్ మంత్రిగారు, legal మంత్రిగారు, వాళ్ళ departments active గా వుండి పనిచేసినట్లయితే దీనికేమీ పెద్ద తేడారాదు. పెద్ద కాలవ్యవధికూడా తీసుకోదు. అలాగ Splitting of joint patta తో నిమిత్తం లేకుండానే చేయవచ్చు. కరణాలకు తెలియనిదేమీకాదు ఎవరికెంత పట్టు న్నది, ఎవరు అనుభవిస్తున్నారు అనేటటువంటి విషయాలు వాళ్ళ level లో, వాళ్ళకు తెలీకుండా ఏమీ లేదు. వాళ్ళ దస్తావేజులలో అన్ని చిరులబులూ వున్నాయి అయితే ఆ మతలబులను మనం పైకి తీసుకురాలేక పోతున్నాం. కారణం అది. దీనికి అనులు

కూలం ఎక్కువ పన్ను ఎంతో Value ఎంతో అనేది చెప్తున్నారు. దాన్ని మీరు చెప్తున్నారు ఇన్ని రూపాయలు ప్రొపోర్షనేట్ గా ఇవ్వాలని. కాని మీరు ఇవ్వరు లేదు అనేవరకు తీసుకువస్తున్నారు. రెండవది చేయడంలో ఎలా ఫ్రీ చేయడంలో దాన్ని పెన్షనబుల్ ఎమోల్యూమెంట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. అయినా ఇంతవరకు రెకమెండ్ చేయలేదు. స్టాఫ్ అసోసియేషన్ వారితో మీటింగ్ పెట్టడంలో దానికి అయి, వాస్తవంగా మానిటరీ వాల్యూ పెట్టగా ఫిక్స్ అయి మనకు వారి జీతాలు పెంచేదానికి ప్రయత్నించేది చేస్తాము. కాబట్టి అది సరైనంగా అమలు జరుగుతానే నా దాని వల్ల జీతాలు పెరుగుతాయి మీకు పాస్ బుక్కులు యివ్వడం మీరు యివ్వడంలో ఎత్తుకుపై లిఖిత అని అనుకుంటున్నారు. అది కొన్ని గ్రామాలలో కూడా ఇంప్లిమెంట్ చేయడానికే. అసలు యిప్పటికి ఇంకో, మీరు పన్ను కూడా యిస్తాము అని వాళ్ళ తహశీల్దారుకు patel కిటుకుకే మేము యిస్తాడి యిదే ఏజెన్సీలో లేనుకుపోవడం ప్రారంభమే తప్పకుండా మీరు పేయర్ pass book పూర్తి చేసి యిస్తామని చెప్పినట్లుగానే దాని మీద యిస్తానే ఉంటుంది. కాని ఎంత ఖరీదైనా అక్కడకేమో ఆది అనుకు ఎందుకు కాని ఆంధ్ర వీరు పెట్టుకుంది. దీనో గత వర్షాలలో ఏవో ప్రాంతాలలో ఎలా కొనసాగించాలి అంశాలను గురించి మేము ఆలోచన చేస్తున్నాము. కాబట్టి ఆ కాంపోనెంట్ మేం ఎన్ని మార్గాలూ ఏర్పాటు చేస్తాము. ఆ మార్గాలు ఏర్పాటు చేసి వెంటనే వర్షాలొచ్చే లేనుకు వస్తామని చెప్పారు. ఆ యొక్క pass book ను యిచ్చి ఖాతాను మొదట్నుంచి సంవత్సరములైనప్పటికీ కూడా యిస్తారేమో అని ఎందుకు అనుకున్నాము. దీనికి కారణాలేవో మనం ఎంత దాచి పెట్టుకున్నా అంతకన్నా వాడు ఏమైనట్టుంటి ఉన్నితులలో ఆలోచన చేసుకుపోతే మాత్రం ఆ గొడవకి ముందు చెప్పాము. వాళ్ళలో యివన్నీ కూడా పన్నున్నాయి ఇంకొకటి, ఇది మాలా ఏ ఖమ్మం ఆధ్యజి. ఇప్పుడు drought వచ్చింది. కొన్నిచోట్ల రెమిషన్ యిస్తున్నాము. కాని ఆ యిచ్చిన రెమిషన్ లెక్కలలో సమోదు కాదు. మరునాడు సంపత్సరం వీమై పోతుంది. మొత్తం వసూలు చేస్తారు. మరి ఫర్వాలేదు pass book ఒకటి యిచ్చినట్లయితే వాంట్లో సమోదు చేయాల్సి వుంటుంది కదా, తరువాత ఎప్పుడంగా వసూలు చేయడానికి కూడా వీలు లేదు. అదమంత్రగాడికి తెలియదు, మాకు తెలియదు కాదు, అందరికీ తెలియనిది కాదు. ఆ యా గ్రామోద్యోగులు గ్రామాలలో ఎంత పన్ను వున్నదో దానాపుగా అంతా పైగా వసూలు చెస్తున్నారనేది ఏమీ అతిశయోక్తి కాదు. కాకుంటే ఏ కొద్ది గ్రామాలలోనైనా మంచివాళ్ళున్నారంటే నేను ఒప్పుకుంటాను కాని ఎక్కువ గ్రామాలలో మాత్రం ఎంత పన్ను వున్నదో అంతా కట్టండి అని అంత పన్నూ దానాపుగా వసూలు చేస్తున్నారనేపటుపంటిది. అది వాస్తవమైనటువంటి పరిస్థితి. అధ్యజి, ఉదాహరణకు నేను చెప్తున్నాను గిద్దలూరు తాలూకానుగురించి నేను స్వయంగా నేను ఒక సంవత్సరంగా అక్కడి District Revenue Officer గారికి నేను ఈ విషయమై వినవిచేశాను. అదేమంటే 1960 వ సంవత్సరం, 1375 వ ఫసలీలో గిద్దలూరులోనున్న అన్ని గ్రామాలకు 53 గ్రామాలకు రెమిషన్ యిచ్చారు. అది ఎంత మొత్తం: 60 వేల రూపాయల

మొత్తం. కాని యిప్పుడు దీనిని వసూలు చేయడానికి పూనుకున్నారు. ఆది పట్టేదారు Pass book అనేది ఒకటి వున్నట్లయితే అట్లా వసూలు చేయడానికి వీలు లేదు. నీతివుంటే అట్లావసూలు చేయడానికి వీలు కాదు. ఇప్పుడు వారు వసూలు చేసినదానికి రశీదులులేవు. అది చాలా విచిత్రమైనది. పైగా గ్రామ సీమలలో వుండే టటువంటి రైతాంగంయొక్క పరిస్థితులనుకూడా మనం లెక్కలోకి తీసుకోవాలి. ఈనాడు మన రైతులు విజ్ఞానంతో మాకు రసీదులు యిస్తేకాని తప్పదు, లేకపోతే నేను పన్ను యివ్వను అనేస్థితికి యింకారాలేదు. కొన్ని చోట్ల ఆ స్థితికివచ్చారు. కొంత రాజకీయ చైతన్యంవుంది. అన్ని విధాలుగా తయారైనటువంటి గ్రామాలలోని వారు ఆడుగుతున్నారు. వాస్తవమే. కాని యింకా చాలా గ్రామాలలో రైతాంగం అక్కడ వుండేటటువంటి గ్రామరెడ్లనుకాని, కరణాలనుకాని మాకురసీదుయిస్తే తప్ప మేము పన్ను యివ్వమనేటటువంటి స్థితికియింకారాలేదు. పట్టేదారు pass book కు సంబంధించినంతవరకు, credit pass book అనేటటువంటివిపుంటే యిలాంటి అన్యాయాలన్నీ జరగడానికి వీలుండదు. మిత్రులు వెంకటేశం గారు property books అని చెప్పిన సంగతి చాలా సొగసుగా చాలా వాస్తవంగా ఆ విషయంలో వివరాలనిచ్చారు. పట్టేదారు Pass book, credit pass book, అనీ ఈ అంశాలన్నీ కలిపి property book అని చెప్పి యివ్వండి. ఇదీ అసలు దాంట్లో వున్నటువంటి విషయం. ఆ రెంటినీ కలిపినట్లయితే property book అపుతుందన్నమాట. లోగడ సరోత్తమరెడ్డి కమిటీవారుకూడా ఈ విషయంలో చెప్తూ ఎంత త్వరలో మనం రైతులకు credit pass books యివ్వగలిగితే అంత మనం వాళ్లకు మేలుచేసిన వాళ్లమవుతామని చెప్పారు. అధ్యక్ష, యిదేపోయిన ఎసెంబ్లీలోననుకుంటాను. గౌరవ నీయులైనటువంటి సహకారశాఖామాత్యులుచెప్పినట్లుగా నాకు గుర్తు మేము credit pass books ను ఒక experimental basis పైన ఆరు (6) తాలూకాలలో యిస్తున్నామని చెప్పారు. మరి 6తాలూకాలలోయిచ్చారా యివ్వలేదా అని ఆడుగుతున్నాను. ఆ భోగట్టా మాకుఅందలేదు. అవి యిచ్చినట్లుగా మాకు తెలియడం లేదు. ఏపైతే గ్రామసీమలలో వుండేటటువంటి పేద రైతు జనానికి ఉపయోగపడుతుందో వాటిని చేయడానికి మాత్రం మీనమేషాలు లెక్కపెట్టకుండా, financial implications లెక్కపెట్టకుండా, దాంట్లో వున్నటువంటి చిన్న చిన్న యిబ్బందులను లెక్కపెట్టకుండా తొందరగా చేయవల్సిన అవసరం ఎంతైనా వుంది. ఇంత పెద్ద administration లో చిన్న చిన్న యిబ్బందులు రాకుండా పోతాయని అనుకోకూడదు. చిన్న చిన్న యిబ్బందులు తప్పకుండా వస్తాయి. ఈ రోజు రైతులకున్నటువంటి యిబ్బందులను, దృష్టిలో పెట్టుకొని, ప్రధానంగా వాళ్ళకు జరుగుతున్నటువంటి అన్యాయాలను దృష్టిలో పెట్టుకొని గామోద్యోగుల చేతులలో exploit కాబడేటటువంటి, వివిధ రీతులలో రైతు దోచుకోబడేటటువంటి విధానాన్ని మనం అరికట్టవలసినటువంటి అవసరం వున్నది. రైతు అధిక పన్నులవలన అతనికి వచ్చేటటువంటి డబ్బు పోతున్నది. ఈ గ్రామోద్యోగులయొక్క అధిక వసూళ్ళవల్ల వాళ్ళకు చాలా నష్టం వస్తున్నది. ఈ విధంగా అన్ని విధాలా వారి డబ్బు పోయినప్పుడు వారి మిగులుదల ఎంత వుంటుందని ఆలోచిస్తే చాలా తక్కువగా వుంటుందని తేలింది. కాబట్టి రైతుకు

జరిగేటటువంటి అన్యాయాలను రిక్టిఫై చేయాలంటే ఈ property books ను వాళ్ళకు వీలైనంత త్వరలో యివ్వవలసి వుంటుంది. ఇక్కడ నేను చెప్పాలి; మన మంత్రిగారు ఒక legal point ను తీశారు. అది నాకేమీ పెద్ద point గా అనిపించడం లేదు. ఆ property ఎంత అని ఎవరు assess చేయాలనేటటువంటిది పెద్ద చిక్కుతో కూడుకున్నటువంటిదని నేను అనుకోవడం లేదు. After all ఆ registration జరిగేటటువంటిది ఎక్కడనో, 30 వేలో 40 వేలో కొద్దిగా వున్నాయి. వాటిని తగ్గించి పెట్టుకుంటున్నారు నాస్తవమే. అయినప్పటికీ కూడా దానికి ఒక basis వున్నది. ఆ basis ను బట్టి గత 3 సంవత్సరముల క్రయ విక్రయాలను తీసుకోవడం, మాగాణి అయినట్లయితే 5 per cent, మెట్ట అయినట్లయితే 2½ per cent ఆదనంగా చేర్చి loans యివ్వాలని ఒక పద్ధతి వున్నది. అది బహుశః మంత్రిగారికి తెలిదేమో. అందువల్ల యిదేమీ పెద్ద వ్యవహారం కాదని నేను మనవిచేస్తున్నాను. ఆంతే కాకుండా వారు యింకొక విషయం కూడా లేవనెత్తారు. ఏమిటి ? Splitting of Pattas; దీంట్లో complications రావడం లేదా ? అయినట్లయితే వారి concerned sphere లోనున్నది. అది అంత major విషయం కాదు. ఒక సమస్యను దేనినైనా తీసుకున్నప్పుడు అందులో ఒక చిన్న విషయం రావచ్చు. కొద్ది మందికి ఎక్కడైనా ఆ చిన్న విషయంలో కేడా రావచ్చు. దానిని సవరించుకోవచ్చు. పోతే యిదేమీ పెద్ద legal పాయింటా ? ఆ point నే మనం తీసుకొని రైతుకు జరిగేటటువంటి ఈ అన్యాయాన్ని కాలయాపన చేస్తామని చెప్తే అది న్యాయమవుతుందా ? కాబట్టి యిన్ని కోణాలనుంచి మనం ఆలోచన చేయాలి. ఏదో మనం ఈ చిన్న విషయం మూలాన్ని రైతాంగానికి వచ్చే పెద్ద లాభం రాకుండా పోయే విధానానికి స్వస్తి చెప్పాలి. అందువల్ల, నేననుకుంటాను మన మంత్రిగారు చాలా మేధావులు, ఈ విషయాలన్ని ఎట్లా, ఏ విధంగా పొందుపరచవలసినదీ, దానిని ఏ విధంగా తీసుకురావలసినదీ, వారికి తెలుసు. మా సలహాలను కూడా దృష్టిలో పెట్టుకొన్నప్పుడు తప్పకుండా వారి ఆలోచనకు పరిపుష్టత చేకూరుతుంది; రైతాంగానికి మేలు కలుగుతుంది. అట్లా కలిగేటట్లు చేయకపోతే ప్రభుత్వ విధానాలు, ప్రభుత్వమే ఈనాడు రైతాంగానికి జరిగే అన్యాయాలకు బాధ్యులౌతారని హెచ్చరిస్తూ కూర్చుంటున్నాను.

శ్రీ బి. గంగ సుబ్బరామరెడ్డి :— అధ్యక్ష, ఇంతకుముందు మిత్రులు ఈ joint పట్టాలు, రైతుకు అస్తులను గురించి చాలా సవివరంగా మనవిచేశారు. అయితే కొంతమంది సందేహాలు వెలిబుచ్చారు. రైతులకు మొట్టమొదట నుంచి కూడా ఏ సౌకర్యాలు కూడా జరగడంలేదు. వాళ్లు అప్పు తీసుకోవాలంటె a large scale Society కో, Multipurpose Society కో, Land Mortgage Banks కో పోయి తీసుకోవాలి. ఏ అప్పు కావాలన్నా, రైతులు గ్రామ కరణాల చుట్టు, గవర్నమెంటు ఉద్యోగస్తుల చుట్టూ తిరగనిదే గాని, ఆర్జీ ఇచ్చిన తరువాత ఏ ఆరు నెలలకో, సంవత్సరానికో వస్తుంది గాని అవసరానికి కావలసినప్పుడు దొరకడానికి వీలులేకుండా ఉంది. ఏదో రైతులు అంటే వారు విడిగా తిరుగుతున్నారని అనుకొంటున్నారు గాని, నిజానికి గవర్నమెంటు ఉద్యోగస్తులు బోనులో ఉన్నట్లుగానె వారు కూడా ఉన్నారుగాని, వారు స్వేచ్ఛగా ఉండడానికి మాత్రం వీలులేకుండా ఉన్నది. వాళ్లకు pass books ఇస్తే, వాళ్లకు కష్టాలు తొలగించినవాళ్లము అవుతాము. ఈ pass books విషయంలో

ఇప్పుడు మంత్రిగారు ఆన్నారుగారు మీరు minimum price వేస్తే చాలా, maximum చేయమని అనలేదు కదా అని. ఇంత లేటెస్టుగా వెళ్ళి ఇంత లేటెస్టుగా వెళ్ళి ఇంత లేటెస్టుగా వెళ్ళి

పోతాయి. ఆ విధంగా ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను. గవర్నమెంటులో డబ్బు లేదంటే, కావాలంటే money lending business s spend చేసి ప్రతి 4, 5 గ్రామాలకు ఒక Bank పెట్టి, రైతుకు కావాలన్నప్పుడు ఆక్కడ తీసుకోవడం, మరురోజే ఆయనకు వందో, 50 వస్తే దానిని ఆక్కడ పట్టుకోవడం, ఆ valuation ప్రకారం, అది వెయ్యి రూపాయలు ఉంటే, ఆ వెయ్యి రూపాయలు లోపల ఆతను ఏ రోజు పోయి అడిగినా ఇచ్చేటట్లుగా అది ఆయన తీసుకువెళ్ళి, ఒకవేళ దాంట్లో మిగిలితే 60 ఆయన తీసుకుపోయి దానిలో కట్టుకొనేవిధంగా ఉండేటట్లు ఏర్పాటుచేస్తే రైతుకు చాలా అనుకూలంగా ఉంటుంది. లేకపోయినట్లయితే ఒక నూరు రూపాయలు అప్పు కావాలన్నా, డబ్బు ఉన్నవాళ్ళదగ్గరకు పోయి తీసుకోవాలంటే, పనులన్నీ వదలుకొని ఆయనకు 4 రోజులు కొంత చాకిరీ చేస్తేగాని ఆయన 2 3 రూపాయలు వడ్డీకి ఇవ్వడు. కనుక ఇటువంటి బాధలు అన్నీకూడా తొలగించినవాళ్ళ అవుతారు. దయచేసి రైతుకు ఉండే ఇబ్బందులను తొలగించి, రైతుకు చేయవలసిన సౌకర్యాలు ఎన్ని ఉన్నాయో, వాటిలో ఇది ఒక ముఖ్యమైనదని మనవిచేస్తూ తమరు ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు అర్పిస్తూ సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ కె. ప్రభాకరరావు (అమలాపురం) :— అధ్యక్ష, మిత్రులు వెంకటేశంగారు ప్రవేశపెట్టినటువంటి బిల్లు పేద రైతుకు చాలా మేలు చేకూర్చేదిగా ఉన్నది. ఎందుచేతనంటే ఈ రోజుల్లో రాష్ట్రంలో ఏ గ్రామంలో చూచినప్పటికీ కూడా పేదరైతులు నుంచి పన్నులకంటే ఎక్కువగా డబ్బు Village Officers గుంజడం జరుగుతున్నది. దీనికి కారణం, వారికి ఇచ్చేటటువంటి salaries తక్కువ అవడంవల్ల, వారికి కడుపు నిండకుండా ఉన్నందువల్ల ఇటువంటి illegal means అన్నిటినీ అనుసరిస్తున్నారు. తరువాత ఈ Revenue Department లో ఉన్నటువంటి corruption బాగా rampant అవడంవల్ల, జమాబందీ time లో district headquarters నుంచి కొంత staff వచ్చినప్పుడు, ఆ రెండు రోజులు వాళ్ళను మేపాలంటే కొన్ని వేలు కావలసియుంటుంది. వాళ్ళకు సమస్త సౌకర్యాలు చేకూర్చవలసియుంటుంది. ఒక Deccan cigarette మామూలుగా కాల్చేవారు ఆ రోజు మాత్రం Gold Flake కావాలంటాడు. ఇటువంటి అనర్థాలన్నిటికి దారితీయడానికి కారణం ఏమిటంటే, వాళ్ళకు జీతాలు చాలకపోవడమే. ఈ Village Officers కి ఇచ్చే జీతాలు హెచ్చించి వారికి సక్రమంగా గనుక ఇచ్చినట్లయితే ఇటువంటి పనులు చేసి పేద రైతులను బాధ పెట్టడానికి అవకాశం ఉండదు. ఇంకొక విషయం ఏమిటంటే, ఈ joint పట్టాలు విడదీయకపోవడం వలన అనేక ఇబ్బందులు రైతులు పడడం జరుగుతున్నది మనము పంచవర్ష ప్రణాళిక పేరు చెప్పుకొని అనేకమైనటువంటి, మనకు సాధ్యంకానటువంటి విషయాలుకూడా సాధ్యం చేయడానికని ప్రయత్నం చేస్తున్నామని చెప్పేటటువంటి ఈ రోజులలో ఈ joint పట్టాలు విడదీయడం అనేటటువంటిది అంత కష్టమైనటువంటి పనికాదు. Efficient Officers ను at the head of the Department పెట్టినట్లయితే, తప్పకుండా ఇది చేయగలుగుతారు. ఆ విధంగా చేసినట్లయితే, అనేకమంది రైతులకు పన్నులకంటే ఎక్కువ డబ్బు అధికారులకు pay చేయవలసినటువంటి అవసరం లేకుండా పోతుంది. కాబట్టి ఈ joint పట్టాలు separate చేయడం expedite చేస్తే బాగుంటుంది. తరువాత ఈ pass books system లో, valuation

చాలా important. ఎందుచేతనంటె, వాపు ఒ valuation certificate తీసుకోవాలన్నా. ఒక solvency certificate తీసుకోవాలన్నా సాధారణముగా అనేక మైనటువంటి తప్పు పనులు చేయడానికి రోజురోజుకు ప్రజలు అలవాటుపడిపోతున్నారు. చట్టాన్ని వ్యతిరేకించడం తమ జన్మహక్కుగా అనుకొంటున్నాడు ప్రతివాడు. పైకి platform పైన ఎన్ని నీతులు చెప్పినా ఆచరణలోకి వచ్చేటప్పటికి తమ స్వంత విషయం వచ్చేటప్పటికి ప్రతివాడు స్వార్థానికి లోబడిపోతున్నారు. 10 లక్షలు ఆస్తి ఉంటె ఒక 50 వేలుకు property certificate కావాలని తాశీల్దారు దగ్గరకు వెళ్ళి అతనికి లంచము యిచ్చి తీసుకోవడం జరుగుతున్నది. ఇటువంటి దానికి ప్రతి సామాన్య పౌరుడు అలవాటుపడిపోతున్నాడు. రోజురోజుకు Society degenerate అయిపోతున్నది, ఇటువంటివి check చేయాలంటె, మిత్రులు కొందరు సూచించినట్లు, last 3 years valuation చట్టి దాని average తీసి, దానిపైన wet అయినట్లయితే 50 per cent, dry అయినట్లయితే 25 per cent అని ఎదో ఒక percentage నిర్ణయించి దాని ప్రకారం valuation కూడా పెడితే బాగుంటుంది. తరువాత ఫ్యామిలి పార్టిషన్ వస్తే ఎట్లాగు అనే ప్రసక్తి లేవదీశారు. ఫ్యామిలీ పార్టిషన్ అయితే కొత్త పాస్ బుక్కు ఇస్తాము. తరువాత ముఖ్యంగా ఈ పాస్ బుక్కులో ఎంత భూమి ఉన్నది అని, ఆ సర్వే నంబర్లు అన్నీ వివరంగా ఉన్నట్లయితే రైతుకు కూడా తనకు ఇన్ని ఎకరాలు ఉన్నదనే తెలుస్తుంది. ఎవరుగాని కొనుక్కోడానికి కూడా ఏమీ ఇబ్బందిగాని, అనుమానముగాని ఉండదు; వీలాటి లీగల్ డిస్ప్యూట్స్ ఉండడానికి వీలులేదు. తరువాత ఈ పాస్ బుక్కులోనే కమ్యూనిటీ కూడా పెట్టడం చాలా మంచిది. ఎందుచేతనంటే నేను స్వయంగా చూచాను హాఫ్ ఫీ కన్సెషన్ కొరకు అహ్మద్ సాహెబ్ అని ఒకడి పేరు ఉంటె, వాడి తండ్రి పేరు జాకీర్ హుశేన్ అని ఉంటుంది, క్రింద ఏమి వ్రాస్తాడంటే హరిజన్ అని వ్రాస్తాడు; హరిజన్ అని సర్టిఫికెటు ఇవ్వమని నా దగ్గరకు వచ్చినాడు. నేను అది చూచి ఇదేమిటిరా పేరు చూస్తే మహమ్మదీయుడి పేరు ఉంది, నీవు హరిజన్ ఎట్లా అవుతావు నాన్సెన్స్ పొమ్మన్నాను. అదే విధంగా ఇంకొకడు వచ్చాడు, వాడి పేరు జాన్ మత్తాయి, తండ్రి పేరు ఆంత్రూస్, హరిజన్ అని సర్టిఫికెటు ఇవ్వమంటాడు నీవు క్రిష్టియన్‌కదరా అంటే, నా పేరు మాత్రం క్రిష్టియన్ పేరు, నేను హరిజన్ అంటాడు. ఇటువంటి అనర్థాలు జరుగుతున్నాయి. నిజంగా ఒక పేద హరిజనునికి వచ్చే అవకాశం ఈ విధంగా పోతున్నది. కనుక ఇటువంటి అనర్థాలు జరుగకుండా కమ్యూనిటీ కూడా పాస్ బుక్కులో ఉన్నట్లయితేనే పేద హరిజనులకు చాలా ఉపయోగపడుతుంది. వారికి రావలసిన ఆర్థిక సహాయము ఇతర కన్సెషన్సు ఇతరులకు పోకుండా వారికే దక్కే ఆవకాశం ఉంటుంది. ధనవంతులు పేదవాళ్ళ అనే పేరుతో దొంగ సర్టిఫికెట్లు తీసుకొని రావడానికి వీలులేకుండా ఉంటుంది. ఈ విధంగా వారికి సహాయం చేయాలంటే ఇన్ని ఎకరాల భూమి ఇతనికి ఉన్నదని పాస్ బుక్కులో గనుక చూపించినట్లయితే తప్పకుండా ఇటువంటి దొంగ పనులు తొలగిపోతాయి. కాబట్టి వీలైనంత త్వరలో ఈ విధముగా పాస్ బుక్కుడ వచ్చేటట్లు చూడాలని కోరుతున్నాను.

వీలైనంత త్వరలో యీ పాస్‌బుక్ సిస్టమ్ వచ్చేటట్లు చూడాలి. గత బడ్జెట్ సెషన్‌లో మంత్రి విజయభాస్కర్‌రెడ్డి గారు త్వరలో యీ పాస్‌బుక్ సిస్టమ్ తీసుకువస్తామన్నారు. కాని ఇంత వరకు కేవలం ప్రభుత్వం వెంటనే యీ సిస్టమ్ తీసుకురావాలని కోరుతున్నాను ఈ నాన్ అఫిషియల్ రిజల్యూషన్ అంటే ప్రభుత్వానికి చాలా ఉదాసీనత వున్నట్లు తోస్తుంది, దానికి సంబంధించిన మన రెవిన్యూ మంత్రిగారు ఇవాళ ఊరు వదలిపెట్టి వెళ్ళటం జరిగింది. గౌ. సభ్యులు ప్రతిపాదించిన యీ అనధికార తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను.

శ్రీ మహమ్మద్ రజవి :—అధ్యక్ష ఇపుడు వెంకటేశంగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని కొన్ని కారణాలచేత నేను బలపర్చవలసిన అగత్యం ఉన్నదని అభిప్రాయ పడుతున్నాను. 1967 అదనపు శిస్తు చట్టాన్ని ఇక్కడ పాస్ చేసిన తర్వాత తెలంగాణా ప్రాంతంలో ఉన్నటువంటి చిందరవందరగా ఉన్నటువంట రికార్డును అప్‌టుడేట్ చేయటానికి రెవిన్యూబోర్డువారు కొన్ని ఎగ్జిక్యూటివ్ ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వటం జరిగింది. కాని ఆ ఆదేశాలు ఆదేశాలుగానే అట్లాగే ఉండిపోయాయి. తమ సబార్డినేట్స్ అవి ఎంత వరకు అమలు జరిపారు, రైతాంగం ఏ పద్ధతులో ఏ ప్రాతిపదికలో భూమి మీద ఉన్నారు అన్న విషయాన్ని కనీసం యీనాటి వరకు గవర్నమెంట్ చూసి ఎరగదు దీనిని అప్‌టుడేట్ చేయించండి. మన తెలంగాణా ప్రాంతంలో 1950 తర్వాత భూములు అనేక రకాల చేతులు మారటం జరిగింది. ఒక ఆయన పేర పట్టా ఉంటే ఐదు పది చేతులు మారిన ఘటనలు ఆచరణలో మనకు కనబడుతున్నవి. 1950 లో కాస్రాపాణీ అమలు జరిపినపుడు ఆది కొంత అప్‌టుడేట్ చేయబడింది. దరిమిలా యీ నాటివరకు 12, 13 ఏండ్లు అవుతున్నప్పటికీ అశంగులు సవరించటం అన్నది జరగలేదు. 1955 లో మా ఖమ్మం జిల్లాలో లక్ష 80 వేల ఎకరాల మీద 98—ఇ- ని ఇంప్లిమెంటేషన్ చేయటం జరిగింది. వాటికి ఫైనల్ సర్టిఫికేట్స్ ఇవ్వబడినప్పటికీ యీ నాటి వరకు పహణి పత్రికలో కాలమ్ నెం. 13 లో యాజమాన్యం హక్కు కలిగిన రైతుగా పరిగణించ బడలేదు. దానివల్ల ఆ రైతుకు ప్రభుత్వం నుండి. సహకార సంఘాల నుండి పొందదగిన అప్పులు పొందలేని స్థితి ఏర్పడింది అనే విషయం నిర్వివాదాంశము. మొన్న జులై నెలలో కూడ రెవిన్యూ బోర్డువారు ఒక సర్క్యులర్ జారీ చేశారు. ఆగస్టు 15 వ తేదీ లోపల జరిగిన క్రయవిక్రయములను క్రమబద్ధం చేస్తూ, పంపిణీ జరిగిన చోట్ల, ఆ పంపిణీ యాక్సెప్ట్ చేస్తూ విభాగాలు అయినచోట్ల ఆ విభాగాలను చేదా, దానం అయిన దమనం అయినా ఇతర రకాల వారసత్వంలో చేరినటువంటి వాళ్ళందరిని కాలం నెం. 13 లోగాని. 19 లోగాని—దానిని పట్వారీగారు నిరాధరణ చేసుకొని, అబ్మున ఎడల—వ్రాయండి అని ఆదేశం ఇవ్వబడింది. అయితే ఆ కార్యక్రమం ఎంత వరకు అమలు జరిగిందని చూస్తే—ఆ కార్యక్రమం కూడ ఏ మాత్రం అమలు జరగలేదు. ఆగస్టు 15 వెళ్ళిపోయిన తర్వాత గ్రామాలలో సమయం మీరిన తర్వాత టముకుల ద్వారా తెలియజేశారు. అవి ఒక్కొక్క గ్రామంలో కట్టలు కట్టలుగా పెట్టుకొన్నారు. దానిమీద రెవిన్యూ ఇన్స్‌పెక్టర్‌ను చూడమన్నారు. దాని తర్వాత తహశీల్‌దార్‌ను చూడమన్నారు. తర్వాత డిప్యూటీ కలెక్టర్‌ను చూడమన్నారు. మొత్తం కన్‌సాలిడేట్ చేసిన రిపోర్టు కలెక్టర్‌గారు

రెవిన్యూ బోర్డుకు పంపించమని ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఆ ఆదేశాలన్నీ ఆదేశాలుగానే ఆదేశాలు రీతిగానే ఉండిపోయాయి. పబ్లిక్ పట్వారీలు మిట్కిలి కార్యక్రమాలలో ఉండటంచేత యీ కార్యక్రమాన్ని మేము ఎక్కడ నిర్వహించగలము అనే తాత్పర్యంతో వారు దానిని అవతల పెట్టటం జరిగింది,

అసలు 1950 నుండి చూసినట్లయితే—యీ 13 సంవత్సరాలలోపల తెలంగాణాలో భూములు అనేక చేతులు మారటం జరిగింది. తెలంగాణా భూములను క్రయవిక్రయాలు చేయటానికి రిస్ట్రిక్షన్స్ ఉన్నప్పటికీ కూడ, ఆ రిస్ట్రిక్షన్స్‌ను బ్రేక్ చేసి అనేక లక్షల ఎకరాల భూమి తారుమారు అయిన ఘటనలు ఉన్నవి ఈనాటి వరకు అడంగుల్‌లో కాలం నెం. 13 లో కాని, 19 లో కాని వారిదొక్క హక్కులను కూడ రాయలేనటువంటి స్థితిలో ఉన్నప్పుడు—నిజంగా గవర్నమెంట్‌వారు సముద్దేశంతో ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఆ ఆదేశాలు ఆదేశాలుగానే తెలంగాణాలో కుప్పలుకుప్పలు పడి ఉంటున్నవి; ఇటువంటి పరిస్థితులలో యీ తీర్మానం నెగ్గితే—ఆంధ్ర ప్రాంతంను పదలివేసి ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలో అయినా కొంత వరకు యీ హక్కులు లభిస్తాయనే ఆశతో నేను యీ తీర్మానాన్ని బలపర్చటానికి పూనుకొన్నాను. ప్రభుత్వం జారీచేసినటువంటి కాగితాలన్నీ వైఫల్యం చెందినా, తిరిగి వైఫల్యం చెందినటువంటి ఒక సమీక్ష కూడ చేసుకోలేనటువంటి స్థితిలో ఉన్న యీ ప్రభుత్వాన్ని మేల్కొలిపి, నిజానికి ఇట్లాంటి యీ నాన్ ఆఫీషియల్ తీర్మానంద్వారాగానైనా యీ హక్కులను బలపర్చుకోపలసినటువంటి అవసరం ఉన్నది అనే ఉద్దేశ్యంతో యీ రకంగా చెబుతున్నాను. ఆ యి తే 80 వేల ఎకరాల మీద నిర్ (e) apply చేశారు. దాదాపు పదెనిమిది వేల peasants, new పట్టాదారులుగా ప్రకటించబడిన వారికికూడ ఈ నాడు సహకార సంఘాలలో ఎక్కడా అప్పు దొరకడంలేదు అంటే ఆ దిశ యొక్కి కాదు. ఎందుకంటే minor certificate లేదు. మాజీ భూస్వామి పేరు ఉన్నది. కోరలు తీసినటువంటి ఆ భూస్వామి పేరే ఈ నాటివరకు 13వ నంబరు column లో ఉన్నది అంటే యింకా ఎన్ని రోజులు యిది? Enhancement Bill pass అయిన తరువాత ఇంత శిస్తు సీకు పడ్డదని భూములు కోల్పోయిన పట్టేదారులకు నోటీసులు యిచ్చారు మా జిల్లాలో. ఎంత upto date గా records తెలంగాణ ప్రాంతంలో ఉన్నవో యిది చక్కటి నిదర్శనం. ప్రభుత్వంవారు యిచ్చిన ఆదేశాలు చక్కటివి అయినా కూడ ఆ ఆదేశాలను అమలుజరపడానికి ఎంతవరకు కార్యక్రమం జరుగుతోందనో ఆలోచనా విధానమే మృగ్యం అయినందువల్లనే ఈ తీర్మానాన్ని బలపరుస్తూ పదపడే చెప్పవలసిన అవసరం వస్తున్నది. గతంనుంచి మా తెలంగాణ ప్రాంతంలో పాపతీ బుక్కులు ఉన్నాయిగాని పాపతీ బుక్కులలో సర్వేనంబర్లుగాని, arrearsగాని, రకాలుగాని యిట్లాంటివి వేయరు. ఎవడో శిస్తుకడుతూ ఉంటే వాడి బాకీ పడని చేరసీదులు యివ్వడం, రైతాంగాన్ని మోసంచేసి, రైతాంగాన్ని సర్వనాశనం చేసే పద్ధతులలోనే యిస్తున్నారు. ఇప్పుడు మినిస్టర్స్ తరపున notes తీసుకుంటున్న నరసింహారావుగారికి మా ప్రాంతంలో ఉన్న గొడవలన్నీ తెలియనటువంటివి కావు. వారు చాల బీతామహులు. ఇలాంటి లెక్కలన్నీ తెలిపినటువంటి వారే కనుక దీనిని సవరించాల్సిన అవసరం ఉన్నదనే ఉద్దేశ్యంతో నేను ఈ తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

శ్రీ పి. వి. నరసింహారావు :— అధ్యక్ష, మన రైతుకు ఎవరెవరికి ఎంత భూమి ఉన్నది, దాని సర్వేనంబర్లు ఏవి, మొదలైన వివరాలన్నీ ఉన్న పుస్తకాలు సరఫరా చేయడం చాల అవసరమనే విషయాన్ని అందరు అంగీకరిస్తూ ఉన్నారు. అందులో అభిప్రాయభేదం ఏమిలేదు ఈ విషయాన్ని క్షుణ్ణంగా దీనిలో ఉన్న లోటు పాటులను, చిక్కులను అన్నిటినీ సమగ్రంగా ఆలోచిస్తున్నాము. ఈ ఆలోచనలో కొంత ఆలస్యం అయిందని మనవిచేస్తున్నాను. ఆలస్యం అయిందనే విమర్శ గౌరవసభ్యులు చేస్తారని తెలుసు. ఆలస్యం అయిందనే విమర్శ వచ్చినప్పటికి విమర్శ వస్తుందిగదా అని తొందరపాటుతో యిందులో ఉన్న చిక్కులన్నీ ఆలోచించకుండా వీటో ఒక పుస్తకం యివ్వడం లక్షలాది సంఖ్యలో ఆది పంచి పెట్టబడడం, తరువాత అందులో ఏమైనా యిబ్బందులు రావడం ఈ లక్షలాది రైతులు యిబ్బందిపడడం ప్రభుత్వానికి యిష్టంలేకనే కొంత ఆలస్యం అయినాసరే దీనిలో ఉన్న విషయాలన్నిటినీ సమగ్రంగా ఆలోచించాలని నిర్ణయం జరిగింది.

శ్రీ సి. వి. కె. రావు :— ఆలస్యం అమృతం విషం అ ఉన్నిచగదా ?

శ్రీ పి. వి. నరసింహారావు :— అమృతం విషంకాకుండానే ఈ పని చేస్తామని మనవిచేస్తున్నాను, అంత ఆలస్యం జరగదు. ఇప్పుడే మా సహచరులు రాఘవులు గారు చెప్పినారు. ఇతర సభ్యులుకూడ చెప్పినారు. దీనిలో చిక్కులులేవని కాదు. దీనిలో ఏవీ వివరాలు తప్పనిసరిగా ఉండవలె, ఏవీ వివరాలు ఉండవలసిన అవసరం లేదు. అనే విషయం ముందు చూడాలి. రైతుకు, అతని భూమికి సంబంధించిన లావాదేవీలు ఏవైతే ఉంటాయో, వాటన్నిటినీ క్రోడీకరించి ఒకే పుస్తకంలోకి తీసుకు రావడం ఎలా సాధ్యం అవుతుంది, ఈ co-ordination ఏలా మనం సాధిస్తాము అనే విషయంకూడ ముఖ్యంగా ఆలోచించవలసియుంటుంది. అందుకనే దీనిలో కొంత ఆలస్యం జరిగిందని మనవిచేస్తున్నాను. పట్టేదారులకు pass books తో పాటు, వెంకన్నగారు చెప్పినట్లు, credit పుస్తకాలుకూడ యివ్వాలనే నిర్ణయం ఖచ్చితంగా తీసుకోవడం జరిగింది. ఆ credit పుస్తకాలలో ఉండే details మనవిచేస్తాను. ఇందులో 4 భాగాలు ఉంటాయి.

(1) Details of land owned and formed and its market value, details of land revenue payments. Market value లేదనికాదు. Market value ఉండాలనే నిర్ణయం జరిగింది. అయితే ఈ market value ఎవరు నిర్ణయిస్తారు, ఎవరు నిర్ధారిస్తారు. దానిలో మార్పులు ఎలావస్తాయి అనే విషయం మళ్ళీ matter of detail. దానిని ఆలోచించడంలో ఆలస్యం జరుగుతోంది లేకపోతే యింత ఆలస్యం జరగకపోవునేమో ?

(2) Short term credit limits, withdrawals, repayments etc.

(3) Long and medium term credit sanctions, details of the purpose for which the sanctions have been made, dates and conditions on which the loans would be available, the mode of repayment etc., etc.

Miscellaneous entitlements and payments by thef armer.

ఇంకా ఏమైనా యిందులో cover కానటువంటి విషయాలు ఉంటే అవి నాలుగవ భాగంలో cover చేయాలని యింత సమగ్రంగా ఆలోచించి దానిని నాలుగు భాగాలుగా విభజించి సమగ్రమైన పుస్తకం యివ్వాలనే నిర్ణయం జరిగింది. దానిని pilot basis పైన, ప్రయోగాత్మకంగా మొట్టమొదట కొన్ని తాలూకాలలో ప్రవేశపెట్టాలనే నిర్ణయం కూడ జరిగింది. ప్రవేశ పెట్టటం నేటివరకు జరగలేదు గాని చాల తొందరగా అది ప్రవేశపెట్టటం జరుగుతుందని మనవిచేస్తున్నాను. ఈ file ను బట్టి చూస్తే దీనికి కావలసిన వివరాలన్నీ work out చేయడంజరిగింది, నిర్ణయం తీసుకోవడం జరిగింది. అమలు చేయడంలోకూడ యిక మీదట ఆలస్యం జరగదని మనవి చేస్తున్నాను. వెంకటేశంగారి తీర్మానంలో ఉన్న విషయాలు—పట్టేదారు pass book, credit book ఈ రెండింటిని క్రోడీకరించినట్లయితే ఆ వివరాలే కాకుండా యింకా అనేక వివరాలు యిందులో రావడానికి అవకాశం ఉన్నది. కనుక దీనిని సూత్రప్రాయంగా గవర్నమెంటు అంగీకరించింది. సూత్రప్రాయంగానే కాకుండా దీనిని అమలు జరప డానికికూడ సత్వర చర్యలు తీసుకొనబడుతున్నాయి కనుక దీనిని గురించి pass చేయ కూడదని వారికి మనవి చేస్తున్నాను.

(Mr. Deputy Speaker in the Chair.)

తెలంగాణాగురించి గౌరవ సభ్యులు చెప్పారు. తెలంగాణాలో చేతుల మార్పిడి అనేది కొంతవరకు రైతాంగం హితందృష్ట్యానే మనం అనుమతిస్తూ వచ్చాము. ఎవరు అమ్ముకొన్నా, ఎవరు కొనుక్కొన్నా ఆ transactions సరిగా లేకున్నప్పటికీ దానికి ప్రత్యేకంగా చట్టాలు చేసి వాటిని మనం ఒప్పుకుంటూ వచ్చినాము. ఆంధ్ర ప్రాంతంలో యిటువంటి transactions జరిగినట్లయితే అవి చట్టరీత్యా చెల్లవు అనే విషయంకూడ మనకు తెలుసు. తెలంగాణా ప్రాంతంలో గౌరవ సభ్యులు చెప్పినట్లు పావుతీ పుస్తకాలు అనాదినుంచి ఉన్నాయి. లేవని కాదు. ఈ రోజు మనం కొత్తగా ప్రారంభించేది ఏమీ లేదు. అయితే అందులో ఉన్నటువంటి వివరాలు కొందరు వ్రాయడం, కొందరు వ్రాయకపోవడం జరుగుతూ వచ్చినది. బహుశః చాల మంది గ్రామాధికారులు వ్రాయడం జరగలేదు. దానికి గ్రామాధికారులు చెడ్డవాళ్ళు వ్రాయలేదు అనే కారణం కాకుండా మరొక కారణంకూడ ఉన్నది. తెలంగాణాలో, ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలలో గ్రామాధికారులపైన implicit faith అంటూ రైతులకు ఉంటూవచ్చినది. దానికి పరిణామంగా ఈ పావుతీ పుస్తకాలన్నీ పట్వారీ ఇంట్లోనే ఉండడం జరుగుతూ ఉన్నది యిప్పటికికూడ. ఈ పావుతీ పుస్తకాలు రైతులకు యివ్వడానికి ఉద్దేశించ బడినవి అయినప్పటికీ—చాల మంది రైతులు నిరక్షరాస్యులు కావడం మూలాన వాటిని సరిగా యింటిలో preserve చేసుకొనే పరిస్థితి లేకపోవడం మూలాన, గ్రామాధి కారులపైన అంతోయింతో విశ్వాసం ఉండడం మూలాన, ఈ పుస్తకాలన్నీ కట్టకట్టి ఆ పట్వారీగారి ఇంటిలోనే ఉంటూ వచ్చినాయి. పట్వారీగారు అడిగినాగాని ఇవ్వలేదు అనేదికూడ ఒక్కొక్కచోట జరగవచ్చు. అనేక కారణాలవల్ల తెలంగాణాలో పావుతీ పుస్తకాలు అసమగ్రముగా ఉండిపోయినాయి అనే విషయాన్ని నేను అంగీకరిస్తున్నాను. ఇప్పుడు ఈ credit పుస్తకాలు క్రొత్త పద్ధతిలో వచ్చినట్లయితే తెలంగాణా ప్రాంతంలో ఉండే ఆ చిక్కు కూడ తీరిపోతుంది. తెలంగాణ రైతులకు, వారికి

సంబంధించిన వివరాలన్నీ ఈ 15, 20 సంవత్సరాలలో చేతులు మారి మారి చివరకు ఏ పరిస్థితి వచ్చినదో ఆ పరిస్థితి కూడా యిందులో నమోదు చేయడం జరుగుతుంది. తెలంగాణాకు ఆంధ్రకు అందరికీ అవసరమైనటువంటిది ఈ చర్య అని సూత్ర ప్రాయంగా అంగీకరించాము. అమలు చేయబోతున్నాము. కాబట్టి వెంకటేశంగారు దీనిని ఉపసంహరించుకోవాలని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎమ్. వీరరాఘవరావు :—మంత్రిగారు చాల చక్కగా సమాధానం చెప్పి తప్పుకుంటున్నారు. జాయింటు పట్టాలు విభజనకాని కారణంవల్ల ఈనాడు కరువు ప్రాంతాలలో రైతాంగానికి గవర్నమెంటు యిచ్చే తక్కావి బుణాలు యివ్వడానికి ఆఫీసర్లు ఒప్పుకోవడం లేదు. Pass book లేని కారణంవల్ల నైతేనేమి, joint పట్టాలు విభజన కాని కారణంవల్ల నైతేనేమి తక్కావి loans పుచ్చుకోడానికి వీలు అవడం లేదు. అందువల్ల ప్రత్యేకమైన instructions కలెక్టర్స్‌కు పంపించి pass book వచ్చేలోపులో, జాయింటు పట్టాలు విభజన అయ్యేలోపులో, ఒకరి కొకరు జామీను ఉండే పక్షంలో తక్కావీ బుణాలు యివ్వమని orders పంపించడానికి ప్రభుత్వానికి ఏమైనా అభ్యంతరం ఉన్నదా ?

శ్రీ పి. వి. నరసింహారావు :—ఈ విషయం వచ్చినప్పుడు మొదట గోవింద రావుగారు line తప్పించి జాయింటు పట్టాల వ్యవహారం తీసుకువచ్చారు. వారు raise చేసినది జాయింటు పట్టాల splitting సరిగా ఆమలు జరగడం లేదు. చురుకుగా జరగడం లేదనే మాట దానికి దీనికి సంబంధం ఏమి లేదు. పట్టేదారులకు పాస్ బుక్స్ యివ్వాలనే దానిని గురించి యీ తీర్మానం ఇప్పుడు జాయింట్ పట్టాస్ గురించి ఎంతవరకు పని జరిగింది ; ఎంతవరకు జరగబోతున్నది ? అనే విషయం వారు వేరే ప్రశ్న ద్వారానో, ఏదో ఒక యింటర్‌పొలేషన్ ద్వారా అడిగితే తప్పకుండా వివరాలు వస్తాయి. ఇప్పుడు ఆ వివరాలు లేవు కాబట్టి, వారికి నేను అవును అని గాని, కాదు అని గాని చెప్పే పరిస్థితి లేదు. జాయింట్ పట్టాస్, స్పిటింగ్ గురించి కొంతమంది చెప్పారు—ఒక తండ్రి వుంటాడు, నలుగురు కొడుకులుంటారు ; వారు అనుభవిస్తూ వుంటారు, వారి మాటేమిటి ? అని అడిగారు. ఈ కేసుకు, స్ప్లిట్టింగ్ ఆఫ్ జాయింట్ పట్టాస్‌కు సంబంధం లేదే నేను ఆలం చేసుకున్నంతవరకు—ఒక భూమి యిద్దరి పేర, ముగ్గురి పేర, హిస్టారికల్ రీజన్స్ ద్వారా వస్తూ వచ్చింది—ఆ భూమి వారికి ఏ విధంగా సంక్రమించిందో ఆ కారణాల చేత ఆ యిద్దరికీ, ముగ్గురికీ పట్టాలు యివ్వడం జరిగింది. ఇటువంటి పరిస్థితులలో దానిని విభజించి, ఎవరి పట్టా వారికి యివ్వడమనే కార్యక్రమం తీసుకోవడం జరుగుతున్నది. దాని వివరాలు మాత్రం నావద్ద యిప్పుడు లేవు. ఉండడానికి వీలు లేదు కూడా. ఈ తీర్మానం సందర్భంగా దానిని గురించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం తలపెట్టింది. లేకపోతే ఆ చట్టం తీసుకువచ్చే ఆస్కారమే లేదు. చట్టం తీసుకువచ్చారు. తప్పకుండా చర్యలు తీసుకుంటామని మనవి జేస్తున్నాను. ఆ వివరాలు మాత్రం ప్రస్తుతం నావద్ద లేవు. అయినప్పటికీ, సూత్ర ప్రాయంగా, గౌరవ సభ్యులు సత్వర చర్యలు దీనిని గురించి తీసుకోవాలని చెప్పిన దానితో, యీ కార్యక్రమాన్ని వెంటనే తీసుకోవాలని చెప్పిన దానితో నేను పూర్తిగా

ఏకీభవిస్తున్నాను. అది నేను రెవిన్యూ మంత్రిగారికి అందచేస్తాను. ఆ చర్యలు ఏమేమి జరిగాయో, జరుగుతున్నాయో, ఇంకా ఏమి జరగవలసి వున్నదో గౌరవ సభ్యులు గనుక ఒక ప్రశ్న ద్వారా అడిగితే లప్పకుండా ఆ వివరాలు వస్తాయని మనవిజేస్తున్నాను.

శ్రీ డి. వెంకటేశం :—అధ్యక్ష, మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో యీ లాండ్ వాల్యూ ఎవరు చేయాలి ? యీ మొదలైన విషయాలకు సంబంధించిన భోగట్టా సేకరించడం చాలావరకు నిదానంగా జరిగిందని తెలియజేస్తూ వచ్చారు. ఇదివరకు లాండ్ యొక్క రేట్‌ను రెవిన్యూ డిపార్టుమెంటువారే నిర్ణయిస్తూ, అన్ని సర్టిఫికెట్స్‌ను మంజూరు చేయడం కూడా మంత్రిగారికి తెలుసు. గత రెండు బడ్జెటు సమావేశాలలోనూ యీ విషయాన్ని తీసుకురావడం జరిగింది. ప్రత్యేకంగా కొన్ని తాలూకాలలో యిది ప్రవేశ పెడతామనే హామీ కూడా యివ్వడం జరిగింది గత సమావేశంలో. కాని, తాలూకావారీగా యిప్పటికి ప్రవేశపెట్టలేదు మంత్రిగారు యిప్పుడు—యిక మీదట మేము త్వరగా పరిశీలన చేస్తామని చెబుతున్నారు కాబట్టి, యీ రిజల్యూషన్‌ను యాక్సెప్ట్ చేయడంలో వారికేమీ అభ్యంతరం వుండకూడదని భావిస్తున్నాను. దీనిని తప్పకుండా వారు యాక్సెప్ట్ చేయాలని నేను కోరుతున్నాను.

శ్రీ పి. వి. నరసింహారావు :—ఇలాంటి రిజల్యూషన్స్ గురించి ఒక ఉద్దేశం వుంటుంది. వీటి ప్రాముఖ్యాన్ని గవర్నమెంటువారు గుర్తించాలని, గుర్తింపజేయడానికి వీటిని ప్రవేశ పెట్టడం జరుగుతూ వుంటుంది. దీనిపై మనుషులను లప్పించి వోట్లు తీసుకోవడం, లెక్క పెట్టడం అనవసరం. ఆ ప్రిన్సిపుల్‌ను యాక్సెప్టు చేయడం జరిగింది ; ఎచెస్టన్ డ్రా అయింది ; దీనిని త్వరగా అమలు జరపాలనే దానితో సంపూర్ణంగా ఏకీభవించడం జరిగింది. వారు తీర్మానమును ప్రతిపాదించిన ఉద్దేశం నెరవేరింది, కాబట్టి మనవద్ద వున్న ఆచారమేమంటే—యిటువంటి పరిస్థితులలో, సాధారణంగా గౌరవ సభ్యులు దానిపై ప్రెస్ చేయరు, విత్ డ్రా చేసుకుంటారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : —మీరు ప్రెస్ చేస్తున్నారా ?

శ్రీ డి. వెంకటేశం :—మంత్రిగారు వెలిబుచ్చిన అభిప్రాయంతో ఏకీభవిస్తున్నాను.

శ్రీ సి. హెచ్. వెంగయ్య (మార్కాపూర్) :—అధ్యక్ష, పాస్ బుక్స్ తయారు చేసేముందు, అందులోని కాలమ్స్ ఫైనలైజ్ చేసేముందు శాసన సభ్యులను కూడా సంప్రదించి చేయవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ పి. వి. నరసింహారావు :—తప్పకుండా, శాసన సభ్యులను కూడా కన్‌సల్ట్ చేయవలసిందే. వారి సూచనను రెవిన్యూ మంత్రిగారికి అందజేస్తాను.

శ్రీ టి. సి. రాజన్ :—అధ్యక్ష, ఇది చాలా ముఖ్యమైన సమస్య. నిజంగా, నేడు దేశంలో నేషనల్ కాజ్‌కు ఎక్కువ త్యాగం చేస్తున్నవారు ఎవరయ్యా అంటే వారు రైతులు. రైతులు దేశాన్ని పోషించడానికి పంటలు పండిస్తున్నప్పుడు—

ప్రభుత్వం కనీసం వారికి ఎలక్ట్రిసిటీ ఉచితంగా సరఫరా చేయవలసిఉంటుంది. అలా గాకుండా, వారు విద్యుచ్ఛక్తి అడిగినప్పుడు విరాళాలు యిస్తేనేగాని విద్యుచ్ఛక్తి యివ్వము అనడం ఎంత మాత్రం సబబుకాదని మనవిజేస్తున్నాను. ఒక పెద్ద ప్రాజెక్టు క్రింద నీరు సరఫరా చేస్తే దానికి తగిన ఖర్చు వసూలు చేసుకుంటున్నారు. ఇక్కడ రైతు తన స్వంత ఖర్చుతో —పది, పదిహేనువేలు ఖర్చుపెట్టి, బావిత్రవ్వి, దానికి ఎలక్ట్రిసిటీ అడిగితే, మోటారు వేసుకుంటాను అంచే ఒప్పుకోకుండా పైగా విరాళాలు యివ్వమనడం చాలా వింతగా తోస్తుంది. ఎందుకంచే —వారు ఎంతో కష్టపడి, ఎన్నో యిబ్బందులకోర్చి దేశాన్ని పోషించడానికి చేస్తున్న యీ పవిత్రమైన కార్యానికి ప్రభుత్వం కంట్రిబ్యూషన్స్ కోరడం ఎంతమాత్రం ఉచితంకాదు. కాబట్టి, రైతులు సేద్యపు బావులకుగాను విద్యుచ్ఛక్తిని అడిగినప్పుడు వారికి ఉచితంగా సరఫరా చేయాలనే యీ తీర్మానమును యీ సభవారు ఆమోదించాలని నేను కోరుతున్నాను.

(శ్రీ) కె. మునుస్వామి :—అధ్యక్ష, టి. సి రాజన్‌గారు, ఈశ్వరరెడ్డిగారు ప్రతిపాదించిన యీ తీర్మానాన్ని నేను మనఃపూర్వకంగా బలపరుస్తున్నాను. ఎందుకంచే —యీనాడు ప్రభుత్వ కృషివల్ల, నేచురల్ అడ్వాన్‌టేజెస్‌వల్ల మనకు కావలసినదానికంచే కూడా హెచ్చుగా ఎలక్ట్రిసిటీ ప్రోడ్యూస్ అవుతున్నది. మొన్న మేము మాచ్‌ఖండ్, అప్పర్‌సీలేరు, కొత్తగూడెం మొదలైన ప్రాంతాలకు వెళ్లినప్పుడు వారు చెప్పినదేమంచే —మేము ఎంత ఎలక్ట్రిసిటీ అయినప్పటికీ యివ్వడానికి సిద్ధంగావున్నాం; దానిని తీసికెళ్లడానికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తే చాలు అన్నారు వారు. ఇది చాల సంతోషకరమైన విషయం. ఈనాడు దేశ అవసరాల దృష్ట్యా, అధికోత్పత్తి అవసరం దృష్ట్యానయినా ప్రభుత్వం ఆధమం ట్రాన్స్‌పోర్టు ఫెసిలిటీస్‌నయినా ఏర్పాటుచేసినట్లయితే, ఎంతో వీలివిగా ఎలక్ట్రిసిటీ ఉపయోగపడి, రైతులకు చాలా సౌకర్యం కలగడానికి అవకాశముంటుందని మనవిజేస్తున్నాను.

ఈ సందర్భంలో నేను యింకొక విషయంకూడా ప్రభుత్వ దృష్టికి తీసుకు రాదలచుకున్నాను. ఈనాడు మునిసిపల్ ఏరియాస్‌లోగాని, డిస్ట్రిక్ట్ హెడ్‌క్వార్టర్సులో గాని అనేకరకాలైన పెంకుటిళ్లు, మిద్దెలు వున్నాయి. వీరు పెర్సిమినరీ ఖర్చులు భరించి ఎలక్ట్రిసిటీ ఏర్పాటుచేసుకొనడానికి వీలులేకపోవడం వలన ఎలక్ట్రిసిటీ ఎక్కువ కావడం లేదు. ఇటువంటి పరిస్థితిలో ఎలక్ట్రిసిటీ బోర్డువారు స్వంత ఖర్చుతో వైరింగ్, బల్బులు ఏర్పాటుచేసి అందుకైన ఖర్చును దఫాలవారీగా గనుకే వాసినుండి తీసుకుంచే మంచిది. తద్వారా వారికి సౌకర్యం కలుగజేసినట్లవుతుంది. ఎలక్ట్రిసిటీ ఖర్చు అవుతుంది. లోయర్ సీలేరులో దాదాపు ఆరు జనరేటర్స్ వచ్చాయి. ఈనాడు రెండు జనరేటర్స్ ప్రోడ్యూస్ చేస్తున్న ఎలక్ట్రిసిటీయే ఖర్చుకావడం లేదు. దీనిని తీసికెళ్లి ప్రజలకు అందజేసే ఏర్పాటుచేస్తే యివ్వడానికి మేము సిద్ధంగావున్నామని వారు చెబుతున్నారు. నాలుగైదెకరాలున్న చిన్నరైతు తన స్వంత ఖర్చుతో బావి త్రవ్వుకుని ఎలక్ట్రిసిటీ యిప్పించుమని కోరినప్పుడు ప్రభుత్వం సహకరించి, విరాళంలేకుండా సరఫరా చేసినట్లయితే చాలా సహాయంచేసినట్లవుతుంది, అధికోత్పత్తికి ఎంతో సహకరించినట్లవుతుంది. దీనిని ప్రభుత్వం గుర్తించి, విరాళం కోరడమనే దానిని రద్దుచేయవలసిందిగా నేనుకోరుతున్నాను. ఈ తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

శ్రీ కె. సి. శ్రీరంగయ్య :— అధ్యక్ష, ఈ ఎలక్ట్రిసిటీ విషయంలో ప్రభుత్వానికి కొన్ని విషయాలు తెలియజేయదలచుకున్నాను. రైతుకు ఎలక్ట్రిసిటీ యీనాడు ప్రధానంగా కావాలని దేశమంతటా ప్రతి ఒక్కరికీ తెలిసిన విషయమే. చాలా వెనుకబడిన ప్రాంతాలకు, పల్లె గ్రామాలకు కాలవలు లేకుండా, సకాలంలో వర్షాలు లేకుండా వుండే పరిస్థితులలో కనీసం ఎలక్ట్రిసిటీ అయినా యిస్తే రైతు కష్టపడి అంతో ఇంతో పండించి, ప్రభుత్వానికి ఫుడ్ గ్రెయిన్స్ విషయంలో సహాయపడడానికి అవకాశం వుంటుంది. అందువల్ల ప్రతి పల్లె గ్రామానికీ ప్రధానంగా ఎలక్ట్రిసిటీ యివ్వాలని మనవిచేస్తున్నాను. డబ్బు లేదంటున్నారు. ఎన్నో అనవసరమైన ఖర్చులు చేస్తున్నాము. హౌసింగ్ బోర్డు వారు పెద్ద బిల్డింగ్‌లు కడుతున్నారు. దానికి దాదాపు 25, 50 కోట్లు ఖర్చయే అంచనా ఉంది. రైతులకు ఎలక్ట్రిసిటీ ఇవ్వడానికి అయే ఖర్చు అవసరమా, ఈ బిల్డింగ్ ఖర్చు అవసరమా అంటే బిల్డింగ్ ఖర్చు అనవసరమనిపిస్తుంది. ఇటువంటి బిల్డింగులు కట్టే బదులు రెంటెడ్ బిల్డింగ్స్‌లో ఆఫీసు పెట్టుకుని ఈ ఖర్చుతో కనీసం 4, 5 పంచల గ్రామాలకు విద్యుచ్ఛక్తి ఇవ్వవచ్చు. ఇటువంటి అనవసరమైన వాటికి ఖర్చు చేసి రైతుకు అవసరమైన వాటికి ఖర్చు చేయడానికి డబ్బు లేదంటున్నాము. ఇటువంటి విషయాలలో ప్రభుత్వం శ్రద్ధ వహించి ప్రతి గ్రామానికీ ఎలక్ట్రిసిటీ ఇవ్వాలని కోరుతున్నాను. దానికి ఎలక్ట్రిసిటీ కావాలంటే రూ. 2500 లు ఇవ్వాలంటారు. డబ్బు లేదంటే లాండ్ మార్ట్‌గేజ్ బాంకులు ఇస్తాయి అంటారు. లాండ్ ఉంటే కదా లాండ్ మార్ట్‌గేజ్ బాంకు. అందువల్ల ప్రతి గ్రామానికి ప్రతి రైతుకు ఎలక్ట్రిసిటీ అందేట్లా చూడవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని మనవిచేస్తున్నాను. ఇంతకుముందు యూనిటుకు వ్యవసాయానికి 8 పైసలుండేది. దీనిని 12 పైసలు చేసారు. రైతుకు ధర గిట్టుబాటు కాదంటున్నాము. మరొక ప్రక్క ఎలక్ట్రిసిటీ రేటు పెంచుతున్నాము. 12 పైసల నుంచి 8 పైసలకు తగ్గించకపోతే రైతుకు అసలే గిట్టుబాటు కాదని చెబుతున్నాను. 12 పైసలు రేటు చెల్లించి పండిస్తే ఖర్చు ఎకరానికి రూ. 300 లు అవుతుంది. వచ్చే పంట చూస్తే రైతు లోటులోనే ఉంటాడని స్పష్టమవుతుంది. కరెంటు ఇవ్వడానికి కంట్రిబ్యూషన్ ఇవ్వాలంటున్నారు. తినడానికి తిండి లేని వాడు కంట్రిబ్యూషన్ పెట్టగలడా ? కంట్రిబ్యూషన్ పద్ధతి మాఫీ చేయాలి. లేకపోతే పల్లెలకు ఎలక్ట్రిసిటీ ఇవ్వడం అసాధ్యం. కనుక ఈ ఏర్పాట్లు చేసి రైతులకు సౌకర్యాలు కలిగించాలని కోరుతున్నాను.

శ్రీ పి. శేషావతారం (పాలకొల్లు) :— అధ్యక్ష, ఈశ్వరరెడ్డిగారు తెచ్చిన తీర్మానాన్ని నేను బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. రైతుల నైద్యపు బావులకు వ్యవసాయాభివృద్ధికి విద్యుచ్ఛక్తి అవసరం. ఈ నాటికి మెట్ట ప్రాంతాలలోను పల్లపు ప్రాంతాలలోను కూడా విద్యుచ్ఛక్తి చాలా గోల్లలేక ఇబ్బంది పడడం గమనించదగ్గ విషయం. పల్లపు ప్రాంతాలలోను వెనుకబడిన గ్రామాలున్నాయి. నరసాపురం తాలూకాలో కొప్పర్రు, మొగల్తుర్రు ఫిర్కాలలో కొన్ని గ్రామాలకు కనీసం విద్యుచ్ఛక్తి లేని పరిస్థితి ఉంది 70 పర్సంటు కంట్రిబ్యూషన్ 50 పర్సంటు లోన్ ఇవ్వాలని ప్రభుత్వం చెబుతోంది. అది సాధ్యంకాదు. మా ప్రాంతం వేద ప్రజానీకంతో నిండి ఉంది. కూలినాలి చేసుకునే ప్రజలు ఎక్కువగా ఉన్నారు.

అందువల్ల కంట్రిబ్యూషన్ పద్ధతి విరమించుకొని అప్పు తీసుకునే పద్ధతి కూడా విరమించుకోవాలని మనవిచేస్తున్నాను. ఇప్పటికే అక్కడి రైతులు గోదావరి బాదేజ్ పేరిట ఇంకా అనేక విధాలుగా ప్రభుత్వానికి చెల్లిస్తున్నారు. కంట్రిబ్యూషన్, అప్పు ఇవ్వాలంటే రైతు ఇచ్చే పరిస్థితిలో లేడు. ఏజెన్సీ గ్రామాలలో విద్యుచ్ఛక్తి లేనిదే వ్యవసాయం కుంటుపడుతుంది. అధిక ఆహారోత్పత్తి కుంటుపడుతుంది. అందువల్ల విద్యుచ్ఛక్తి సరఫరా చేయడం అవసరం. అక్కడి గ్రామాలలో ఇది చాలా అవసరం. అప్పుడైనా ప్రభుత్వం గ్రహించి కంట్రిబ్యూషన్ లేకుండా ఎలక్ట్రిసిటీ సప్లయ్ చేయాలని కోరుతున్నాను.

Sri G. Siviah ;—Sir. I want to move the closure of the discussion. I move :

"That the question be now put."

Mr. Deputy Speaker:—Do not you want to hear the Government?

Sri Vavilala Gopalakrishnayya : —Closure means, the Government will reply. I second th closure motion.

Mr. Deputy Speaker :— Do you want to say anytSing Sri Narasimha Rao ?

Sri P, V. Narasimha Rao :—We have no opinion. We are prepared for a closure ; we are prepared for a continuance also.

Mr. Deputy Speaker :—The question is :

"That the question be now put."

The motion was adopted

Sri C. V. K. Rao :—Is it not a victory for the Opposition, Sir ? We want a clarification After all democracy means winning points and having more numbers.

Mr. Deputy Speaker :— Do you want to make any observations hri Narasimha Rao?

Sri P. V. Narasimha Rao :—How does it arise ?

Mr. Deputy Speaker :—It does not arise. The discussion is closed. We shall go to the next item.

(Sri Vavilala Gopalakrishnayya and others rose in their seats)

Mr. Deputy Speaker :—Vote has has been taken and result declared also. The closure motion is carried.

Sri G. Siviah :—I have moved the closure motion. Only discussion is closed.

Sri P. V. Narasimha Rao : —Closure means complete closure.

Sri C. Palavelli :—It is a closure with the reply of the Government.

Mr. Deputy Speaker :—Closure means, discussion is closed. Now, I shall put the resolution to vote. The question is :

Sri P. V. Narasimha Rao :—How are you going to take a vote before I reply ? When it was a closure, you went to the next item.

Mr. Deputy Speaker : - It is true ; then my attention was drawn.....

Sri P. V. Narasimha Rao :—Then, I must be permitted to say what the Government has got to say in the matter....After the closure, no answer can arise .. How can you take a vote before the Government have been heard ?

Mr. Deputy Speaker :—We referred to you. When it is closure it is closure completely.

Sri P. V. Narasimha Rao :—When you went to the next resolution, by that time they reopened it and you reopened it. And I am prepared to reopen it on my behalf.

Mr. Deputy Speaker :—My attention was drawn to the closure.

Sri P. V. Narasimha Rao :—This is a very important matter on which the Government have to be heard. It is very important, and we consider it very important.

Sri C V. K. Rao :—Under Rule 227 of the Assembly Rules' closure has been defined like this "At any time after a motion has been made, a member may move 'that the question be now put' and unless it shall appear to the Speaker that such motion is an abuse of the rules of the Assembly or an infringement of the rights of reasonable debate, the question 'that the question be now put' shall be put forthwith and decided without amendment or debate.' Therefore, how can the Minister reply ? Now, it has to be put to vote, Sir, under Rule 227. I will be glad to hear the hon. Minister. But then, this rule says that the entire thing has to be put to vote outright.

Sri P. V. Narasimha Rao :—You have actually proceeded to take the next item When you came back, my right to reply automatically comes back.

Mr. Deputy Speaker :—Then, a reference was made....

Sri P. V. Narasimha Rao : —You said it is closed and went to the next item.

Mr. Deputy Speaker :—If the House agrees that the Minister could be heard ?

Sri C. V. K. Rao :—There is no question. We cannot violate the Rule 227, when once the Chair has permitted the closure motion 'that the question be now put' and decided without amendment or debate.

Sri P.V. Narasimha Rao :—You went to the next matter. The entire understanding of House was that the matter was closed·

Sri C V. K. Rao :—Are we to follow the rules or not ? When once the closure has been moved, you have acepted it without amendment or debate A Minister's speech becomes a part of debate· Therefore, that stands closed and it should be put to vote·

Sri G. Venkata Reddy :—I entirely agree. There are a number o speakers willing to speak. If the Chair has come to a conclusion that the debate is closed, the debate is closed though there are some speakers willing to speak and the Minister to reply. The matter is already closed when the Chair has passed to the next item and he cannot come back and revoke his decision. Let us go to the next item.

Mr. Deputy Speaker :—Closure means closure of the debate. When I was about to say whether the Government has got to say anything, the hon. Minister said it is closed. Therefore, I have nothing to say. When my attention was drawn that voting is necessary, I corrected myself and said that voting should be taken.

Sri P. V. Narasimha Rao :—When you corrected yourself, I have got a right to correct myself. Whatever I say is based on what you said.

Sri K. Govinda Rao :—Whatever business is carried on should be acccrding to the Rules. When you are going to the next item, some Members said that it should be put to vote. You have done it according to the rules.

Mr. Deputy Speaker :—Under the rules, I can take protection of any rule.

Sri C. V. K. Rao :—It is open to you.

Mr. Deputy Speaker :—I leave it to the House.

Sri P V. Narasimha Rao :—My submission is that I followed the ruling as given by you· If you have taken a different view, I am glad my right to answer to the debate revives.

Sri C. V· K. Rao :—There can be no debate under the rules· I request the Deputy Speaker not to permit any debate ; it 'shall be put' and it is not at the discretion of any one at all.

Sri T. V. Raghavulu :—In the debate', 'reply' is also included.

